జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

రంగారెడ్డి | గురువారం 30 అక్టోబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# మొంథా బీభత్సం


- 'మొంథా' తుఫాన్ ఆగింది.. రైతు కన్నీరు మిగిలింది
- ఏపీ తీరాన్ని దాటిన తీవ్ర తుపాను మొంథా, పలు జిల్లాల్లో విధ్వంసం
- గాలుల బీభత్సానికి ఇద్దరు మృతి, భారీగా ఆస్తి, పంట నష్టం
- కోనసీమలో 20 వేల ఎకరాల్లో వరి పంట ధ్వంసం
- తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే, సమీక్ష
- పునరావాస కేంద్రాల్లోని బాధితులకు ఆర్థిక సాయం, నిత్యావసరాల పంపిణీ
- సహాయక చర్యల్లో పాల్గొంటున్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు

**అమరావతి**

మొంథా తీవ్ర తుపాను ఆంధ్రప్రదేశ్‌ను అతలాకుతలం చేసింది. బుధవారం తెల్లవారుజామున రాష్ట్ర తీరాన్ని దాటిన ఈ తుఫాను పెను విధ్వంసం సృష్టించింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా, వేలాది ఇళ్లు, పంటలు, విద్యుత్ టవర్లు దెబ్బతిన్నాయి. తుపాను ధాటికి జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. భారీ గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. కుండపోత వర్షాలకు వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. దీంతో కోస్తా జిల్లాల్లోని అనేక గ్రామాలు, పట్టణాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలుచోట్ల రోడ్లపైకి వరద నీరు చేరడంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి, - మిగతా3లో








## రాహుల్‌గాంధీ, తేజస్వి యాదవ్ నీతి రాజకీయాలు చేయలేరా?

- అధికార పార్టీ గెలిచినా అన్ని ఉద్యోగాలు ఇవ్వడం సాధ్యం కాదు
- ప్రతిపక్ష కూటమి నేతలు ఇంత పచ్చిగా అబద్దాలు ఎందుకు చెబుతున్నారు
- తాము అధికారంలోకి వస్తే ఇంటింటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని మహాకూటమి నేతలు తమ మేనిఫెస్టోలో పేర్కొనడంపై రాజ్‌నాథ్ ఆగ్రహం

## ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి

- మొంథా బీభత్సంపై సీఎం చంద్రబాబు సమీక్ష...
- మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షలు
- తుపాను బాధితులకు తక్షణ సాయం.. సమీక్షలో సీఎం కీలక ఆదేశాలు
- భారీ పంట నష్టం.. యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్న చంద్రబాబు
- విద్యుత్, రహదారుల పునరుద్ధరణకు తక్షణ చర్యలు
- తుపాను మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం
- పారిశుధ్యం, తాగునీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్న సీఎం



**అమరావతి**

మొంథా తుపాను సృష్టించిన బీభత్సం నుంచి ప్రజలను, రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది. పంట నష్టానికి సంబంధించిన పూర్తి వివరాలతో ఐదు రోజుల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది వేగంగా నష్టాన్ని అంచనా వేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అదే సమయంలో, తుపాను కారణంగా మృతి చెందిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం అందించనున్నట్లు ప్రకటించారు. బుధవారం ఉదయం తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, ప్రజల ఇబ్బందులను స్వయంగా తెలుసుకున్న ముఖ్యమంత్రి, సాయంత్రం - మిగతా3లో



## ప్రధానిగా మోదీ.. బీహార్ సీఎంగా నితీశ్.. ఏ సీటూ ఖాళీగా లేదు

- కేంద్రంలో ప్రధానిగా నరేంద్రమోదీ ఉంటారు
- బీహార్ ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్ కొనసాగుతారు
- లాలూయాదవ్, రాహుల్‌గాంధీ అక్రమార్కులకు రక్షకులు
- ఓటర్ల జాబితాలో అక్రమంగా చేరినవాళ్లను తొలగించవద్దని వారు డిమాండ్ చేస్తున్నారు.
- దేశంలో అక్రమంగా చొరబడి ఓటర్ల జాబితాల్లో పేర్లు నమోదు చేసుకున్నవారిని తొలగించాలా.. వద్దా..?

## మరో 48 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలి



- మొంథా తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో మంత్రి లోకేశ్ సమీక్ష
- తుపాను సహాయక చర్యలపై దృష్టిసారించిన మంత్రి
- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం
- విద్యుత్ పునరుద్ధరణ, పంట నష్టం అంచనాపై ప్రత్యేక దృష్టి
- ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని సూచన
- దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు వెంటనే చేపట్టాలన్న ఆదేశాలు

**అమరావతి**

మొంథా తుపాను తీరం దాటిన నేపథ్యంలో, ప్రభావిత జిల్లాల్లో సహాయక చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. తుపాను అనంతర పరిస్థితులపై విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో హోంమంత్రి అనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఆర్టీజీఎస్ సెక్రటరీ కాటంనేని భాస్కర్ పాల్గొన్నారు. తుపాను నష్టం, సహాయక చర్యలపై లోకేశ్ అధికారులకు పలు కీలక - మిగతా3లో



## మొంథా తుఫాన్ తీవ్రత తగ్గినా విద్యుత్, రవాణా ఇబ్బందులు

### రాష్ట్ర వ్యవసాయ, సహకార, ఉద్యాన, మార్కెటింగ్, డైరి, రీడెవలప్మెంట్ మరియు మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**అమలాపురం**

మొంథా తుఫాన్ ముందుగా ఊహించినంత తీవ్రత కనబరచకపోయినా, విద్యుత్ సరఫరా మరియు రహదారి రవాణా వ్యవస్థలకు ఇబ్బందులు కలిగించిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, ఉద్యాన, మార్కెటింగ్, డైరి, రీడెవలప్మెంట్ మరియు మత్స్యశాఖ మంత్రి కింజరాపు - మిగతా3లో



## ఓట్ల కోసం ప్రధాని భరతనాట్యం చేయమన్నా చేస్తారు

- ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల్లో లబ్దిపొందడానికి ఏదో ఒక డ్రామా ఆడుతారు
- చట్ పూజ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ యమునా నదిలో స్నానం చేస్తానని చెప్పారు
- అయితే నదిలో కాకుండా నది పక్కన ఒక కుంటను తవ్వించి, అందులో పైప్ ద్వారా స్వచ్ఛమైన నీళ్లను నింపించి స్నానం చేశారు

# గాజుల ఖాదర్బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు

**రాష్ట్ర ప్రజల భవిష్యత్తు ఆలోచించి తుఫాన్ ప్రభావం మొదలైనప్పటి నుండి ప్రజలే నా ప్రాణమని వారి కోసం నిరంతర సేవకునిగా పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఒక్కరే**

**రాయచోటి అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి)** ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు. ఒక్కరికి మాత్రమే సాధ్యం ఇంకెవరికి సాధ్యం కాదుఈ తుఫాన్ ప్రభావం మొదలైనప్పుడు నుండి ఇప్పటి వరకూ రాష్ట్ర ప్రజల కోసం ముఖ్యమంత్రి గారు పడుతున్న తాపత్రయం మరువలేనిది. అని గాజుల ఖాదర్ భాష పేర్కొన్నారు బుధవారం నాడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.నిన్న రాత్రి ఒంటి గంట రెండు మధ్య సమయలో కూడా సెక్రటేరియట్ లో పెద్ద స్థాయి అధికారుల నుండి గ్రామ సచివాలయాల అధికారులను సమన్వయ పరుస్తూ ఎక్కడా కూడ ప్రజలకు ఏ విధమైన కష్టం గానీ, భారీ నష్టం గానీ కలగకుండా చూసుకొంటున్నారంటే అర్థం చేసుకోవాలి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి మన మీద ఉన్న బాధ్యత. ఈ వయస్సులో కూడా ఎక్కడా రాజీపడకుండా చంద్రబాబు నాయుడు గారు ప్రజల యోగ క్షేమాలు చూసుకుంటుంటే దానిని కూడా కొంతమంది వైసిపి నాయకులు చిల్లరరాజకీయం చేసి తప్పుగా మాట్లాడు తున్నారంటే వారి యొక్క అవివేకానికి నిదర్శనం అని తెలిపారు వైసిపి నాయకులు కళ్ళులేని కబోధులని తీవ్రంగా దుయ్యబట్టారు అసలు ప్రజా సమస్యలపై వాళ్ళకు అవగాహన ఉందాలేదా అని తీవ్రంగా విమర్శించారు.ప్రతీ నిమిషం ప్రజల కోసం అహర్నిశలు శ్రమించే ఏకైక నాయకులు మన చంద్రబాబు నాయుడు గారు. అలాంటి నాయకున్ని తక్కువచేసి మాట్లాడితే మీ నాశనాన్ని మీరే కొని తెచ్చుకుంటారు. మీ పోస్టుల వల్ల మన నాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిపై రాష్ట్ర ప్రజలకు ఇంకా అభిమానం పెరుగుతుందే తప్పా ఎక్కడా తగ్గదు ఆయనకు ఆయనే సాటి ఆయనకు ఎవరూ లేరు పోటీ అని తెలిపారు వైసిపి నాయకులు మరియు వారి యొక్క అధినేత జగన్ రెడ్డి ప్రజల గురించి గానీ ప్రజల భవిష్యత్తు గురించి గానీ ఆలోచించిన దాఖలాలు లేవు కేవలం వారి స్వార్ధం కోసమే పనిచేశారు కానీ ప్రజల కోసం ఏ రోజు కూడా ఆలోచించలేదని తెలిపారు ఈరోజు తుఫాన్ పట్ల చంద్రబాబు నాయుడు గారు కష్టపడుతున్న పనితీరును రాష్ట్ర ప్రజలందరూ అభినందిస్తుంటే వైసిపి నాయకులు పిచ్చి పట్టి మాట్లాడుతున్నారు వైసీపీ నాయకులకు మతిభ్రమించిందని తెలిపారు ఇకనైనా వారు కూడా బుద్ధి తెచ్చుకొని చంద్రబాబు నాయుడు తుఫాన్ పట్ల ఆయన పడుతున్న కష్టంలో



ఏకీభవించి పనిచేయాలని హితవు పలికారు

# సమాజ కోసం విద్యార్థులు భాగస్వామ్యంకావాలి





**లక్కిరెడ్డిపల్లి అక్టోబర్ 29 ప్రజాజ్యోతి** అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం కోనంపేట లోని దప్పేపల్లిలోని జాంద్రపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సిద్దేశ్వర హెడ్మాస్టర్ ఆధ్వర్యంలో సమాజ కోసం విద్యార్థులు భాగస్వామ్యం కావాలి.దోమ కాటు ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగీ, చికెన్గున్యా, మెదడువాపు జ్వరాలను నియంత్రణ మరియు వ్యాప్తి ని అరికట్టవచ్చును. జిల్లా మలేరియా అధికారి వారి ఆదేశాల మేరకు స్కూల్ విద్యార్థులతో ఫ్రైడే డ్రై డే లో భాగంగా స్థానిక పి. హెచ్. సి సిబ్బంది తో కలసి ఇంటింటి లార్వా సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ యూనిట్ ఆఫీసర్ జి.జయరామయ్య మాట్లాడుచు ఈ ఐదు రకాల జ్వరాలు ప్రజారోగ్యానిక ి ప్రమాదంమలేరియావ్యాధిని .తీవ్రజ్వరం, చలి, తలనొప్పి, నీరసం, వాంతులు, వికారం, కనుగుడ్లు పక్కకు తిప్పలేకపోవడం, శరీరం పై దద్దులు, రక్తకణాల సంఖ్య తగ్గిపోవడం, కీళ్లనొప్పులు వంటి లక్షణాలు ఈ జ్వరాలలో కనిపిస్తాయి. వ్యాధి లక్షణాలు ను బట్టి రక్తపరీక్షలు చేయించుకుని,సకాలంలో చికిత్స పొందితే ప్రాణాపాయం ఉండదు అని తెలియజేశారు. పి రవీంద్ర సి.హెచ్.ఓ మాట్లాడుతూ నివారణా చర్యలుఇంటి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవడం చెత్త దిబ్బలు ఊరికి దూరంగా వేసుకోవాలి. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి .నీటి నిల్వలు పై మూతలు ఉంచాలి..ధోమతెరలు వాడాలి .కిటికీలకు మెష్ కొట్టించాలి..ప్రతీ రోజు సాయంత్రం ఇంటిలో పచ్చి వేపాకు పొగ వేసుకోవాలి. ప్రజలు వేసవిలో నీటి సమస్య వల్ల నిల్వ ఉంచుకోవడం వల్ల దోమలు గుడ్లు పెట్టడం జరుగుతుంది. కావున ఫ్రైడే డ్రైడే తప్పనిసరిగా పాటించాలి.ఈ కార్యక్రమం లో యం. సరస్వతమ్మ హెల్త్ సూపర్వైజర్ శ్రీ చంద్రశేఖర్ యాదవ్ ఎం.ఎల్.హెచ్.పి. డి ప్రియదర్శనిఆరోగ్య కార్యకర్త కె.భాగ్యమ్మ. పి అమరావతి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాయచోటి జాతీయ రహదారి రింగురోడ్డు అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాబోయే ఆరు నెలల్లో రింగ్ రోడ్ నాలుగు లైన్లు అభివృద్ధి మరియు ఫ్లైఓవర్ పనులు పూర్తి చేస్తాం**

**రాయచోటి అక్టోబర్ 29 ప్రజాజ్యోతి** రోజు ఉదయం పట్టణంలో జాతీయ రహదారి రింగురోడ్ అభివృద్ధి పనులను అధికారులు నాయకులతో కలిసి పరిశీలించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎక్కడ ఏ విధమైన ప్రమాదాలు జరగకుండా ఇక్కడ మదనపల్లి రోడ్లో ఫ్లైఓవర్ నిర్మాణం చేపడుతున్న సుమారు 7.5 కోట్ల రూపాయలతో ఈ ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతుంది ఇప్పుడు రాయచోట్లో కడప అలాగే గండి రోడ్డు అక్కడ నుంచి గాలివీడు రోడ్డు అక్కడి నుంచి మదనపల్లి రోడ్ నుంచి ఇప్పుడు పీలేరు రోడ్డు వరకు కూడా డబల్ లైన్ రోడ్డు నీటుగా కొత్తగా నిర్మాణం చేపడుతున్న ఈ వర్క్ అంతా వచ్చే ఆరు నెలల్లో పూర్తవుతుంది ఇప్పుడు ముఖ్యంగా ఇక్కడ చిన్న చిన్న సమస్యలు కూడా అధికారులు దృష్టికి తీసుకొని రావడం జరిగింది ఎవ్వరికీ ఏ విధమైన ఆటంకాలు లేకుండా 120 అడుగులు ఏదైతే ముందు గవర్నమెంట్ నిర్దేశించారు ఆ 120 అడుగులు రోడ్డును మాత్రమే తీసుకోవడం జరుగుతుంది దాంట్లో ఫ్లైఓవర్ వర్కుకు సంబంధించి చుట్టుపక్కల రెండు పక్కల కూడా ఇక్కడ ప్రయాణించే వాళ్లకు ఇక్కడ చుట్టుపక్కల ఉన్న ఇండ్లకు రేపు రాబోయే కాలంలో కాలనీ వాళ్లకు కూడా ఏ విధమైన



సమస్యలు ఏమైనా అక్కడ కూడా డ్రైనేజీ అలాగే సర్వీస్ రోడ్ల నిర్మాణం కూడా చేపడతామని మీడియాకు తెలిపారు.. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అధికారులు మరియు ఏపీఐఐసి డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు బోనమల ఖాదరవలి,సురేష్ రెడ్డి,కొండా రెడ్డి, జంగం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దప్పేపల్లి గ్రామ వైసీపీ సర్పంచ్ కేశవప్ప మరియు పాలెం మాజీ ఎంపీటీసీ గంగయ్యల ఆధ్వర్యంలో 80 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలోకి చేరిక

**మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సమక్షంలో వైసీపీని వీడి టిడిపిలోకి భారీగా చేరికలు**

**రాయచోటి అక్టోబర్ 29 ప్రజాజ్యోతి** పట్టణంలోనే స్థానిక మంత్రి గారి క్యాంప్ కార్యాలయం నందు లక్కిరెడ్డిపల్లె మండలం దప్పేపల్లి గ్రామ వైసీపీ సర్పంచ్ కేశవప్ప మరియు పాలెం మాజీ ఎంపీటీసీ గంగయ్య మండల టిడిపి నాయకులు మదనమోహన్ ల ఆధ్వర్యంలో దాదాపు 80 కుటుంబాలు వైసీపీని వీడి గడచిన16 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను చూసి రాబోయే రోజులలో మరింత అభివృద్ధి సంక్షేమం జరుగుతుందని టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.పార్టీలో చేరిన వారందరికీ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి మండలం నందు టిడిపి నాయకులు కార్యకర్తలు పార్టీలో చేరే కొత్త వారిని కలుపుకొని మండలాన్ని మరియు గ్రామాలను అభివృద్ధి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు మౌర్య రెడ్డి మండల టిడిపి యువ నాయకులు మదనమోహన్, సర్పంచ్ లక్ష్మీనారాయణ, కృష్ణమోహన్ రెడ్డి, పెద్దరెడ్డి యాదవ్, ఆనంద్, గంగయ్య, రమణ, వెంకటేశు, యోగాంజిల్ రెడ్డి, ఓబులేసు, ధన,నాగమల్లి నాయుడు, మురళి రెడ్డి మరియు కార్యకర్తలు



భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఇన్‌కమింగ్ కాల్స్‌కు మొబైల్ స్క్రీన్లలో వ్యక్తి పేరు

**అక్టోబర్ 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** మార్చి నెలకల్లా అందుబాటులోకి తెచ్చేందుకు టెలికాం కంపెనీలు సన్నాహాలు. మొబైల్‌లో సేవ్ చేయని నెంబర్ నుండి కాల్ వస్తే కేవలం నెంబర్ మాత్రమే వచ్చేది. వ్యక్తి పేరు కోసం ట్రూకాలర్ వంటి థర్డ్ పార్టీ యాప్స్‌ను ఉపయోగించేవాళ్ళం. కానీ మార్చి నుండి నెంబర్ ఎవరి గుర్తింపు కార్డుపై తీసుకుంటే వారి పేరు ఫోన్ చేసినప్పుడు వచ్చే విధంగా సన్నాహాలు. ఈ సేవలు దేశవ్యాప్తంగా వచ్చే ఏడాది మార్చి నాటికి అందుబాటులోకి రానున్నట్లు సమాచారం.




## మున్సిపల్ సమ్మె తాత్కాలిక వాయిదా

**ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కో కన్వీనర్ నేలపాటి శ్రీనివాసులు**



**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 29 ప్రజాజ్యోతి** ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మున్సిపల్ కార్మికుల సమస్యలపై నవంబర్ 3 నుండి రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ సమ్మె చేపట్టనున్నట్లు సమ్మె నోటీసును అక్టోబర్ 10న తమరికి అందజేశాము. సమ్మె సన్నాహకంలో భాగంగా అక్టోబర్ 13 నుండి దసరా వారి ఆందోళనల కార్యక్రమాల వివరాలను అందించాము. అందులో అక్టోబర్ 27వ తేదీన మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ కార్యాలయాల ముట్టడి, అక్టోబర్ 29, 30 తేదీలలో వడ్డేశ్వరం నందలి సి డి ఎం ఏ కార్యాలయం ఎదుట దీక్షలను చేపట్టనున్నట్లు తెలియజేశాము. అయితే ఒకవైపు రాష్ట్ర సి డి ఎం ఏ కార్యాలయం తరలింపు, మరోవైపు పై తేదీలలో రాష్ట్ర ప్రభుత్వం మౌంథా తుఫాను ప్రకటించడం మూలంగా పై ఇబ్బందులను దృష్ట్యా ప్రజారోగ్యంలో కీలకమైన పారిశుద్ధ సేవలు అనివార్యం కనుక అక్టోబర్ 29 30 తేదీలలో జరపాల్సినటువంటి దీక్షలను మరియు నవంబర్ 3 నుండి చేపట్టదలచిన సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేయుచున్నామని అలాగే తిరిగి మున్సిపల్ సమ్మె తేదీ నోటీసు ప్రస్తుత ఈ పరిస్థితి చక్కబడ్డాక త్వరలో తెలియజేస్తామని బుధవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా కో కన్వీనర్ నేలపాటి శ్రీనివాసులు తెలిపారు

## కేంద్ర హెూం మంత్రి అమిత్ షా జాయింట్ సెక్రటరీ తో కడప డీసీసి బ్యాంక్ ఛైర్మన్ మంచూరు

**బద్వేల్ అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి న్యూస్)** కేంద్ర హెూంశాఖ సహకార శాఖ అమిత్ షా జాయింట్ సెక్రటరీ సిద్ధార్థ్ జైన్ ఐఏఎస్ అధికారి కడప డీసీసి బ్యాంక్ ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి గారిని తన ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలసిన సిద్ధార్థ్ జైన్. అనంతరం సిద్ధార్థ్ జైన్ గారిని పూల బోకె శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మంచూరు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు.



## తుఫాన్ వల్ల నీటితో నిండిన చెరువులను సందర్శించిన మాజీ శాసన సభ్యురాలు :విజయమ్మ



**గోపవరం అక్టోబర్ 29( ప్రజా జ్యోతి)** బుధవారం నాడు తుఫాన్ నేపథ్యంలో గోపవరం మండలంలోని సంద్రపల్లి చెరువును, సంగసముద్రం చెరువును పరిశీలించిన బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్, గోపవరం, ఇరిగేషన్ మరియు తహశీల్దార్, గోపవరంలతో కలిసి గోపవరం మండలంలోని సంద్రపల్లి చెరువును, సంగసముద్రం చెరువును పరిశీలించారు.. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ చెరువుకు నీరు ఎక్కువ రావడంతో చెరువు తెగకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, బద్వేల్ మున్సిపాలిటీ టీడీపీ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగల్ రెడ్డి, గోపవరం మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, గోపవరం సొసైటీ అధ్యక్షుడు టెంకాయల నాయుడు ,వైస్ ఎంపీపీ రామ్మోహన్ రెడ్డి, మల్లెంకొండ దేవస్థాన చెర్మన్ మల్లెం కొండయ్య, రామసుబ్బారెడ్డి, ఎల్లారెడ్డి, సాలువ ఆదామ్, సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు



# ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి..

-మొదటిపేజీ తరువాయి

సచివాలయంలోని ఆర్టీజీ కేంద్రంలో ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయక, పునరుద్ధరణ చర్యలపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

**భారీగా పంట నష్టం.. ప్రాథమిక అంచనాలు వెల్లడి**

సమావేశంలో అధికారులు తుపాను వల్ల జరిగిన నష్టాన్ని ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 304 మండలాల్లోని 1,825 గ్రామాల్లో సుమారు 87 వేల హెక్టార్లలో పంటలకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేశామని తెలిపారు. ఇందులో 59 వేల హెక్టార్లకు పైగా వరి పంట నీట మునిగిందని, ప్రత్తి, మొక్కజొన్న, మినుము వంటి ఇతర పంటలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా 78,796 మంది రైతులు నష్టపోయారని, 42 పశువులు కూడా మృత్యువాత పడ్డాయని వివరించారు. అయితే ఇది కేవలం ప్రాథమిక అంచనా మాత్రమేనని, క్షేత్రస్థాయిలో వాస్తవ నష్టం ఇంకా ఎక్కువగా ఉండే అవకాశం ఉందని అధికారులు అభిప్రాయపడ్డారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, వ్యవసాయ శాస్త్రవేత్తలు వెంటనే దెబ్బతిన్న పొలాలను సందర్శించి, పంటలను కాపాడుకునే మార్గాలపై రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని నిర్దేశించారు.

**విద్యుత్, రవాణా పునరుద్ధరణే లక్ష్యం**

సహాయక చర్యల పురోగతిని అడిగి తెలుసుకున్న చంద్రబాబు, విద్యుత్ సరఫరా, రహదారుల పునరుద్ధరణ పనులను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. బుధవారం రాత్రికి అన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని, గురువారం నాటికి దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు పూర్తి చేయాలని గడువు విధించారు. ఈ పనుల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏపీఎస్ ఆర్టీసీ బస్సు సర్వీసులను యథావిధిగా కొనసాగించాలని సూచించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ.. కూలిపోయిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తున్నామని, ఫీడర్లను పునరుద్ధరిస్తున్నామని తెలిపారు.

**ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి.. కలెక్టర్‌పై అసహనం**

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పారిశుధ్య పనులు ముమ్మరం చేయాలని, ఎక్కడా నీరు నిలిచిపోకుండా డ్రైనేజీలను శుభ్రపరచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న ప్రతి కుటుంబానికి గురువారం నాటికల్లా బియ్యం, నిత్యావసర సరుకులు అందజేయాలని స్పష్టం చేశారు. తాగునీరు కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని, డయేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా రూరల్ వాటర్ సప్లయ్ అధికారులు చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఒంగోలు పట్టణంలోని పలు కాలనీలు నీట మునగడంపై ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబు పనితీరుపై ముఖ్యమంత్రి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పాలనా వైఫల్యాలు పునరావృతం కావొద్దని, విపత్తుల నిర్వహణలో పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. ప్రతి జిల్లా ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు.

**భారీ ఎత్తున సహాయక చర్యలు**

మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలోని 249 మండలాలు, 1,434 గ్రామాలు, 48 మున్సిపాలిటీల్లోని దాదాపు 18 లక్షల మంది ప్రజలు ప్రభావితమయ్యారు. ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యగా 1,209 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి, 1.16 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించింది. తుపాను కారణంగా రాష్ట్రంలో 380 కిలోమీటర్ల పంచాయతీరాజ్ రహదారులు, 14 వంతెనలు, కల్వర్టులు దెబ్బతినడంతో రూ. 4.86 కోట్ల నష్టం వాటిల్లింది. అలాగే 2,294 కిలోమీటర్ల ఆర్ అండ్ బీ రోడ్లకు రూ. 1,424 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు అంచనా. గ్రామీణ నీటి సరఫరా విభాగానికి రూ. 36 కోట్లు, జలవనరుల శాఖకు రూ. 16.45 కోట్ల నష్టం జరిగింది. సహాయక చర్యల్లో భాగంగా 3,175 మంది గర్భిణీలను ఆసుపత్రులకు తరలించగా, 2,130 వైద్య శిబిరాలు నిర్వహించారు. రహదారులపై విరిగిపడిన 380 చెట్లను తొలగించి రవాణాకు అంతరాయం లేకుండా చేశారు. తుపాను తీరం దాటడంతో వర్షాలు తగ్గుముఖం పట్టాయని, ప్రభుత్వ చర్యలపై ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తమవుతోందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ తీవ్రత తగ్గినా విద్యుత్, రవాణా ఇబ్బందులు

-మొదటిపేజీ తరువాయి

అచ్చెన్నాయుడు తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి తుఫాన్ సహాయక చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తుఫాన్ ఈదురుగాలుల ప్రభావంతో జిల్లావ్యాప్తంగా సుమారు 300 విద్యుత్ స్తంభాలు కూలిపోయాయని, వాటి పునరుద్ధరణ పనుల్లో 80 శాతం పూర్తి అయ్యిందని, మిగిలిన 20 శాతం పనులు రాబోయే రెండు గంటల్లో పూర్తి చేసి ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని తెలిపారు. ఎంఈడీ పర్యవేక్షణలో యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు రేయింబవళ్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 54 సబ్‌స్టేషన్లు తుఫాన్ ప్రభావానికి లోనయ్యాయని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మొదటి ప్రాధాన్యతగా ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేయాలి అని సూచించారని, ఆ దిశగా వేగవంతంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రామచంద్రపురం, రాజమహేంద్రవరం, ముమ్మిడివరం వంటి ప్రాంతాల నుండి మానవ వనరులను తరలించి విద్యుత్ పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. జిల్లావ్యాప్తంగా 134 కిలోమీటర్ల మేర రహదారులపై కూలిన వృక్షాలను తొలగించి రాకపోకలను పూర్తిగా పునరుద్ధరించామని, నేటి నుండి ఆర్టీసీ బస్సులు నూటికి నూరు శాతం రాకపోకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మంగళవారం పునరావాస కేంద్రాలలో భోజన వసతి పొందిన వారందరికీ బుధవారం సాయంత్రం వరకు ఆశ్రయం కల్పించి, రాత్రి భోజనం అనంతరం స్వగృహాలకు పంపించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.3,000 ఆర్థిక సహాయాన్ని వెంటనే అందజేయాలని అధికారులు ఆదేశిం చారని వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా 400 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి 10,150 మందికి ఆశ్రయం కల్పించామని, వీరిలో ప్రతి కుటుంబానికి రూ.3,000 చొప్పున, ఒంటరి వ్యక్తులకు రూ.1,000 చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. మత్స్యకారులు, చేనేత కార్మికులు తుఫాన్ ప్రభావంతో ఐదు రోజులుగా ఉపాధి కోల్పోయినందున వారికి 50 కిలోల బియ్యం ఉచితంగా పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు చెప్పారు. బియ్యం పంపిణీని రేషన్ డీలర్ల ద్వారా నేటి నుండే ప్రారంభించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి నిశాంతిని ఆదేశించినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా సుమారు 20 వేల ఎకరాల వరి పంట తుఫాన్ ప్రభావంతో నష్టపోయిందని, అలాగే ఉద్యాన పంటలైన అరటి తదితర పంటలు కూడా నష్టానికి గురైనట్లు తెలిపారు. ఈ నష్టాలను అంచనా వేసేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి పూర్తి స్థాయి నివేదిక సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. పంటల నష్టాలను తగ్గించేందుకు విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల సహకారంతో చర్యలు తీసుకుంటామని, ఆర్థిక సహాయం పారదర్శకంగా అందజేయాలని సూచించారు. బియ్యం, ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాము లుగా చేసుకోవాలని ఆదేశించారు. మామిడికుదురు మండలంలో తుఫాన్ సమయంలో మరణించిన మహిళ కుటుంబా నికి, పోస్ట్‌మార్టం అనంతరం ఐదు లక్షల రూపాయల పరిహారం స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ చేతుల మీదుగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తుఫాన్ సహాయక చర్యల ప్రత్యేక అధికారి వి. విజయరామరాజు, జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్, ఎంపీ జి. హరీష్ మాథుర్, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఎమ్మెల్యేలు అయితాపత్తులు ఆనందరావు, నిమ్మకాయల చిన్నరాజప్ప, అమలాపురం చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మెట్ల రమణబాబు (డిఆర్ఓ), కే. మాధవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ సిటీగా తిరుపతి



**తిరుపతి :** తిరుపతి ఇక గ్రేటర్ సిటీగా మారనుంది! 30 చ.కి.మీ నుంచి 284 చ.కి.మీకి విస్తరించనున్న నగరం, 4.5 లక్షల నుంచి 7.5 లక్షలకు పెరగనున్న జనాభా. గ్రామీణ, చంద్రగిరి, రేణిగుంట, ఏర్పేడు మండలాల్లోని 63 గ్రామ పంచాయతీలు విలీనం కానున్నాయి. సీఎం ఆదేశాలతో ఈ ప్రతిపాదనలు ప్రభుత్వ ఆమోదం కోసం సిద్ధమయ్యాయి. తిరుపతి రూపురేఖలు మారనున్నాయని చెబుతున్నారు. ప్రభుత్వం ఆమోదం రాగానే తిరుపతి గ్రేటర్ సిటీగా మారనుంది. ఆంధ్రప్రదేశ్‌లో మరో నగరం గ్రేటర్ సిటీగా మారుతోంది. గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనలకు తిరుపతి నగరపాలక సంస్థ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు తిరుపతి నగరం విస్తీర్ణం 30.17 చ.కి.మీ నుంచి 283.80 చ.కి.మీకి పెరుగుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు.. తిరుపతి మహా నగరపాలికలో తిరుపతి గ్రామీణ, చంద్రగిరి, రేణిగుంట, ఏర్పేడు మండలాల్లోని 63 గ్రామ పంచాయతీలను విలీనం చేయాలని జిల్లా యంత్రాంగం ఈ ప్రతిపాదనలు చేసింది. ఈ మేరకు తిరుపతి గ్రేటర్ తీర్మానాన్ని ప్రభుత్వ ఆమోదం కోసం పంపుతున్నట్లు మేయర్ డాక్టర్ శిరీష ప్రకటించారు. ఎస్వీయూ సెనేట్ హాల్లో జరిగిన కౌన్సిల్ సమావేశంలో, కమిషనర్ ఎన్.మౌర్య 108 అంశాలతో కూడిన ఎజెండాను ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనలకు కౌన్సిల్ ఆమోదం లభించింది. ఈ విస్తరణతో తిరుపతి నగరం విస్తరించనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల తిరుపతి పర్యటనలో నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఈ విస్తరణ అవసరమని సూచించారు. ఈ సూచనల మేరకు జిల్లా యంత్రాంగం గ్రామ పంచాయతీలను విలీనం చేసే ప్రతిపాదనలను రూపొందించింది. ఈ ప్రతిపాదనలు ప్రభుత్వ ఆమోదం పొందిన తర్వాత గ్రేటర్ తిరుపతి ఏర్పడనుంది. గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనలు తాత్కాలికంగా వాయిదా వేయాలని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. చంద్రగిరి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యేల అభిప్రాయాలు తెలుసుకుని, మరిన్ని పంచాయతీలను విలీనం చేయాలని కోరారు. అయితే వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లు దీనికి అంగీకరించలేదు.. వారు వెంటనే ఓటింగ్‌కు డిమాండ్ చేశారు. మేయర్ శిరీష కో ఆప్షన్ సభ్యులు, ఎంపీ, ఎమ్మెల్సీల అభిప్రాయాలను సేకరించారు. ఎక్కువమంది సభ్యులు గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనకు మద్దతు ఇవ్వడంతో మెజారిటీ సభ్యుల ఆమోదంతో గ్రేటర్ ప్రతిపాదనలను ఆమోదించినట్లు మేయర్ శిరీష ప్రకటించారు. తిరుపతి నగరం గ్రేటర్‌గా మారనుంది. ప్రస్తుతం 30 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న తిరుపతి, గ్రేటర్‌గా మారితే 284 చదరపు కిలోమీటర్లకు విస్తరిస్తుంది. జనాభా కూడా 4.50 లక్షల నుండి 7.50 లక్షలకు పెరుగుతుంది. వార్షిక ఆదాయం రూ.149 కోట్ల నుండి రూ.182 కోట్లకు చేరుకుంటుంది. చంద్రగిరి, రేణిగుంట వంటి పెద్ద పంచాయతీలు తిరుపతిలో కలిసిపోతాయి. నగరం విమానాశ్రయం దాటి, వికృతమాల వరకు విస్తరించనుంది. ఈ విస్తరణతో తిరుపతి మరింత అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ఈ మార్పులతో తిరుపతి రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయి. అయితే గ్రేటర్ తిరుపతి ఏర్పాటు విషయంలో భౌగోళికంగా ప్రజలకు గానీ, అధికార యంత్రాంగానికి గానీ అసౌకర్యం కలగని రీతిలో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆ మేరకే గ్రేటర్ తిరుపతికి ప్రతిపాదనలు పంపారు.

# ఏపీలో కొత్త పొత్తులు

**విజయవాడ :** ఏపీలో కమ్యూనిస్టులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో జత కడతారా? అందుకు జగన్మోహన్ రెడ్డి సిద్ధంగా ఉన్నారా? రెండువైపుల నుంచి చర్చలు మొదలయ్యాయా? రెండు వైపులా ఇది ఆవశ్యమా? పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. ప్రస్తుతం ఏపీలో కూటమి ప్రభుత్వం ఉంది. ఎన్డీఏలో తెలుగుదేశంతో పాటు జనసేన భాగస్వామ్య పక్షాలు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో బిజెపి ఉంది. వైసిపి ఒంటరి పోరాటం చేస్తోంది. జాతీయస్థాయిలో ఇండియా కూటమి లో కాంగ్రెస్ తో పాటు వామపక్షాలు ఉన్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయిలో తటస్థ వైఖరి అనుసరిస్తోంది. కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకించి బిజెపి విషయంలో సానుకూలంగా ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో వచ్చే ఎన్నికల్లో ఒంటరి పోరాటం కంటే వామపక్షాలతో పొత్తు పెట్టుకోవడమే మేలన్న నిర్ణయానికి జగన్ వచ్చినట్లు ప్రచారం నడుస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా సిపిఎం జగన్ విషయంలో సానుకూలంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. సిపిఎం ప్రధాన కార్యదర్శిగా ఉన్న మధు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేత. ఆయన అసలు పేరు మధుసూదన్ రెడ్డి గా తెలుస్తోంది. జగన్మోహన్ రెడ్డికి బంధువు అవుతారని కూడా ప్రచారంలో ఉంది. జగన్మోహన్ రెడ్డి సీఎం గా ఉన్న సమయంలో మధు అనారోగ్యానికి గురైతే పరామర్శించారు. అటు తరువాత సిపిఎం అనుబంధ పత్రికకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున భారీగా ప్రకటనలు కూడా వచ్చాయి. దీంతో గత పదేళ్లుగా జగన్ విషయంలో సిపిఎం పెద్దగా సౌండ్ చేయలేదు. కానీ సిపిఐ మాత్రం గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా గట్టిగానే స్టేట్మెంట్లు ఇచ్చిందిమారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో జగన్ పొత్తుల విషయంలో పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ఒంటరి పోరాటం చేయడం సాహసమే. అందుకే వామపక్షాలతో పొత్తు పెట్టుకోవడం మేలన్న నిర్ణయానికి జగన్ వచ్చినట్లు తెలుస్తోంది. తాజాగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా కడప జిల్లాకు చెందిన ఈశ్వరయ్య ఎంపికయ్యారు. దీని వెనుక పొత్తు స్నేహం ఉన్నట్టు ప్రచారం సాగుతోంది. అయితే బిజెపికి జగన్ సానుకూలంగా ఉంటారు. ఇండియా కూటమికి వ్యతిరేకంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకిస్తున్నారు. అలాగే చంద్రబాబు పట్ల వామపక్షాలకు ఆ స్థాయిలో వ్యతిరేకతలేదు. కానీ ఇప్పుడు ఏపీలో రాజకీయ ఉనికి చాటుకోక తప్పదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ కంటే ఏపీలో వైసీపీ బలంగా ఉంది. అందుకే ఆ పార్టీతో స్నేహం కుదుర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నాయి వామపక్షాలు. ఇప్పటివరకు ఒంటరి పోరాటం అన్నది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నినాదం. దమ్ముంటే ఒంటరిగా పోటీకి రండి అంటూ టిడిపి తో పాటు జనసేనకు సవాల్ విసురుతూ వస్తోంది వైసిపి. 2014, 2019 ఎన్నికల్లో ఇదే వామపక్షాలు ఉన్న జగన్ పట్టించుకోలేదు. 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత వామ పక్షాల ఉద్యమాన్ని అణచివేశారు జగన్. అడుగడుగునా వారిని అవమానించారు. అటువంటి వామపక్షాలు ఇప్పుడు జగన్తో జతకలుస్తాయి అన్నది అనుమానమే. అయితే ఇప్పుడు పొత్తు ఇరువర్గాలకు అనివార్యం. ఆపై కూటమి ప్రభుత్వం బలంగా ఉంది. అందుకే ఇప్పుడు ఆ రెండు పక్షాలు కలుస్తాయని ప్రచారం నడుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

## మొంథా బీభత్సం

-మొదటిపేజీ తరువాయి

నేలకొరిగిన చెట్లను, స్తంభాలను తొలగించే పనుల్లో నిమగ్నమయ్యాయి. ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. కాకినాడ, మచిలీపట్నం మధ్య నర్సాపురం సమీపంలో మొంథా తుపాను తీరాన్ని దాటినట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. ఆ తర్వాత క్రమంగా బలహీనపడి తీవ్ర వాయుగుండంగా, ఆపై వాయుగుండంగా మారింది. ఇది వాయవ్య దిశగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా పయనించి రాబోయే ఆరు గంటల్లో అల్పపీడనంగా బలహీనపడనుందని అధికారులు వెల్లడించారు.

**జిల్లాల్లో తీవ్ర నష్టం**

ఈ తుపాను కారణంగా కోస్తా జిల్లాల్లో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఒక్క కోనసీమ జిల్లాలోనే 20 వేల ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నదని వ్యవసాయ మంత్రి కె. అచ్చెన్నాయుడు తెలిపారు. విజయవాడలో భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. బాపట్ల జిల్లాలో ఓ పుణ్యక్షేత్రం వద్ద వరద నీటిలో చిక్కుకున్న 20 మందిని పోలీసులు సురక్షితంగా కాపాడారు. పల్నాడు జిల్లా తిమ్మాపురం వద్ద కోల్‌కతా-చెన్నై జాతీయ రహదారి (%చీఒ%-16)పైకి వరద నీరు చేరడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. కొండచరియలు విరిగిపడటంతో శ్రీశైలం ఘాట్ రోడ్డును అధికారులు మూసివేశారు. ప్రకాశం జిల్లా వెలిగొండ ప్రాజెక్టులోని రెండు టన్నెళ్లలోకి వరద నీరు చేరడంతో, అక్కడ పనిచేస్తున్న 200 మంది సిబ్బందిని సురక్షితంగా బయటకు తరలించారు. నంద్యాల జిల్లాలో కుందూ నది, మద్దిలేరు, చామ కాల్వ వాగులు పొంగిపొర్లుతున్నాయి.

**ప్రభుత్వ సహాయక చర్యలు, సీఎం పర్యటన**

ముఖ్యమంత్రి చంద్రబాబు కోనసీమ జిల్లాలోని ఉడెలరేవులో పర్యటించి, తుపాను నష్టాన్ని పరిశీలించారు. అనంతరం ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. అంతకుముందు మంత్రులు, జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, సహాయక చర్యలపై కీలక సూచనలు చేశారు. గత నాలుగు, ఐదు రోజులుగా సమర్థంగా చర్యలు తీసుకోవడం వల్లే నష్టాన్ని తగ్గించగలిగామని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, ప్రభుత్వం బాధితులను ఆదుకునేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న వారికి ఒక్కొక్కరికి రూ.1,000 చొప్పున ఆర్థిక సాయం అందించనుంది. ఒక కుటుంబంలో ముగ్గురి కంటే ఎక్కువ సభ్యులుంటే గరిష్టంగా రూ.3,000 అందిస్తారు. మొత్తం 75,000 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. వీరితో పాటు మత్స్యకారుల కుటుంబాలకు 25 కిలోల బియ్యం (చేనేత, మత్స్యకారులకు 50 కిలోలు), కిలో కందిపప్పు, లీటరు పామాయిల్, కిలో చొప్పున ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, చక్కెరను ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## మరో 48 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "రాబోయే 48 గంటల పాటు అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలి. తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని గృహాలు, వాణిజ్య సముదాయాలకు వందశాతం విద్యుత్ సరఫరాను తక్షణమే పునరుద్ధరించాలి. భారీ వర్షాల కారణంగా రహదారులపై పేరుకుపోయిన మట్టి, బురదను తొలగించేందుకు అగ్నిమాపక శాఖ చర్యలు తీసుకోవాలి" అని ఆదేశించారు. పంట నష్టం అంచనాలను వెంటనే రూపొందించాలని, దెబ్బతిన్న పంటలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని లోకేశ్ సూచించారు. మొంథా తీవ్ర తుపాను కారణంగా సంభవించిన ప్రాణ నష్టం, దెబ్బతిన్న నిర్మాణాలపై పూర్తి నివేదిక అందించాలని కోరారు. వర్షాల ధాటికి దెబ్బతిన్న వంతెనలు, కల్వర్టులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. చెరువులు, కుంటలు, కాలువ గట్లను పటిష్టపరిచేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. ముంపు ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. "అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. పాముకాటుకు ఉపయోగించే యాంటీ వీనం ఔషధాలను అన్ని ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచాలి. ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. తుపాను బాధితులు, మత్స్యకారులకు అవసరమైన నిత్యావసర సరకులను వెంటనే పంపిణీ చేయాలి" అని లోకేశ్ అధికారులను ఆదేశించారు.

## ఏపీలో ఆల్ ఇన్ వన్ యాప్

**ఒంగోలు :** విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఏపీఎస్పీడీసీఎల్ ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా బిల్లు చెల్లింపులు, కొత్త కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవడం సులభం కానుంది. అంతేకాకుండా.. ఇంట్లో ఉండే ఎలక్ట్రానిక్ ఉపకరణాలు ఎంత కరెంటు ఉపయోగిస్తున్నాయో ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. ఏమైనా సందేహాలు ఉంటే అధికారులతో నేరుగా సంప్రదించే అవకాశం ఈ యాప్ ద్వారా కల్పించారు. కాగా ఇటీవల, విద్యుత్ సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ అధికారులను హెచ్చరించారు. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సరికొత్త సాంకేతికతను ఉపయోగిస్తోంది. వినియోగదారుల సమస్యలను మరింత వేగంగా, సమర్థంగా పరిష్కరించడానికి ఏపీఎస్పీడీసీఎల్ యాప్‌లో ప్రత్యేక ఫీచర్లు అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్‌ను ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లలో.. ప్లేస్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీనిద్వారా వచ్చిన సమస్యలను విద్యుత్తు శాఖ అధికారులు పరిశీలిస్తారు. అనంతరం వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తారుయాప్ ద్వారా విద్యుత్ బిల్లులు సులభంగా చెల్లించొచ్చు. బిల్‌పే అనే ఆప్షన్ ద్వారా సర్వీసు నంబరు, మొబైల్ నంబర్ ఎంటర్ చేస్తే.. వినియోగదారులు వాడిన యూనిట్లు.. చెల్లించాల్సిన నగదు.. బిల్ లెడ్జర్ వివరాలు ప్రత్యక్షమవుతాయి. అనంతరం పేమెంట్ చేయాల్సి ఉంటుంది. ఇక కొత్త విద్యుత్ కనెక్షన్ కోసం అప్లికేషన్ కూడా చేసుకోవచ్చు. అందుకోసం అన్ని వివరాలను యాప్‌లో పొందుపరచాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ దరఖాస్తును అధికారులు పరిశీలించి కొత్త కనెక్షన్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటారు. కాగా, ఇంట్లో ఏయే ఎలక్ట్రానిక్ పరికరాలు ఎంత విద్యుత్తు వినియోగిస్తున్నాయో.. ఈ యాప్‌లో ఉన్న ఎనర్జీ కాలిక్యులేటర్ ద్వారా తెలుసుకోవచ్చు. నెలవారీ విద్యుత్తు మీటరు రీడింగ్ వివరాలు ఎంటర్ చేస్తే.. ఆ సమాచారం కనిపిస్తుంది. అంతేకాకుండా, కరెంట్ ఆదా చేయడానికి కూడా ఈ యాప్‌లో సలహాలు, సూచనలు ఉంటాయి. విద్యుత్ అధికారుతో కూడా నేరుగా మాట్లాడి సమస్యలు తెలిపే వెసులుబాటు ఈ యాప్‌లో ఉంది. సూపర్ యాప్ ద్వారా కస్టమర్ సేవలు కూడా అందిస్తోంది ఏపీఎస్పీడీసీఎల్. వినియోగదారులు తమ సమస్యలను ఈ యాప్‌లో పొందుపరచొచ్చు. విద్యుత్తు శాఖ అందిస్తున్న సేవలపై ఫీడ్‌బ్యాక్ కూడా ఇవ్వొచ్చు. సంతృప్తి లేదా అసంతృప్తి తెలియజేయొచ్చు. వినియోగదారుల పరిధిలోని అధికారుల ఫోన్ నంబర్లు ఈ యాప్‌లో ఉంటాయి. వారికి ఫోన్ చేసి సందేహాలు అడిగి తెలుసుకోవచ్చు. అంతేకాకుండా వినియోగదారులకు సంబంధించిన టారిఫ్ వివరాలు కూడా యాప్‌లో ఉంటాయి. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన, సత్వర సేవలను అందించాలని ఇటీవల ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ శివ శంకర్ లోతేటి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు అక్టోబర్ 22న ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో 9 సర్కిళ్ల సూపరింటెండింగ్ ఇంజినీర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో నిర్వహించారు. వినియోగదారుల మన్ననలు పొందేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. సంస్థ పరిధిలోని 410 సెక్షన్లలో వినియోగదారులకు అందుబాటులో ఉంటూ నిరంతర విద్యుత్ సరఫరా, లో ఓల్టేజ్ సమస్య లేకుండా చేయడానికి అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యుత్ సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులు, సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుంటామని శివ శంకర్ వార్నింగ్ ఇచ్చారు.

# 60 వేల సంతకాల సేకరణ లక్ష్యం

### ప్రతి గ్రామం, ప్రతి బూత్‌లో రచ్చబండలను ఏర్పాటు

**నందవరం అక్టోబర్ 29(ప్రజా జ్యోతి):** మండలంలోని పెద్దకొత్తిలి, చిన్నకొత్తిలి, గంగవరం, జోహారాపురం గ్రామాల్లో జరిగిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల రచ్చబండ' ఉద్యమం ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక, పార్టీ సీనియర్ నాయకుడు బుట్టా శివనీలకంఠ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ జె.శివారెడ్డి గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ రచ్చబండలకు రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి విరూపాక్షి రెడ్డి, సీనియర్ నాయకులు కేఆర్ రామకోటేశ్వర రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ప్రజల ఆరోగ్యం, విద్యా రంగాలను బలహీనపరిచే కూటమి ప్రభుత్వ కుట్రలకు ప్రతిస్పందనగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిన 'ప్రభుత్వ వైద్య కళాశాలలను రక్షించుకుందాం %-% కోటి సంతకాల రచ్చబండ' ఉద్యమం నందవరం మండలంలో విపరీత ప్రజా స్పందనను సంతరించుకుంది. ప్రజా చైతన్యానికి ప్రతీకగా సాగుతున్న ఈ ఉద్యమం పేదల హక్కుల పరిరక్షణకు మహా ప్రజాప్రవంతిగా మారింది నాయకులు మాట్లాడుతూ, "ఈ పోరాటం రాజకీయాల కోసం కాదు, ప్రజల హక్కుల కోసం. వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో పేద విద్యార్థుల కలలను నిజం చేయాలనే సంకల్పంతో 17 ప్రభుత్వ వైద్య కళాశాలలు స్థాపించబడ్డాయి. వాటిలో ఐదు ఇప్పటికే ప్రారంభమయ్యాయి, మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయి. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి ఆ ప్రజాహిత యోజనలపై గౌరవమే లేదు," అని విమర్శించారు. ప్రభుత్వ వైద్య విద్యా రంగాన్ని ప్రైవేటు చేతుల్లోకి తీసుకెళ్లే ప్రయత్నాలు పేదలపై అన్యాయం చేస్తున్నాయని వారు ఖండించారు. "వైద్య విద్య ధనికులకు మాత్రమే పరిమితం చేయాలన్న కుట్రను తప్పక అడ్డుకోవాలి. వైద్య విద్య, వైద్యం లాభాల వ్యాపారం కాదు – ప్రజల ప్రాథమిక హక్కులు," అని నేతలు అన్నారు. నియోజకవర్గం నుండి 60 వేల సంతకాల సేకరణ లక్ష్యంగా నిర్ణయించినట్లు వెల్లడిస్తూ, ప్రతి గ్రామం, ప్రతి బూత్‌లో రచ్చబండలను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. "ప్రతి సంతకం ప్రజా స్వరం, ప్రజా ఆశ, ప్రజా ఆవేదనకు ప్రతీక. వైద్య కళాశాలలు పేదల ఆస్తిబీ వాటిని అమ్మే కుట్రను ప్రజా శక్తితో తిప్పికొడదాం," అని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్, నియోజకవర్గ విద్యార్థి విభాగ అధ్యక్షులు బలరాం యాదవ్, నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులు చాంద్ భాష, నియోజకవర్గ వాలంటరీ విభాగ అధ్యక్షులు యస్ కె బాబూలాల్, నందవరం మండల కార్యదర్శి బోయ వెంకటేష్, మండల యువజన విభాగ అధ్యక్షులు సూర్యప్రకాశ్ రెడ్డి, సర్పంచ్ శివన్న, సోమన్న, హనుమంతు, మల్లయ్య, థామస్, నరసింహ, నరసింహులు, రాముడు, తెలుగు నాగేంద్ర, తెలుగు నాగేష్, సొట్ట రంగన్న, సంజీవపురం నరసప్ప, రంగారెడ్డి, జై రాంరెడ్డి, రఘు, కోట వీరేష్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# డిగ్రీ చదివే ప్రతి విద్యార్థికి అపార్ ఐడి నెంబరు తప్పనిసరి

**గుంతకల్లు అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి):** డిగ్రీ చదివే ప్రతి విద్యార్థికి అపార్ (ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) గుర్తింపు నెంబరు తప్పనిసరని శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే వెంకటేశ్వర్లు అన్నారు. భారత సాంకేతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాల యంలో అపార్ ఐడి పై జరిగిన జాతీయస్థాయి అవగాహన సదస్సులో పాల్గొని, దానిపై శిక్షణ పొంది ప్రశంస పత్రం పొందిన అధ్యాపకులను అభినందించి మాట్లాడారు. అపార్ పై విద్యార్థులకు ఉపయోగపడే విధంగా శిక్షణ పొందిన అధ్యాపకులు డాక్టర్ నటరాజ్ ,డాక్టర్ వరప్రసాద్, కురుపాటి రాకేష్,శివ కుమార్ లను అభినందించి మాట్లాడా రు. ప్రతి విద్యార్థికి అపార్ ఐడి గురించి అవగాహన చాలా అవసరం అన్నారు. ఎందుకంటే డిగ్రీలో చేరిన ప్రతి విద్యార్థికి ఈ గుర్తింపు నెంబరు సృష్టించా ల న్నారు. విద్యార్థులందరికీ ఒకే గుర్తింపుని ఇవ్వడం వన్ నేషన్– వన్ స్టూడెంట్ ఐడి, దీని యొక్క లక్ష్యం అన్నారు. చాలామంది విద్యార్థుల పేర్లు ఆధార్ కార్డులో ఒక విధంగా, సర్టిఫికెట్లు లో మరో విధంగా ఉన్నందువలన చాలా సమస్యలు వస్తున్నాయని, అపార్ ఐడి తో ఈ సమస్యను పరిష్కరించవచ్చునున్నారు. విద్యార్థులు అన్ని రకాల ధ్రువపత్రాలు అపార్ నెంబర్ ద్వారా ఎక్కడి నుంచైనా తీసు కోవచ్చును,తెలుసుకోవచ్చు ను అన్నారు. ఒక విద్యార్థి కి సంబంధించిన పూర్తి వివరా లు ఈ కార్డులో ఉంటాయ న్నారు. అందువల్ల విద్యార్థి యొక్క జీవితకాల విద్యా రికార్డులు ఒకే డిజిటల్ ఫ్లాట్ ఫారం లో భద్రపరుస్తారని, ప్రతి విద్యార్థికి కేటాయించే విశిష్ట సంఖ్య ద్వారా ఎప్పుడు కావాలన్నా పొందవచ్చును అన్నారు. ఇంతలా విద్యార్థు లకు ఉపయోగపడే ఈ అపార్ పై శిక్షణ పొందిన అధ్యాపకు లు పొందిన ప్రశంస పత్రాలను ను బుధవారం కళాశాలలో ప్రదర్శించి వారిని ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన అధ్యాపకులు కళాశాలలోని విద్యార్థులకు అపార్ ప్రాము ఖ్యతను దాని ఉపయోగాలను కళాశాల విద్యార్థులకు తెలియ జేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపా ల్ డాక్టర్ ఆర్ సురేష్ బాబు, అధ్యాపకులు డాక్టర్ నటరాజ్, డాక్టర్ వరప్రసాద్, కురుపాటి రాకేష్,శివ కుమార్,బసెట్టి క్రిష్టయ్య పాల్గొన్నారు.




# మొంథా తుఫాన్ ప్రభావం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలపై వరద బాధితులకు సహాయచర్యలు..



ఉదయగిరి ఎమ్మెల్యే సురేష్ మార్గదర్శకత్వంలో వరద బాధితులకు తక్షణ సహాయం..
కొండాపురం, కలిగిరి మండలాల్లో తుఫాను బాధితులకు అండగా నిలిచిన స్థానిక నాయకులు.
మొంథా తుఫాన్: ఉదయగిరి నియోజకవర్గంలో ప్రజలకు అండగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్..






**కలిగిరి అక్టోబర్ 29(ప్రజా జ్యోతి న్యూస్)** అక్టోబర్ 28 మంగళవారం నాడు తుఫాను "మొంథా" ప్రభావంతో ఇటీవల జిల్లాలో విస్తారంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ శ్రీ కాకర్ల సురేష్ గారు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ఆ ఆదేశాల మేరకు స్థానిక నాయకులు ముందుకు వచ్చి, కొండాపురం పంచాయతీకి చెందిన కొమ్మిపాలెం గ్రామం, అలాగే కలిగిరి మండలంలోని వెంకన్నపాలెం ఎస్టీ కాలనీ మరియు రావులకొల్లు గ్రామంలోని ఎస్టీ కాలనీల్లో తుఫాను ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న వరద బాధిత కుటుంబాలకు సహాయక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు బాధితులకు దుప్పట్లు, తినుబండారాలు, కూరగాయలు, ముఖ్య ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో తగిన చర్యలు తీసుకుంటూ, అవసరమైన సహాయాన్ని అందజేశారు .ప్రజల సంక్షేమమే ముఖ్యమని భావించిన ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ గారు, ప్రతీ గ్రామంలోనూ పరిస్థితులను నిశితంగా గమనిస్తూ, అవసరమైతే తక్షణ సహాయం అందేలా అధికారులను సూచించారు.

# బాపట్లలో తుఫాను పర్యటన మంత్రులు, ఎమ్మెల్యేలు భరోసా

**బాపట్ల అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మొంథా తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతులు, ప్రజలను ప్రభుత్వం ఆదుకోవడానికి సిద్ధంగా ఉందని రాష్ట్ర సమాచార, గృహనిర్మాణ శాఖ మంత్రి మరియు బాపట్ల జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. బుధవారం బాపట్ల నియోజకవర్గంలోని వరి, మిర్చి పంటలు దెబ్బతిన్న పొలాలను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ, తుఫాను ప్రభావాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా ఆర్‌టీజీఎస్ ద్వారా నియంత్రణలో ఉంచారని తెలిపారు. ఎక్కడా ప్రాణనష్టం జరగకపోవడం సంతోషకరమని పేర్కొన్నారు. నష్టపోయిన పంటల అంచనాలు వేయాలని వ్యవసాయశాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు. తుఫాను కారణంగా పడిపోయిన విద్యుత్ స్తంభాలను సాయంత్రానికే పునరుద్ధరించేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. పంటలు, ఉద్యాన పంటలు దెబ్బతిన్న రైతులకు పరిహారం అందిస్తామని చెప్పారు. గృహాలు దెబ్బతిన్న వారికీ సాయం అందించనున్నట్టు

తెలిపారు. అడవిపల్లెపాలెం గ్రామంలో మత్స్యకారులకు గృహాలు మంజూరు చేయడంపై చర్యలు వేగవంతం చేస్తామని, స్థలాలు లేని వారికి సర్వే నిర్వహించి పట్టాలు ఇవ్వనున్నట్టు తెలిపారు. పట్టాలు అనంతరం పీఎంఏవై2.0 పథకంలో గృహాలు మంజూరు చేస్తామని చెప్పారు. గ్రామానికి త్రాగునీటి సరఫరా కూడా మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, తుఫాను కారణంగా విరిగిపోయిన 100 విద్యుత్ స్తంభాలను కొత్తవిగా ఏర్పాటు చేయనున్నామని, విద్యుత్ సరఫరా సాయంత్రానికే పునరుద్ధరించబడుతుందని తెలిపారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు వద్ద చిక్కుకున్న ముగ్గురు సిబ్బందిని సురక్షితంగా బయటకు తేవడానికి చర్యలు చేపట్టామని చెప్పారు. బాపట్ల నియోజకవర్గంలోని పాండురంగాపురం, అడవిపల్లెపాలెం గ్రామాల్లో మంత్రులు రైతులతో సమావేశమై పంట నష్టాలపై వివరాలు సేకరించారు.



## ప్రజలకు భరోసా కలిగించిన జిల్లా యంత్రాంగం : మంత్రి



**బాపట్ల అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేసారని బాపట్ల జిల్లా ఇన్చార్జి మంత్రి, సమాచారగృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. బుధవారం చీరాలపర్చూరు మార్గంలో రొంపేరు కుడి మేజర్ కాలువ, పర్చూరు వాగు ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్‌కుమార్‌తో కలిసి పరిశీలించిన ఆయన మాట్లాడుతూ, పర్చూరు వాగు సామర్థ్యం 5500 క్యూసెక్కులు మాత్రమే అయినా పల్నాడు, చిలకలూరిపేట, అద్దంకి ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా 911 వేల క్యూసెక్కుల వరదనీరు చేరింది. అయితే జిల్లా యంత్రాంగం సమయానికి స్పందించి నీటిని తరలించడం వల్ల పెద్ద నష్టం తప్పింది, అని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు రాకుండా శాశ్వత పరిష్కార చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వరరావు, డ్రైనేజీ, నేషనల్ హైవే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమావళిని కచ్చితంగా పాటించాలి

### వాహనాల తనిఖీ నిర్వహించిన పత్తికొండ సిఐ జయన్న




**ప్రజా జ్యోతి పత్తికొండ** పత్తికొండ పట్టణంలో ట్రాఫిక్ నియమావళిని కచ్చితంగా అమలు చేయడానికి, పత్తికొండ పోలీసులు వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ తనిఖీ కార్యక్రమం పత్తికొండ టౌన్ లోని ప్రధాన కూడళ్లలో పత్తికొండ సీఐ జయన్న, ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ తనిఖీ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన పలువురు వాహనదారులపై చర్యలు తీసుకోబడ్డాయి. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల సాధారణ ప్రజానీకానికి ప్రాణహాని ఏర్పడే అవకాశం ఉన్నందున, తగిన చట్టపరమైన చర్యలు చేపట్టడం జరిగింది. బుధవారం గౌరవ పత్తికొండ న్యాయమూర్తి శ్రీమతి . జ్యోత్స్న దేవి గారి ఎదుట హాజరు పరచగా విచారణ అనంతరం గౌరవ న్యాయమూర్తి ప్రతి మద్యం సేవించి వాహనము నడిపిన ఒక్కక్క వ్యక్తికి రూ.10,000/- చొప్పున ఇద్దరికి 20,000/- జరిమానా విధించారు. పౌరులు ట్రాఫిక్ నియమాలను గౌరవించి, మద్యం సేవించి వాహనాలు నడపకుండా జాగ్రత్త వహించాలని పత్తికొండ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల భద్రతే మా లక్ష్యం

## బ్రహ్మంగారి మఠం ఎం. పి. పి స్కూల్ ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలి

### – ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాహుల్




**అక్టోబర్ 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతిని కడప జిల్లా ప్రతినిధి** బ్రహ్మంగారి మఠం మండలంలో ఉన్న ఎం. పి. పి ప్రాథమిక పాఠశాల లో చదువుతున్న మైనర్ విద్యార్థినీల పట్ల కామంతో అసభ్యకరంగా ప్రవర్తించిన ప్రధాన ఉపాధ్యాయుడిని రాధాకృష్ణ ను సస్పెండ్ చేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలని ప్రొద్దుటూరు పట్టణంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు ఎద్దు రాహుల్ మాట్లాడుతూ, మైదుకూరు నియోజకవర్గం బ్రహ్మంగారిమఠం మండలంలో గర్ల్స్ హై స్కూల్ ఆవరణంలో ఉన్న ఎం. పి. పి స్కూల్ ప్రధానోపాధ్యాయుడు రాధాకృష్ణ విద్యార్థులకు క్రమశిక్షణ,విద్యార్థులకి విద్యాబుద్ధులు నేర్పించాల్సినటువంటి వారి విద్యార్థులు పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడు, అక్కడ చదువుతున్న మైనర్ బాలికలు పైన అసభ్యకరంగా ప్రవర్తించడం చాలా రోజులుగా జరుగుతుంది, రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో మైనర్ బాలికల పైన అగత్యాలు ఎక్కువ అవుతున్నాయి, కావున గత కొన్ని రోజులుగా ఆ ఉపాధ్యాయుడు విద్యార్థినిలపై అసభ్యకరంగా ప్రవర్తించడం వల్ల విద్యార్థినిలు మాసికంగా ఒత్తిడికి గురవుతున్నారు, ఇలాగే ఉండటం వల్ల విద్యార్థినిలు విద్యకు దూరమయ్యే అవకాశం ఉంది,కావున విద్యార్థినులకు సమాజంలో ఉన్నత స్థాయికి తీసుకువెలవలిసిన అవసరం ఉంది,కాబట్టి ఈ విషయాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ , జిల్లా కలెక్టర్ గారు,డి. ఇ. ఓ ఉన్నతాధికారులు వెంటనే రాధాకృష్ణ ఉపాధ్యాయుని పై విచారణ చేపట్టి సస్పెండ్ చేసి కేసు నమోదు అని కోరుతున్నాం, లేని పక్షంలో ఎస్. ఎఫ్. ఐ. ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు జయంత్,గురప్ప పాల్గొన్నారు.

## ఐ ఓ సి కార్మికుల కోసం స్వర్గీయ టీఎస్ రంగరాజన్ చేసిన సేవలు మరువలేనివి




**గుంతకల్లు అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి):** ఐఓసీ ఆంధ్ర, తమిళనాడు,కర్ణాటక,కేరళ రాష్ట్రాలకు చెందిన జనరల్ సెక్రెటరీ టీఎస్ రంగరాజన్ వర్ధంతికి సందర్భంగా గుంతకల్లు మండలం నక్కన దొడ్డిలో ఐఓసియల్ డిపో లో ఐఓసీ గుంతకల్లు లోక సెక్రెటరీ ఖలీల్ భాష ఆధ్వర్యంలో రంగరాజన్ చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఐ ఓ సి కార్మికుల కోసం స్వర్గీయ టీఎస్ రంగరాజన్ చేసిన సేవలు మరువలేనివి అని ఆయన కార్మికుల కొరకు చేసిన సేవలు కొనియాడా రు. ఆయనకి ఈరోజు నాలుగో వర్ధంతి సందర్భంగా ఘనంగా జరపడమైనది ఆయనకి ఆత్మకి శాంతి కలగాలని దేవుడు స్వర్గం ప్రసాదించాలని ఐఓసి కాంట్రాక్ట్ కార్మికులు ప్రార్థించడమైనది. కృష్ణారావు, దినేష్ రామ్,కార్మికులు పాల్గొన్నారు.

# దళిత ఆత్మగౌరవ ర్యాలీని విజయవంతం చెయ్యాలి



**అక్టోబర్ 29 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి పైన అడ్వకేట్ రాకేష్ కిషోర్ కాలి బూటు వేయడాన్ని నిరసిస్తూ నవంబర్ 1న చలో హైదరాబాద్ దళితుల ఆత్మగౌరవ మహా ర్యాలీ ప్రదర్శన కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలి. గూడూరు పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణంలో నందు ఎమ్మార్పీఎస్ కరపత్రాలు ఆవిష్కరించారు జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్చీ ఎంఎస్పీ తిరుపతి జిల్లా ఇంచార్జ్ వర్ల దేవదాస్ మాదిగ నియోజకవర్గ ఇన్చార్జ్ గొల్లపల్లి సిసింద్రీ మాదిగ పాల్గొని వారు మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు నవంబర్ 1 న చలో హైదరాబాద్ దళితుల ఆత్మగౌరవ మహా ర్యాలీ ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ స్వతంత్రం వచ్చి యేండ్లు కావొస్తున్న దళితుల మీద దాడులు జరుగుతూనే ఉన్నాయని. గవాయి మీద దాడి ఎలాంటి చర్యలు తీసుకోకుండ పూర్తిగా విఫలం అయ్యారని దుయ్యబట్టారు. గవాయి మీద దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్ పై కేసు పెట్టి అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని దళితుల ఆత్మ గౌరవ మహా ర్యాలీ ప్రదర్శన లో నవంబర్ 1 వ తేదీన చలో హైదరాబాద్, మండలంలోని రాజకీయ, ప్రజా సంఘాల దళితులు విజయవంతం చేయాలని కోరారు. మాదిగ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి చిలకలూరి మండల ఇంచార్జ్ మల్లికార్జున గూడూరు పట్టణ అధ్యక్షులు సాయినాథ్ మండల నాయకులు కిరణ్, పెంచలయ్య, గురవయ్య, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## సాల్మన్‌పురం తెలుగుదేశం పార్టీ నాయకుడు మల్లు రఘురామిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పోలంరెడ్డి దినేష్ రెడ్డి



**అక్టోబర్ 29 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )**బుచ్చిరెడ్డిపాలెం మండలం సాల్మన్‌పురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మల్లు రఘురామిరెడ్డి గారు ఇటీవల అకాల మరణం చెందడం పట్ల నాకు చాలా బాధ కలిగింది.కోవూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి గారితో కలిసి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేశాము. తెలుగుదేశం పార్టీ పట్ల మల్లు రఘురామిరెడ్డి గారి అంకితభావం, కృషి, పట్టుదల చిరస్మరణీయమని నా మనస్ఫూర్తిగా భావిస్తున్నాను. పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరుకుంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.పోలంరెడ్డి దినేష్ రెడ్డి చైర్మన్

# ఏపీలో మరో 2 కొత్త జిల్లాలు

మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సు

**అక్టోబర్ 29 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** మార్కాపురం, మదనపల్లె కేంద్రాలుగా రెండు కొత్త జిల్లాలు! కొత్త జిల్లాల ఏర్పాటుకు మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సు గూడూరు రెవెన్యూ డివిజన్‌ను తిరుపతి జిల్లా నుంచి నెల్లూరు జిల్లాలోకి కలపాలని నివేదిక తిరుపతి జిల్లాలో నగరి రెవెన్యూ డివిజన్ అద్దంకి డివిజన్ ఏర్పాటు ద్వారా ప్రకాశం జిల్లాలో మూడు డివిజన్లు బాపట్ల జిల్లాలోని అద్దంకి నెల్లూరు జిల్లాలోని కందుకూరు నియోజకవర్గాల్ని ప్రకాశం జిల్లాలో కలపాలని ప్రతిపాదన నెల్లూరు జిల్లాలోని కందుకూరు డివిజన్ ప్రకాశం జిల్లాలోకి గూడూరు ప్రజలకు గుడ్ న్యూస్.. త్వరలో నెల్లూరు జిల్లా లోకి.. గూడూరు ప్రజల ఆశయాలు నెరవేర్చిన ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఇచ్చిన మాట నెలబెట్టుకొన్న సియం చంద్రబాబు, మంత్రి లోకేష్

మార్కాపురం, మదనపల్లె కేంద్రాలుగా రెండు కొత్త జిల్లాల ఏర్పాటుకు మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సు చేసింది. కొత్త రెవెన్యూ డివిజన్లుగా పుంగనూరు లేదా పీలేరు, అద్దంకి, గిద్దలూరు, మడకశిరను ప్రతిపాదించింది. సీఎం ఆదేశాలతో నేడు మరోసారి సమావేశం కానున్న ఉపసంఘం మరిన్ని మార్పులు, చేర్పులను పరిశీలించనుంది. అల్లూరి జిల్లాలోని చింతూరు, రంపచోడవరం రెవెన్యూ డివిజన్లను తూర్పుగోదావరి జిల్లాలో కలపాలని జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలు, గ్రామాల సరిహద్దుల్లో మార్పులు, చేర్పులపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం ప్రాథమిక నివేదికలో వెల్లడించింది. మార్కాపురం, మదనపల్లె కేంద్రాలుగా రెండు కొత్త జిల్లాలు, పుంగనూరు లేదా పీలేరు, అద్దంకి, గిద్దలూరు, మడకశిర కేంద్రాలుగా నాలుగు రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేయాలని సూచించింది. 10 జిల్లాల్లోని రెవెన్యూ డివిజన్లు, మండలాల్లో మార్పుచేర్పులు చేయాలని ప్రతిపాదించింది.అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేట ఏర్పాటయ్యే అవకాశం ఉంది. ఉపసంఘం రూపొందించిన ప్రాథమిక నివేదికపై సచివాలయంలో జరిగిన సమావేశంలో సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చర్చించారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అశాస్త్రీయ విభజనను సరిదిద్దేందుకు దీన్ని ఉపయోగించుకోవాలని, రెవెన్యూ డివిజన్లపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాలని నిర్దేశించారు. అందుకు అనుగుణంగా ఉపసంఘం నేడు మరోసారి సమావేశమై చర్చించి నివేదిక తయారుచేయనుంది.వారిని ఆ జిల్లాలోకే చేర్చే అవకాశం : చింతూరు, రంపచోడవరం డివిజన్ల పరిధిలోని గ్రామాలు జిల్లా కేంద్రమైన పాడేరుకు దూరంగా ఉన్నాయి. వీటితో ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేసినా చిన్నదిగా అవుతుంది. రాష్ట్రంలో ఇప్పటికే 26 జిల్లాలున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రెండు డివిజన్లను తూర్పుగోదావరి జిల్లాలో కలపాలని ప్రతిపాదించారు. దీంతో ఆ జిల్లాలో రెవెన్యూ డివిజన్ల సంఖ్య నాలుగు అవుతుంది. మండలాల సంఖ్య 19 నుంచి 30కి పెరుగుతుంది. అల్లూరి జిల్లాలో పాడేరు రెవెన్యూ డివిజన్ మాత్రమే ఉంటుంది. 11 మండలాలకే పరిమితమవుతుంది. పోలవరం ముంపు మండలాల ప్రజలకు ఏ నియోజకవర్గాల్లో పునరావాసం కల్పిస్తే వారిని ఆ జిల్లాలోకే చేర్చే అవకాశం ఉంది. మార్కాపురం కొత్త జిల్లా ఏర్పాటుతో అక్కడ గిద్దలూరు కేంద్రంగా మరో రెవెన్యూ డివిజన్ ప్రతిపాదించారు. దీంతో ఈ జిల్లాలో మార్కాపురం, కనిగిరితో కలిపి మూడు రెవెన్యూ డివిజన్లు ఉంటాయి. తిరుపతి జిల్లాలో నగరి రెవెన్యూ డివిజన్ : అద్దంకి డివిజన్ ఏర్పాటు ద్వారా



ప్రకాశం జిల్లాలో మూడు డివిజన్లు అవుతాయి. బాపట్ల జిల్లాలోని అద్దంకి, నెల్లూరు జిల్లాలోని కందుకూరు నియోజకవర్గాల్ని ప్రకాశం జిల్లాలో కలపాలని ప్రతిపాదించారు. నెల్లూరు జిల్లాలోని కందుకూరు డివిజన్ ప్రకాశం జిల్లాలోకి, ఇదే సమయంలో గూడూరు రెవెన్యూ డివిజన్‌ను తిరుపతి జిల్లా నుంచి నెల్లూరు జిల్లాలోకి కలపాలని నివేదికలో ప్రతిపాదించారు. చిత్తూరు జిల్లాలోని నగరి రెవెన్యూ డివిజన్‌ను తిరుపతి జిల్లాలో కలపాలని సిఫార్సు చేశారు. మంత్రివర్గ ఉపసంఘం చేసిన ప్రతిపాదనలపై పలు నియోజకవరాల్లోని ప్రజలు, ప్రజాప్రతినిధుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. వైఎస్సార్సీపీ హయాంలో ఏకపక్షంగా చేసిన జిల్లాల విభజనను సరిచేయడమంటే ఇదా? అని పెదవి విరుస్తున్నారు. ఉదాహరణకు గన్నవరం, పెనమలూరు నియోజకవర్గాలు విజయవాడ నగరంలో భాగంగా ఉన్నాయి. వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఈ రెండు నియోజకవర్గాల్ని కృష్ణాజిల్లాలో కలిపింది. విజయవాడ నగరం మూడొంతులు ఎన్టీఆర్ జిల్లాలో ఉంటే ఒకవంతు కృష్ణా జిల్లాలో ఉంటుంది. ఇది ఇబ్బందికరం. వాటిని సరిచేయాల్సిన బాధ్యత మంత్రివర్గ ఉపసంఘంపై లేదా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**అక్టోబర్ 29 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ).**



నెల్లూరు రూరల్ నియోజకవర్గం 33వ డివిజన్ నందు గత పది రోజులుగా పడుతున్న భారీ వర్షాల కారణంగా డివిజన్లో ఎప్పటికప్పుడు పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వారికి ఏ ఇబ్బందులు లేకుండా చెప్పినటువంటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ డివిజన్ టిడిపి అధ్యక్షులు కరణం హజరత్ నాయుడు ముందుకు పోవడం జరిగింది. అదేవిధంగా ఈరోజు ఉదయం వెంగళరావునగర్ నందు లోతట్టు ప్రాంతాల్లో అక్కడ ఉన్నటువంటి ప్రజలకు డివిజన్ టిడిపి అధ్యక్షులు కరణం హజరత్ నాయుడు. మరియు 33వ డివిజన్ టిడిపి టీం కలిసి టిఫిన్, మరియు భోజనాలు ఏర్పాటు చేసి అక్కడున్నటువంటి ప్రజలకు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఈ యొక్క కార్యక్రమంలో వారం రోజులుగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారు మరియు టిడిపి రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి గార్ల సూచనల మేరకు డివిజన్లో ఉన్నటువంటి టిడిపి నాయకులు, యూనిట్ ఇన్చార్జీలు కో యూనిట్ ఇన్చార్జీలు బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, శానిటేషన్ సిబ్బంది, మరియు ఎలక్ట్రికల్స్ సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉంటూ చెప్పినటువంటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ ముందుకు రావడం జరిగింది. కావున ప్రతి ఒక్కరికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ. భారీ తుఫాన్ వల్ల ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. పై కార్యక్రమంలో డివిజన్ టిడిపి నాయకులు, కో యూనిట్ ఇన్చార్జీలు ఆనంద్, అశోక్, బూత్ ఇన్చార్జ్లు కళ్యాణి,చిన్న (మస్తాన్), నాని సామ్యూల్, బూత్ కమిటీ సభ్యులు మహిలిం భాష,షఫీ, విజయ్, వాసు,రవి, తదితరులు పాల్గొనడం జరిగింది.

# డివైఎఫ్ఐ కెవిపిఎస్ ఆధ్వర్యంలో రూపరాంపేట మొండివాడలో పర్యటన

మొండివాడలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలి.



**బద్వేల్ అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి న్యూస్)** బుధవారం నాడు రెండవ వార్డు రూపరంపేట మొండివాడలో డివైఎఫ్ఐ, కెవిపిఎస్ పట్టణ కమిటీల ఆధ్వర్యంలో పర్యటించడం జరిగింది. స్థానిక ప్రజలు పర్యటన బృందానికి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జకరయ్య లు మాట్లాడుతూ రూపరంపేట, మొండివాడలో నివాసం ఉన్న దాదాపు 40 కుటుంబాలు 60 సంవత్సరాల నుండి అక్కడే స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారని, ఇంటి పన్ను, నీటి పన్ను ,కరెంటు బిల్లులు చెల్లిస్తున్న వారి సమస్యలు పరిష్కరించే నాధుడు లేడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 20 కుటుంబాలు పైబడి ఇల్లులు చిన్నపాటి వర్షానికి కారుతున్నాయని, వానాకాలం వస్తే వారు అనేక ఇబ్బందులు పడుతున్నామని బృందం దృష్టికి తీసుకురావడం జరిగింది. ఓట్ల కోసం రాజకీయ నాయకులు మా కాలనీలో కొచ్చి ఓట్లు వేయమని అడిగి మాకు ఓట్లు వేస్తే మీ ఇండ్లకి పట్టాలు ఇప్పిస్తామని మాయ మాటలు చెప్పి మా చేత ఓట్లు వేయించుకొని గెలిచిన తర్వాత ఇటువైపు చూసే నాధుడే లేడని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేము దాదాపు 60 సంవత్సరాలు పైబడి ఇక్కడే నివాసమున్న అనేక తపాలుగా ఎమ్మార్వోలకు, ఆర్డిఓ లకు మాకు పక్కా బిల్డింగులు పట్టాలు ఇవ్వాలని అర్జీలు పెట్టుకున్న ఇంతవరకు ఒక పట్టాగాని ఒక బిల్డింగ్ గాని ఇచ్చినటువంటి పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు స్పందించి మా ఇండ్లకు ఇంటి పట్టాలతో పాటు పక్క గృహాలు కూడా మంజూరు చేయించాలని మేము అధికారులను కోరుచున్నామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పట్టాల మంజూరు చేయకపోతే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పేద ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలు చేపడుతామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు కె.బాబు,కె.శివ, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష- కార్యదర్శులు షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ ఆదిల్, పట్టణ ఉపాధ్యక్షులు యువరాజ్, సురేష్, సహాయ కార్యదర్శి సుధాకర్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఆనం టెలి కాన్ఫెరెన్స్.



**నెల్లూరు, అక్టోబర్ 29 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** తుఫాను నష్ట నివారణ చర్యలను వెంటనే ప్రారంభించండి అన్ని గ్రామాల్లో పరిస్థితులను చక్కదిద్దండి తుఫాన్ అనంతరం తీసుకోవలసిన చర్యలపై ఆత్మకూరు నియోజకవర్గ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్ని గ్రామాల్లో నీటి నిల్వలు లేకుండా పంచాయతీ అధికారులు శానిటేషన్ కార్యక్రమాలు వెంటనే ప్రారంభించాలి : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గ్రామాల్లో చెట్ల కొమ్మలు విరిగిపడి కలిగిన విద్యుత్ అంతరాయాన్ని వెంటనే పునరుద్ధరించాలి.నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాల వద్ద పోలీసు సిబ్బందిని నియమించి ఎవరు కూడా అటు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి డ్రోన్ విజువల్స్ తీసి బ్లాక్ అయిన రోడ్లను గుర్తించి వెంటనే నివారణ చర్యలు తీసుకోవాలి ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రధాన ఆసుపత్రి తో పాటు అన్ని పిహెచ్సిలలో వైద్యులు అందుబాటులో ఉండాలి ఎక్కడైనా తాగునీరు కలుషితమైతే ఆ ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేయాలి పోలీసు, రెవెన్యూ, ఇంజనీరింగ్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి తుఫాన్ అనంతర నష్ట నివారణ చర్యలపై దృష్టి పెట్టాలి : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి.

# బద్వేల్ నియోజకవర్గం లోని పలు చెరువులను అధికారులతో కలిసి పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

**బద్వేల్ అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి న్యూస్)** మొంథా తుఫాను ప్రభావంతో ఆకస్మికంగా భారీ వరద నీరు చేరుతుండటంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న చెరువులలో నీరు ప్రమాద స్థాయికి చేరుకుంటుంది. బద్వేల్ మాజీ శాసన సభ్యురాలు విజయమ్మ బుధవారం నాడు ఆర్డీవో చంద్రమోహన్, ఇరిగేషన్ అధికారులతో కలిసి నియోజకవర్గంలోని పలు చెరువులను పరిశీలించారు. గోపవరం మండలంలోని సంద్రపల్లి చెరువు, సంగసముద్రం చెరువులను అధికారులతో కలిసి పరిశీలించారు. కాగా మంగళవారం నాడు చెన్నంపల్లి చెరువును పరిశీలించిన విషయం తెలిసిందే. చెరువుల్లోకి చేరే ఆకస్మిక వరద నీరుని అంచనా వేసి చెరువు కట్టలు తెగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. చెరువు కింద ముంపు గ్రామాలను నీటి ప్రవాహం అంచనా వేసి ప్రమాదం జరగకముందే పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. చెరువులు నిండి అలుగు ద్వారా నీరు ప్రవహించడం కంటే అధికంగా వరద వస్తుంటే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వరద నీటిని మళ్లించి చెరువు కట్టలు తెగిపోకుండా కాపాడాలన్నారు. అవసరమైతే చెరువు కట్టలకు మరమ్మత్తులు చేసి నీటిని ఇతర మార్గాలకు మళ్లించి చెరువులను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి



నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

నల్లేరు విశ్వనాథ రెడ్డి



**బద్వేల్ అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గంలో తుఫాన్ కారణంగా వేల ఎకరాల్లో పంటలు నష్టపోయాయి. రైతులు లక్షల్లో అప్పులు చేసి పంటలు వేసుకున్నా, వర్షం వల్ల అన్నీ నీటి పాలు అయ్యాయి.కాశినాయన మండలంలోని చిన్నాయపల్లె, కోడిగుడ్లపాడు గ్రామాల్లో నష్టపోయిన ఉల్లి రైతులను కలిసి వారి బాధలు తెలుసుకున్నారు. వ్యవసాయ అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించి, వెంటనే ప్రభుత్వం సహాయం అందించాలని కోరారు. గతంలో జగన్ గారు రైతులకు నేరుగా ఇన్సూరెన్స్ చెల్లింపులు చేసి, రైతు భరోసా కేంద్రాల ద్వారా అన్ని సౌకర్యాలు కల్పించారన్నారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని తక్షణమే ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోకపోతే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోరాటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# మోంధా తుఫాన్ నష్టాల అంచనాలు సిద్ధం చేయండి

..జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

**అక్టోబర్ 29 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** భారీ వర్షానంతర పరిస్థితుల్లో వివిధ శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రాథమిక నివేదికలు తయారు చేయుటలో శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం లో వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ తుఫాన్ అనంతర పరిస్థితి పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాలు తగ్గుముఖం పట్టిన పరిస్థితుల్లో గ్రామాల్లో పారిశుద్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అంటు వ్యాధులు ప్రబలకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పునరావాస కేంద్రాలలోని వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా వర్షాలకు నానిన పాఠశాలల ప్రహరీ గోడలు, తదితరాల పరిస్థితులను పరిశీలించాలని విద్యా శాఖ అధికారిని ఆదేశించారు. అలాగే మరో రెండు రోజుల పాటు భారీ వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో కూరగాయలు అమ్మకాలను కొనసాగించాలని మార్కెటింగ్ శాఖ అధికారులకు సూచించారు. అలాగే రోడ్లు, కల్వర్టు దెబ్బ తిన్న ప్రాంతాలను గుర్తించి నష్టం అంచనాల నివేదికలు సిద్ధం చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రాథమిక నివేదికలు తయారు చేయుటలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ సమావేశం లో డి ఆర్ ఓ విజయ్ కుమార్, డి పి ఓ శ్రీధర్



రెడ్డి, డి టి సి చందర్, డి ఈ ఓ బాలాజీ రావు, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, హార్టికల్చర్ అధికారి సుబ్బారెడ్డి, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ ఈలు దేశ్ నాయక్, గంగాధర్, విజయ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ నాగబాబు జన్మదిన వేడుకలు

**పామిడి అక్టోబర్ 29 సూర్య న్యూస్** జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ నాగబాబు జన్మదిన సందర్భంగా పామిడి పట్టణంలో పంచముఖ ఆంజనేయ స్వామి గుడి దగ్గర బుధవారం జనసేన పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు చేసిన తర్వాత కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు అనంతరం జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ మెగాస్టార్ కుటుంబంలో కీలకమైన వ్యక్తి ప్రజారాజ్యంలో పార్టీలో క కష్టపడి పనిచేసే కష్టాన్ని వృధా చేసినామని ఏమాత్రం అదేర్లపడకుండా అభిమానుల కోసం రాష్ట్ర ప్రజల కోసం తన తమ్ముడు జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ స్థాపించినటువంటి జనసేన పార్టీలో నిరంతరం కష్టపడి పని చేస్తూ పార్టీని అన్ని



విధాల అందరిలో పార్టీని నిలబెట్టిన నాయకుడు ఎమ్మెల్సీ నాగబాబు కృషి ఎంతగానో ఉన్నది ఇలాంటి నాయకుడు పార్టీ కోసం పనిచేసిన తీరు మరువలేదని నాగబాబు సేవలు కొనియాడారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వడ్డే రాము,జమీర్, ఖాజా, షేక్షావలి, కత్రిమల సుబ్బు,



లాయర్ సతీష్,లాలు, ఆటో సిద్ధ,సూర్య,రవి,లక్ష్మణ్, రాజశేఖర్ సూర్య,రాజు,రామంజి,నాగరాజు ,చిన్న అశోక్,మాబు ,లక్ష్మణ్, సన్నా, ఉదయ్, అనిల్, తిరుమల, రామంజి, మహేంద్ర,, లాలు, హుసేని,జనసేన పార్టీ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని ఘనంగా జరుపుకోవాలని పిలుపు

అందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి వి.ఎస్.యూ. వైస్ చాన్సలర్ అల్లం శ్రీనివాసులు

**నెల్లూరు: అక్టోబర్ 29 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలంటూ వి.ఎస్.యూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ నెల 31వ తేదీ నెల్లూరు నగరంలో, అలాగే నవంబర్ 7వ తేదీ కావలిలో పాదయాత్రలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నెల్లూరు నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రంలో బుధవారం నాడు మేర యువ భారత్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వి.ఎస్.యూ వైస్ చాన్సలర్ అల్లం శ్రీనివాసులు, రిజిస్ట్రార్ సునీత, జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి, జాతీయ సేవా పథకం కో ఆర్డినేటర్ డా.అల్లం ఉదయ్ శంకర్, యూనివర్సిటీ ప్రొఫెసర్ డా వెంకట సుబ్బారెడ్డి, కమ్యూనికేషన్ అధికారి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ "ఈ నెల 31వ తేదీ ఉదయం నెల్లూరు వి.ఆర్.సి. వద్ద నుంచి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించనున్నాము. ఈ పాదయాత్రలో విద్యార్థులు, స్వచ్ఛంద సేవకులు, యువజన సంఘాలు, ప్రభుత్వ ఉద్యోగులు అందరూ పాల్గొని ఐక్యతా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి" అని తెలిపారు. తదుపరి రిజిస్ట్రార్ డా.సునీత మాట్లాడుతూ "పటేల్ గారి త్యాగాలు, నాయకత్వం దేశ ఐక్యతకు పునాది వేశాయి.




యువత ఆయన స్ఫూర్తిని అనుసరించాలని" అన్నారు. వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసులు మాట్లాడుతూ "సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐక్యతా సూత్రాలను పాటించడం ద్వారా యువత దేశాభివృద్ధికి దోహదపడాలి. వి.ఎస్.యూ తరఫున అన్ని కళాశాలల్లో పటేల్ జయంతిని ఘనంగా నిర్వహిస్తాం" అని ప్రకటించారు.

# సీసీఐ పత్తి కొనుగోలు ప్రారంభించిన డిడి లావణ్య

కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం : మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య

**ఏమ్మిగనూరు అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి):** పట్టణంలో సీసీఐ (కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా) ద్వారా పత్తి కొనుగోళ్లు ఆ సంస్థ డిడి లావణ్య, వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు కురువ మల్లయ్య చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి శ్రీ శివ జిన్నింగ్ మిల్లులో పూజ కార్యక్రమాలు నిర్వహించి, కొనుగోళ్లు ప్రారంభించారు.ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ క్వింటాలు పత్తికి రూ.8.810లు మద్దతు ధర అందిస్తోందని తెలిపారు. తేమ శాతం లేకుండా పత్తిని ఆరబెట్టుకుని, శుభ్రం చేసి తీసుకువస్తే రైతులు మద్దతు ధరలు



పొందవచ్చన్నారు. పత్తి ధరలు పతనమవుతున్న తరుణంలో సీసీఐ కొనుగోళ్లు ప్రారంభించడం ఊరటినిచ్చే అంశం అని తెలిపారు. మార్కెట్ యాడ్ చైర్మన్ మాట్లాడుతూ మా ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో



వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి జి చంద్రమౌళి, పత్తి కొనుగోలు అధికారి శివరాం, రైతులు వ్యవసాయ మార్కెట్ సిబ్బంది శ్రీ శివ జిన్నింగ్ మిల్ బాహుబలి తదితరులు పాల్గొన్నారు.

# కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకి మాత్రమే ప్రత్తి పంట ను విక్రయించండి.

వ్యవసాయ సాధికారి వరలక్ష్మి

**ఏమ్మిగనూరుఅక్టోబర్ 29(ప్రజా జ్యోతి):** జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఎర్రకోట రైతు సేవ కేంద్ర పరిధిలోని మొక్కజొన్న పంట పరిశీలించడమైనది మరియు ఇందు వెంట ఎమ్మిగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు మహమ్మద్ ఖాద్రి, గోనెగండ్ల వ్యవసాయ అధికారి హేమలత పాల్గొన్నారు. పత్తి పంటను కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారికే మాత్రమే విక్రయించాలని. ప్రైవేట్ ట్రేడర్స్ దగ్గర విక్రయిస్తే చాలా తక్కువ ధర వస్తుందని రైతులకు తెలియజేయడం జరిగింది. రైతులందరూ కూడా తమ తమ రైతు సేవా కేంద్రాలకు వెళ్లి సీఎం ఆప్ లో రిజిస్ట్రేషన్ చేయించుకుని మరియు టపాస్ కిసాన్ యాప్ లో కూడా రిజిస్ట్రేషన్ చేయించుకుంటే ఎమ్మిగనూరు లో ఉన్నటువంటి నాలుగు జిన్నింగ్ కాటన్ మిల్లులు 1.మహాలక్ష్మి కాటన్ జిన్నింగ్ మిల్లు, 2.శ్రీ శివ జిన్నింగ్ మిల్లు 3.మురహరి జిన్నింగ్ మిల్లు 4.మాధవ్, జిన్నింగ్ మిల్. పైన తెలిపిన న ఏదైనా ఒకటి సెలెక్ట్ చేసుకుని తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి దాదాపుగా రూ .8100/- ప్రత్తి కి మద్దతు ధర ప్రకటించారు, కావున ప్రైవేట్ దళారీల దగ్గరకి వెళ్లి పత్తిని విక్రయించుకోవద్దని తమ తమ రైతు సేవా కేంద్రం దగ్గరికి వెళ్లి రైతులందరూ పత్తి పంట వేసిన రైతులందరూ రిజిస్ట్రేషన్



చేయించుకుంటే మద్దతు ధర ఇవ్వడం జరుగుతుందన్నారు.

## లోతట్టు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు



**శిరివెళ్ల అక్టోబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్** మండల రెవెన్యూ అధికారి విజయ శ్రీ శిరివెళ్ల మండల పరిధిలోని ఎర్రగుంట్ల - ఎస్సీ కాలనీ బీసీ కాలనీలో గత రెండు రోజులు నుండి మోంథా తుఫాన్ వలన లోతట్టు ప్రాంతాల పరిశీలించారు. నీళ్లు బయటకు వెళ్లేందుకు జెసిపి సహాయంతో ఏర్పాట్లు చేశారు.విద్యుత్ శాఖకు అంతరాయం కలిగించే చెట్లను తొలగించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు ఎంపిటిసి కమతం జయరాం రెడ్డి, ఈవో అశ్విన్ కుమార్, గ్రామ రెవెన్యూ అధికారులు, సచివాలయం సిబ్బంది, మరియు శీలం లక్ష్మీప్రసాద్, కమతం సుబ్బారెడ్డి, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా...మూలాపేట శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన మహోత్సవం..



**అక్టోబర్ 29 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )**పరమహంస పరివ్రాజకాచార్యులు శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి స్వహస్తములతో భూమిపూజ కార్యక్రమాలు..శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారికి అపూర్వ స్వాగతం పలికిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి భక్తుల గోవింద నామ స్మరణలు వేదమంత్రోచ్చరణ లతో అచంచలమైన భక్తివిశ్వాసములతో అంగరంగ వైభవంగా శంకుస్థాపన మహోత్సవం, శిలాఫలకాన్ని ఆవిష్కరించిన శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి..ఈ కార్యక్రమంలో పాల్గొన్న దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ హరి జవహర్ లాల్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, పలువురు ప్రముఖులు.

## మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబాన్ని పరామర్శించిన మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ



**అక్టోబర్ 29 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )**ఏపీ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు మరణం తీవ్ర బాధాకరం అని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. నెల్లూరు జిల్లా దగదర్తిలోని మాలేపాటి స్వగృహానికి వెళ్ళి శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర యాదవ్ తో కలిసి బుధవారం సుబ్బానాయుడు కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు. మాలేపాటి సుబ్బానాయుడు, మాలేపాటి భానుచందర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాయపాటి శైలజ మాట్లాడుతూ అమరావతి రాజధాని పరిరక్షణ పాదయాత్ర ఉద్యమానికి మాలేపాటి కుటుంబ సభ్యులిచ్చిన మద్దతు మరువలేనిదన్నారు. మా పాదయాత్ర కష్టకాలంలో ఉన్నప్పుడు ఆదుకుని అండగా నిలిచిన మాలేపాటి సుబ్బానాయుడు సేవలు ఎనలేనివన్నారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం క్రమశిక్షణతో పనిచేయడమే గాక కపటం లేని నాయకుడిగా మాలేపాటి సుబ్బానాయుడు గుర్తింపు పొందారన్నారు. ఆయన అన్న కుమారుడు, యువ నేత మాలేపాటి భానుచందర్ మరణించడం బాధాకరమన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని రాయపాటి శైలజ కోరారు.

## నీట మునిగిన పంటలను మరియు గండిపడిన చెరువులను పరిశీలిస్తున్న భూమా జగత్



**ఆళ్లగడ్డ అక్టోబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ నియోజకవర్గంలో మొంథ తుపాన్ వళ్ళ నీట మునిగిన పంటలను మరియు గండిపడిన చెరువులను అధికారులతో కలిసి ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి పరిశీలించడం జరిగింది. సంబంధిత అధికారులకు పడిపోయిన రైతులకు నష్టపరిహారం అందేలాగా చూడాలని అలాగే, గండిపడిన చెరువులకు ఆనకట్టలు వేయాలని ప్రజలెవరు ఇబ్బందులకు గురికాకుండా చూసుకోవాలని, అధికారులకు ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి తెలిపారు. గ్రామ నాయకులు మరియు మండల అధికారులందరూ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ఏ సమస్య వచ్చినా మా దృష్టికి తెలియజేయాలని ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి తెలిపారు.

## ఎమ్మిగనూరు మార్కెట్ యార్డులో భారీ అగ్ని ప్రమాద



**ఎమ్మిగనూరుఅక్టోబర్ 29(ప్రజా జ్యోతి) :**స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గుర్తుతెలియని దుండగులు ఉదయం 5 గంటల ప్రాంతంలో ఖాళీ సంచులకు పెట్రోల్ పోసి నిప్పు పెట్టడంతో మంటలు భారీ ఎత్తున ఎగసి పడుతున్నాయి. స్థానికులు గుర్తించి వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో వారు ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు.ఈ సంఘటనను డిప్యూటీ డైరెక్టర్ లావణ్య తెలుసుకొని పరిశీలించారు.ఈ ఘటన కు కారకులైన వారిని ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని మార్కెట్ యార్డు ప్రత్యేక కార్యదర్శి కి సూచించారు. ఈ ఘటనలో సుమారు రూ.3 లక్షల వరకూ ప్రైవేట్ బాధితుడు నష్టపోయాడనివారు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# గాజులదిన్నె ప్రాజెక్ట్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





**గోనేగండ్ల అక్టోబర్ 29(ప్రజా జ్యోతి):** ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగండ్ల మండలంలో గాజులదిన్నె ప్రాజెక్ట్ ను జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పరిశీలించారు. బుధవారం ఉదయం గోనేగండ్ల మండలంలోని గాజులదిన్నె ప్రాజెక్ట్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా ప్రాజెక్ట్ వద్ద సాగు నీటి సరఫరా పరిస్థితులు, జలాశయం నీటి నిల్వ స్థాయి, సాగు కాల్వల నిర్వహణ పనులు, మరమ్మత్తులు తదితర అంశాల గురించి ఇరిగేషన్ ఎస్ఈ ని అడిగి తెలుసుకున్నారు.. 4.5 టి ఎం సి సామర్థ్యం ఉన్న వాటిని 5.5 టి ఎం సి సామర్థ్యం పెంచినందుకు గాను బండ్ ఎత్తు, విస్తీర్ణం పెంచుకుంటూ వెళ్ళారని అందుకు సంబంధించిన పనులు, ఇంకా కొన్ని మరమ్మతుల పనులు నిధులు విడుదల కాక ఆగిపోయాయని ఇరిగేషన్ ఎస్ఈ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా సంబంధిత సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఇంచార్జి ఆర్డీఓ అజయ్, ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్ర రెడ్డి, హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ఈ పాండురంగయ్య, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలతో పంట దిగుబడి పెరుగుతుంది









**ఒకటి కంటే ఎక్కువ పంటలను సాగు చేయండిలిజిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**గోనెగండ్ల అక్టోబర్ 29(ప్రజా జ్యోతి ):** నాణ్యమైన విత్తనాలతో పంట దిగుబడి పెరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు.బుధవారం గోనెగండ్ల మండలం కులుమాల గ్రామం లో జాతీయ ఆహార నూనె గింజల పథకం (2025-26) పథకం కింద జిల్లా కలెక్టర్ వేరు శనగ విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఆహార నూనె గింజల పథకం (2025-26) పథకం కింద జిల్లాలో రబీ లో గోనెగండ్ల, ఎమ్మిగనూరు, వెల్దుర్తి, పత్తికొండ, మద్దికెర 5 మండలాల్లో 500 హెక్టార్లకు రూ.85.50 లక్షల విలువగల 750 క్వింటాల్ ల వేరుశనగ కాయలను ఉచితంగా ఇస్తున్నామన్నారు..రైతుకు ఒక హెక్టార్ చొప్పున అందుకు సరిపడా విత్తనాన్ని ఇస్తున్నామన్నారు. ప్రస్తుతం రైతులకు పంపిణీ చేసే వేరుశనగ టి. సి. జి. ఎస్. 1694 విత్తనం చాలా మంచి విత్తనం అన్నారు.. గోనెగండ్ల మండలం లో 100 హెక్టార్ల కు రూ.17.10 లక్షల విలువ గల 150 క్వింటాళ్ల వేరుశనగను ఉచితంగా ఇస్తున్నారన్నారు. విత్తనాలను నల్లారెడ్డి స్వామి రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ (ఎఫ్ పి వో) ద్వారా అందిస్తున్నామన్నారు.వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ పథకం కింద కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి టెక్నికల్ సపోర్టింగ్ ఏజెన్సీ గా వ్యవహరిస్తుందన్నారు.. రైతులకు విత్తనం వేసినప్పటి నుంచి పంట విక్రయించేంత వరకు కేవికే రైతులకు అన్ని రకాలుగా సలహాలు, సూచనలు అందిస్తుందని కలెక్టర్ తెలిపారు.రైతులు ఒకటే పంట వేసి, దాని మీద ఆధార పడకుండా 2, 3 రకాల పంటలు వేయాలని, తద్వారా అదే విధంగా పాడి పశువులను కూడా పెంచుకునట్లయితే లాభం చేకూరుతుందన్నారు. పాడి పశువులను పెంచుకునేందుకు గాను పశు సంవర్థక శాఖ వారితో రుణాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. అదే విధంగా ఆయిల్ పామ్ ప్రోత్సహించడంలో భాగంగా 30 వేల రూపాయల విలువగల 150 మొక్కలను ఉచితంగా అందజేస్తున్నారని, వాటిని కూడా నాటుకొని ఆయిల్ పామ్ పంట సాగు చేసుకున్నట్లైతే మంచి దిగుబడి వస్తుందన్నారు. నల్లారెడ్డి స్వామి రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ కు 8 కోట్ల టర్న్ ఓవర్ తో నిర్వహించడం అభినందించాల్సిన విషయం అన్నారు.. రైతు ఉత్పత్తి దారుల సంఘాలు చాలా ముఖ్యమని, రైతులందరూ రైతు ఉత్పత్తి దారుల సంఘాల్లో మెంబర్లుగా ఉండి ప్రయోజనాలను పొందాలన్నారు.. కలెక్షన్ సెంటర్, కోల్డ్ స్టోరేజ్ యూనిట్, సోలార్ డెవలపింగ్ ప్రాసెసింగ్ యూనిట్ లకు భూమి కావాలని రైతు ఉత్పత్తి దారుల సంఘం కోరడం జరిగిందని, కైరవాడి గ్రామం నుండి కులుమాల వరకు రోడ్డు బాగు చేయించాలని గ్రామస్థులు తన దృష్టికి తీసుకొని రావడం జరిగిందని, సంబంధిత సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గోనెగండ్ల మండలం కులుమాల గ్రామంలో 2 వేల 450 ఎకరాల ఈ క్రాప్ బుకింగ్ చేయడం జరిగిందన్నారు.. ముఖ్యంగా ఈ ప్రాంతంలో పత్తి పంట ఎక్కువగా వేశారని, 1564 ఎకరాలలో వేశారన్నారు.. ఉల్లి 250 ఎకరాలలో, కందులు 200 ఎకరాలలో, వేరు శనగ, మిర్చి, క్లస్టర్ బీన్స్, టమోటో పంటను కూడా వేయడం జరిగిందన్నారు.. జిల్లాలో కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఉల్లి సమస్య ఎదుర్కోవడం జరిగిందని, ఉల్లి సమస్య ఎందుకు వచ్చిందని వివరాలను డీటెయిల్డ్ గా పరిశీలించడం జరిగిందన్నారు. గత సంవత్సరం ఉల్లికి డిమాండ్ బాగా వచ్చి ధర బాగా వచ్చిందని, అందువల్ల ఈ సారి కూడా ఉల్లి పంట ఎక్కువగా సాగు చేశారన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయ సంబంధిత అధికారులు చెప్పినట్లుగా విత్తనాలు ఏ విధంగా వాడాలి, కలుపు మొక్కలు రాకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలి, వేర్లు ఎక్కువగా రావాలంటే ఏమి చేయాలి, తెగలు పట్టకుండా ఏమి చేయాలనే విషయాలను జాగ్రత్తగా శ్రద్ధగా విని వాటిని పాటించాలని కలెక్టర్ రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఇంచార్జి ఆర్డీఓ అజయ్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, కృషి విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ రాఘవేంద్ర , వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్సీపీ పార్టీ ఆధ్వర్యంలో శ్రీపురం గ్రామంలో కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం

మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీపురం గ్రామంలో గుంతకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు శ్రీపురం గ్రామం లో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెవుల మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో కోటి సంతకాల రచ్చబండ కార్యక్రమం అనంతపురం జిల్లా గుత్తి మండలం శ్రీపురం గ్రామంలో కోటి సంతకాలు రచ్చబండ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు గుంతకల్ మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ నైరుతి రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా నైరుతి రెడ్డి, ఎంపీపీ విశాలాక్షి, సుభాష్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చెవుల సునీల యాదవ్, మైనుద్దీన్, మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టామన్నారు. వైసిపి కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ ఆపేందుకు చేయూతనివ్వాలని అన్నారు.కోటి సంతకాల సేకరణ పూర్తి చేసి గవర్నరు సమర్పిస్తామన్నారు ఈ కార్యక్రమాల్లో పట్టణ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, మాజీ పట్టణ కన్వీనర్ హుస్సేన్ పీరా, గోవర్ధన్ రెడ్డి ఎంపీపీ విశాలాక్షి ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య యాదవ్, సుభాష్ రెడ్డి, మైనుద్దీన్, మధుసూదన్ రెడ్డి మరియు గ్రామంలో వైసీపీ సీనియర్ నాయకులు వైసిపి యూత్ లీడర్లు యూత్ మహిళలు గ్రామంలోనే ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు అలాగే మున్సిపల్ కౌన్సిలర్లు వాల్మీకి శివరాం,వరదరాజులు, వైసిపి నాయకులు జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఎంబిబిఎస్ చదవాలనుకున్న విద్యార్థులు కలలు చెడిపేయడానికి పూనుకుందని మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఎంబిబిఎస్ చదివి డాక్టర్ అనుకున్న విద్యార్థుల ఆశయాలపై నీళ్లు చల్లినట్లు అవుతుందని మాజీ మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీ లను నిర్మిస్తే కొనసాగించాలి గాని ప్రైవేటీకరణ చేసి అధికార కూటమి ప్రభుత్వ నాయకులు కాలేజీలు పెట్టుకున్న వారికి ప్రయోజనం చేకూర్చేందుకు ఎస్సీబీసీ మైనారిటీ కులాల విద్యార్థులు ఎంబిబిఎస్ చదవాలనుకుంటున్న విద్యార్థుల కలలను అరిస్తుందని రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం త్వరలోనే దించడానికి ఇలాంటి పాలన నమ్మించి మోసం చేస్తానని చంద్రబాబు గురించి మరల చెప్పాల్సిన అవసరం లేదు ఉచిత బస్సు వల్ల ప్రయోజనం ఏముంది ప్రజలకు పనికొచ్చే కార్యక్రమాలు చేపట్టాలని సంవత్సరాల కాలంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విద్యకి వైద్యానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చి ముందుకు దేశంలోనే మన రాష్ట్రంలో నాడు నేడు ప్రభుత్వ బడులను మార్చేసిన ఘనత మన సీఎం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని మేము కార్యకర్తలారా గర్వంగా చెబుతాం ముద్దు నిద్రలో ఉన్న ప్రభుత్వాన్ని నిద్రలేవడానికి బోటి సంతకాల సేకరణతో ప్రతి ఒక్కరూ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వద్దు. పూర్తిగా గవర్నమెంట్ ఆధీనంలో కొనసాగించాలని





వారు డిమాండ్ చేశారు అదేవిధంగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెవుల సునీల యాదవ్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అవసరమయ్యే విధంగా పరిపాలన ప్రజల వద్దకే తీసుకొచ్చాడని ఆనాడు గాంధీజీ చెప్పిన గ్రామ స్వరాజ్యం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని విద్యార్థులకు విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ విద్యా దీవెన వసతి దీవెన అమ్మ ఒడి పథకాలతో విద్యకు పెద్దపీట వేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని అని చెప్పుకొచ్చారు ఈ కార్యక్రమాల్లో పట్టణ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, మాజీ పట్టణ కన్వీనర్ హుస్సేన్ పీరా, గోవర్ధన్ రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య యాదవ్ మరియు గ్రామంలో వైసీపీ సీనియర్ నాయకులు వైసిపి యూత్ లీడర్లు యూత్ మహిళలు గ్రామంలోనే ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు అలాగే మున్సిపల్ కౌన్సిలర్లు వాల్మీకి శివరాం, వరదరాజులు, రామ్ రంగారెడ్డి మరియు గుత్తి పట్టణ సీనియర్ నాయకులు అందరూ పాల్గొన్నారు

# ఘనంగా ఎమ్మెల్సీ నాగబాబు జన్మదిన వేడుకలు.

**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి..** జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ నాగబాబు జన్మదిన సందర్భంగా పామిడి పట్టణంలో పంచముఖ ఆంజనేయ స్వామి గుడి దగ్గర బుధవారం జనసేన పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు చేసిన తర్వాత కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు అనంతరం జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ మెగాస్టార్ కుటుంబంలో కీలకమైన వ్యక్తి ప్రజారాజ్యంలో పార్టీలో క కష్టపడి పనిచేసే కష్టాన్ని వృధా చేసినామని ఏమాత్రం అదేర్లపడకుండా అభిమానుల కోసం రాష్ట్ర ప్రజల కోసం తన తమ్ముడు జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ స్థాపించినటువంటి జనసేన పార్టీలో నిరంతరం కష్టపడి పని చేస్తూ పార్టీని అన్ని విధాల అందరిలో పార్టీని నిలబెట్టిన నాయకుడు ఎమ్మెల్సీ నాగబాబు కృషి ఎంతగానో ఉన్నది ఇలాంటి నాయకుడు పార్టీ కోసం పనిచేసిన తీరు మరువలేదని నాగబాబు సేవలు కొనియాడారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వడ్డే రాము,జమీర్, ఖాజా, షేక్షావలి, కత్రిమల సుబ్బు, లాయర్ సతీష్,లాలు, ఆటో సిద్ధ,సూర్య,రవి,లక్ష్మణ్, రాజశేఖర్ సూర్య,రాజు, రామంజి, నాగరాజు ,చిన్న అశోక్ ,మాబు ,లక్ష్మణ్, సన్నా, ఉదయ్, అనిల్, తిరుమల, రామంజి, మహేంద్ర,, లాలు ,హుసేని,జనసేన పార్టీ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## తుపాన్ బాధితులకు నిత్యవసర సరుకులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే గంగుల నాని



**ఆళ్లగడ్డ అక్టోబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ పట్టణం, 9వ వార్డు పరిధిలోని గాయత్రీ నగర్ లో గత మూడు రోజుల నుండి కురుస్తున్న మెంత తుఫాన్ వల్ల వర్షపు నీరు ఇళ్లలోకి వచ్చి అక్కడ ఉన్నటువంటి ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురి కావడం జరిగినది. విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్ర రెడ్డి వర్షపు నీరు వచ్చిన ప్రదేశానికి వెళ్లి అక్కడి ప్రజలతో మాట్లాడి నిత్యవసర సరుకులు పంపిణీ చేసి మున్సిపల్ కమిషనర్ అధికారితో ఫోన్లో మాట్లాడి ఈ తుఫాన్ వల్ల నష్టపోయిన బాధిత కుటుంబాలను వెంటనే ఆదుకోవాలని వారికి తగిన న్యాయం చేయాలని కోరడం జరిగినది.

## అక్రమ బెల్ట్ షాపుల్లో దాడులు.

**ఎక్సైజ్ సీఐ రమేష్ రెడ్డి**



**నందవరం అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి ):** మండల పరిధిలోని కనకవీడు గ్రామంలో ఎమ్మిగనూరు ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, సిబ్బంది చేపట్టిన దాడులలో బోయ హుస్సేని వద్ద నుండి 53 (180 క్వార్టర్ బాటిల్స్ (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మద్యం) స్వాధీన పరచుకొని . 124/2025 లో కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ రమేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి రూ33 వేల నగదు ఆర్థిక సహాయం నిత్యవసర సరుకులు అందజేత.



**రుద్రవరం అక్టోబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్** తమతోపాటి చదువుకొని అనారోగ్యంతో మృతి చెందిన తన తోటి స్నేహితుని కుటుంబాన్ని ఆదుకోవడానికి తోటి స్నేహితులు ముందుకు వచ్చారు. మండల కేంద్రం రుద్రవరం ఎస్సీ కాలనీ చెందిన కె.పి.ఆర్.ఎస్ చంద్రశేఖర రావు ( చిట్టి) గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఇది తెలుసుకున్న రుద్రవరంలోని కన్యకా పరమేశ్వరి ఉన్నత పాఠశాలలో1983 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న తోటి విద్యార్థులు అతని కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకు వచ్చిరూ33 వేల నగదు నిత్యావసర సరుకులను మిత్రుని భార్య చంద్రకళకు అందజేశారు. 1983 బ్యాచ్ తరపున అందజేసిన మిత్రులు బాల గుర్రప్ప, ఆనందబాబు, బండారు బాలరాజు, టి ఏ నరసింహారావు, ఎస్ సుబ్బరాయుడు, హుస్సేన్ సా , ఎల్లా లు కలిసి మిత్రుని ఇంటి దగ్గరకు వెళ్లి నగదు సరుకులు అందజేశారు. తోటి స్నేహితుడు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఆదుకోవడానికి స్నేహితులు ముందుకు రావాలన్నారు.

## స్థల దాతలు ఎవరైనా ముందుకొస్తే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం.



**శిరివెళ్ల అక్టోబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్** వైద్యాధికారి ముఖేష్ కుమార్. మండల కేంద్రంలోని స్థానిక మూడవ సచివాలయం పరిధిలో హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ కొరకు 15 ఫైనాన్స్ బడ్జెట్ లో నిధులు మంజూరు చేస్తారని వైద్యాధికారి ముఖేష్ కుమార్ తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ 9-10,-11-,12-,13- వార్డుల పరిధిలో ఐదు సెంట్ల స్థలము ఆసుపత్రి నిర్మాణము కొరకు ఇవ్వగల స్థల దాతలు ముందుకు వస్తే ఆస్పత్రి నిర్మాణము చేపట్టడం జరుగుతుందని అన్నారు . దాతలు ఎవరైనా ముందుకు వస్తే ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ను ఏర్పాటు చేస్తామని వైద్యాధికారి ముఖేష్ కుమార్ తెలిపారు.

## వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోండి

**......ఏపీ రైతు సంఘం.**



**రుద్రవరం అక్టోబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్** రుద్రవరం మండలంలో అధిక వర్షాల వల్ల వరి, మొక్కజొన్న పంటలు నష్టపోయి న రైతులకు ఎకరాకు 40000 నష్ట పరిహారంచెల్లించి, రైతుల్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల అధ్యక్షుడు టీ . గురెడ్డి, రైతులు గురుమూర్తి ,ఇట్టే పుల్లయ్య, ఫకీరయ్య, ప్రసాద్, సురేంద్ర, సుబ్బారెడ్డి కోరారు. బుధవారం రుద్రవరం సమీపంలో అధిక వర్షాల వల్ల పడిపోయిన వరి పంటను పరిశీలించారు. అనంతరం గురెడ్డి మాట్లాడుతూ మండలంలో సుమారు 1250 ఎకరాల్లో మొక్కజొన్న పంట చేతికి వచ్చే దిశలో అధిక వర్షాల వల్ల నేలకొరిగి, నీళ్లలో కంకులు తడిసిపోయి మొలకలు వచ్చాయని, అదేవిధంగా కళ్ళల్లో ఆరబోసుకున్న మొక్కజొన్నలు కూడా టార్పాలిన్ పట్టల కింద వేడెక్కి, రంగు మారిపోయి, మొలకెత్తినాయని, అలాగే కోత దశకు వచ్చిన వరి పూర్తిగా నేల వాడటం వల్ల అద్ద దిగుబడి పూర్తిగా తగ్గిపోయే పరిస్థితి ఉన్నది. అందువల్ల మండల వ్యాప్తంగా వివిధ రకాల పంటలు వేసిన రైతులందరూ తీవ్రంగా నష్టపోతున్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వర్షాల వల్ల పంట నష్టం జరిగినా ప్రతి రైతుకు ఎకరాకు నష్టపరిహారంగా ఇవ్వాలని, పంటల బీమాను అమలు చేయాలని, అరకొర ఉన్న పంటను అమ్ముకోవడానికి ప్రభుత్వ కొనుగోలు కేంద్రం వెంటనే ఏర్పాటు చేసి, మద్దతు ధరలకు రైతుల వద్ద ఉన్న మొత్తం పంటను వెంటనే కొనుగోలు చేయాలని తద్వారా రైతాంగాన్ని ఆదుకోవాలనివారు డిమాండ్ చేశారు.

# మొంథా తుఫాన్ ప్రభావం తో తక్షణ చర్యలు చేపట్టిన అధికారులు





- అకాల వర్షాలకు పొంగిపొర్లిన రెల్లిగడ్డ
- లైదాం బ్రిడ్జి పై నుండి ఉధృతంగా రెల్లిగడ్డ వరదనీరు
- 62 గ్రామాల మధ్య నిలిచిపోయిన రాకపోకలు
- పహారా ఏర్పాటు చేసిన స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ
- ట్రాక్టర్లు , బారిగెట్లు ఏర్పాటు చేసి రాకపోకలు నిలుపుదల
- లైదాం, కృష్ణాపురం గ్రామాలలో నీట మునిగిన పంట పొలాలు
- ఈదురు గాలులకు పొందూరు లో చెట్లు పడటంతో తెగిపడిన విద్యుత్ వైర్లు
- సహాయక చర్యలు చేపట్టిన విద్యుత్ శాఖ అధికారులు





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ ప్రభావంతో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు కారణంగా పొందూరు మండలంలో అధికారులు విస్తృతంగా తక్షణ చర్యలు చేపట్టారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు లైదాం బ్రిడ్జి వద్ద రెల్లిగడ్డ వరదనీరు ఉధృతంగా ప్రవహించింది. దీంతో పొందూరు , సంతకవిటి మండలాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రెలిగడ్డ పొంగి పొర్లడం తో సుమారు 62 గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో స్థానిక ఎస్.ఐ సత్యన్నారాయణ తన సిబ్బందితో ఆ ప్రాంగణం వద్ద పహారా కాచారు. ట్రాక్టర్లు , బారిగెట్లు ఏర్పాటు చేసి రాకపోకలను నిలుపుదల చేశారు. రెల్లిగడ్డ ఉద్రికథతో లైధాం గ్రామంలో పంట పొలాలు నీటి మునిగాయి. వీటితో పాటుగా అకాల వర్షాలకు చుట్టుప్రక్కల వాగులు నిండటంతో కృష్ణాపురం( గారపేట ) గ్రామంలో పంట పొలాలు నీటమునిగాయి. తుఫాను ప్రభావంతో వీచిన బలమైన గాలులకు వరిపంట నేలకొరిగింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని పంట నష్టపరిహారం కల్పించాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గాలుల తీవ్రతకు మండలంలో 23 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. జోగన్న పేటలో ప్రధాన విద్యుత్ వైర్లు తెగిపడటంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.పొందూరు మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి వెళ్ళే మార్గమధ్యం లో చెట్టు నెలరాలి విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. దీంతో మండల విద్యుత్ శాఖ ఏ.ఈ సుధీర్ తన సిబ్బందితో సహాయక చర్యలు చేపట్టారు. తెగిపడిన విద్యుత్ వైర్లను తొలగించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. మండలం తోలాపి జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉన్న సుబ్బయ్య చెరువు నుండి నీరు బయటకు రావడంతో పాఠశాల ఆవరణం చెరువులా తయారైంది. మండల కేంద్రంలో పొందూరు నుండి కాలనీకి వెళ్ళే దారిలో గెడ్డ ఉధృతంగా ప్రవహించడంతో కాలనీవాసులు పొందూరు రావడానికి ఇబ్బందులు పడ్డారు. తోలాపి లో ఎస్సీ కాలనీలో బారీగా వరదనీరు నిలిచిపోవడంతో నడిచేందుకు కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీటితో పాటు మండల కేంద్రంలో చర్చి దగ్గర దాలిబోతు చెరువు మార్గం బాగు చేయి చెరువు నుండి నీరు బయటకు వెళ్లేలా పంచాయతీ ఈ.ఓ మోహన్ బాబు జేసీబీ సహాయంతో శుభ్రం చేయించారు.వర్షపునీరు అధికంగా చేరడంతో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణం వద్ద ఉన్న స్లాబ్ క్లవర్ట్ పై పలకలు మార్చారు.

# తుఫాన్ బాధితులకు పక్కా గృహాలు కట్టించాలి.





**పోదూరు, అక్టోబర్29,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**వరదలకు, తుఫాన్ లకు వచ్చే పునరావాస బాధిత కుటుంబాలను గుర్తించి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పోదూరు మండలం సిద్ధాంతం గ్రామం జడ్పీ హైస్కూల్లో ఉన్న పునరావాస బాధితులను బుధవారం సిపిఎం పార్టీ సభ్యులు కలిసి పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు బిస్కెట్ ప్యాకెట్లు, రస్కు ప్యాకెట్లు, వేరుశనగ ఉండలు, 103 మందికి సిద్ధాంతం గ్రామ శాఖ పంపిణీ చేశారు . ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ పునరావాస బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయంతో పాటు, రేషన్, రెండు జతల బట్టలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నక్కవారిపాలెం, చెరువు పేట, బ్యాంక్ కెనాల్ వెంబడి చెట్లు కింద నివాసం ఉంటున్న నిరుపేదలకు పక్కా గృహాలు నిర్మించి ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతపల్లి గని రాజు(చంటి),ఉప సర్పంచ్ దాసిరెడ్డి రాజు, పంచాయతీ కార్యదర్శి వై కిషోర్ బాబు,కడలి సత్యనారాయణ, వెన్నపు వెంకటేశ్వరరావు, తానేటి మదన్, ఆకుల బొర్రయ్య, అంజూరి శ్రీను, సిపిఎం నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు, ఎస్కే పాదుషా, కప్పల రత్నరాజు, మాకా బాబులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదు ఎమ్మెల్యే ముప్పిడి



. పునరావాస కేంద్రంలో అస్వస్థతకు గురైన వృద్ధ మహిళకు సపర్యలు చేసిన ఎమ్మెల్యే





**తాళ్లపూడి, అక్టోబర్29, ప్రజాజ్యోతి న్యూస్** మొంథా తుఫాన్ కారణంగా ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్న కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి. వెంకటేశ్వరరావు అన్నదేవరపేట గ్రామంలో పాక్షికంగా దెబ్బతిన్న వంతెనను మరియు కూలిన ఇంటిని పరిశీలించారు. మండలంలో పలు గ్రామాల్లో తుఫాను కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను సందర్శించి పంట నష్ట తీవ్రతను అంచనా వేసి నివేదికను సిద్ధం చేయాలని మండల వ్యవసాయ అధికారికి ఆదేశాలు జారీ చేశారు. ప్రక్కిలంక గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని పర్యవేక్షించి శిబిరంలో ఉన్న సౌకర్యాలు గురించి ప్రజలను అడిగి తెలుసుకుని భోజనాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ఉన్న సమయంలోనే వృద్ధ మహిళ అస్వస్థతకు గురి కావడంతో ఎమ్మెల్యే స్వయంగా సపర్యలు చేసి వైద్యులతో ప్రాథమిక చికిత్స చేయించారు. అనంతరం మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ కారణంగా పలు ప్రాంతాలలో చెట్లు, ఇళ్లు కూలిపోవడం, అలాగే పంట పొలాలు నేలకొరవడం జరిగిందన్నారు. ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి సచివాలయ సిబ్బందితో అధికారులు మమేకమై ఎప్పటికప్పుడు నాకు సమాచారం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. పెద్దేవం గ్రామంలో తుఫాన్ కారణంగా చలికి ఒక వృద్ధుడు చనిపోయాడని, అటువంటి ఘటన పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ముఖ్యంగా తాగునీరు కలుషితం కాకుండా ట్యాంకుల శు భ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు .పలు గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందన్నారు డ్రైనేజీలు శుభ్రత లేదని అలాగే చెత్త కూడా పేరుకు పోయిందని, పారిశుద్ధ్యం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే పంచాయతీ అధికారులపై చర్యలు తప్పవని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ కూడా పరిశుభ్రతగా లేదని, మున్సిపాలిటీలే శుభ్రంగా ఉన్నాయని గ్రామాలలోనే అపరిశు భ్రత తాండవం చేస్తుందని అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే హెచ్చరికతో ఇక నుండి అయినా అధికారులు గ్రామాల్లో పారిశుద్ధ్యం పై దృష్టి సారిస్తారో లేదో వేచి చూడాలి

## భారీ వర్షాల వల్ల భారీగా నష్టపోయిన రైతులు

**– ప్రొద్దుటూరు ఎమ్మెల్యే**



**అక్టోబర్ 29 డాక్టర్ ప్రతాప్ ప్రజాజ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి బుధవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని పార్టీ క్యాంప్ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మెంథా తుపాను కారణంగా ప్రొద్దుటూరు నియోజకవర్గ రైతులు పూర్తిగా నష్టపోయారన్నారు. రైతులు పొలాలలో సత్తువ ఎత్తి విత్తనం కోసం ఎదురు చూస్తున్న తరుణంలో ఈ మెంథా తుపాను ధాటికి తీవ్ర నష్టం వాటిల్లిందని వాపోయారు. చాలా ప్రాంతాల్లో ప్రత్తి, కంది, మినుము, వరి పంటలు నీట ముగియానని స్పష్టం చేశారు. మరో 10,15 రోజుల పాటు రైతులు పొలాల్లోకి దిగే అవకాశమే లేదని తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి రైతులను ఆర్థికంగా ఆదుకొని వారి రెండో పంట వేసేందుకు మనోధైర్యం నింపాలన్నారు. తుఫాను నేపథ్యంలో విద్యుత్ ప్రమాదాలకు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలని వివరించారు. చౌడూరు లో విద్యుత్ ఘాతానికి మహిళ మృతి చెందడం కలచివేసిందన్నారు. వర్షానికి దెబ్బతిన్న రోడ్ల పునరుద్దరణ కూడా ప్రభుత్వం త్వరితగతిన చేపట్టాలన్నారు. రైతులకు సహాయం చేయాలని కలెక్టర్, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులకు లేఖ రాయనున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ కౌన్సిలర్ వెంకట కొండయ్య, టిడిపి నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు, ఆవుల రాజేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద లంక ఇందిరమ్మకు ఆర్థిక సహాయం అందజేసిన రాహుల్ సామాజిక సేవాసంస్థ అధ్యక్షులు జోగాడ.



**పోదూరు, అక్టోబర్ 29,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**అనారోగ్య రీత్యా బాధపడుతున్న ఒంటరి మహిళకు వైద్యం నిమిత్తం హేల్పింగ్ హేండ్స్ ఎన్ ఆర్ ఐ ఫౌండేషన్ కువైట్ గ్రూప్ సభ్యులైన రూప సహకారంతో పాలకొల్లు నియోజకవర్గం పోదూరు మండలం పెనుమదం గ్రామ చివారు లంక వరపు పేటలో అనారోగ్యంతో బాధపడుతున్న నిరు పేదైన ఒంటరి మహిళ లంక ఇందిరమ్మ కు వైద్య ఖర్చులు నిమిత్తం రూ.7000 ఆర్థిక సహకారాన్ని బుధవారం రాహుల్ సామాజిక సేవా సంస్థ అద్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు చేతులు మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో లంక మీరయ్య, చుట్టుగుల్ల సురేష్ బాబు, అబోతుల జాన్ బాబు, లంక జాన్ తదితరులు పాల్గొన్నారు.

## కిర్లంపూడి- రాజుపాలెం రోడ్డులో నేలకొరిగిన చెట్లను తొలగించడంలో పోలీసుల చొరవ



**కాకినాడ జిల్లా కీర్లంపూడిప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** మొంథా తుఫాన్ ప్రభావం వల్ల వీచిన గాలులకు బుధవారం ఉదయం కిర్లంపూడి నుండి రాజుపాలెం వెళ్లే దారి మధ్యలో భారీ వృక్షాలు కుప్ప కూలింది.అదే సమయంలో జగపతినగరం నుండి ప్రతిపాడు వెళ్లే రహదారిలో విద్యుత్ వైర్లపై తాటి చెట్టు పడిపోయింది.దీంతో ఆయా మార్గాలలో భారీగా రాకపోకలు స్తంభించిపోయాయి.విషయం తెలుసుకున్న జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్,ట్రైనీ ఎస్సై ఎం రాజా,పలువురు సిబ్బంది స్వయంగా చెట్లను తొలగించే కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారు.దీంతో ట్రాఫిక్ సమస్యకు మార్గం సుమగం అవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.మొంథా తుఫానుకు కూలిన భారీ వృక్షాలను తొలగించేందుకు పోలీసులు చూపించిన చొరవకు పలువురు ప్రజలు అభినందించారు.

## గ్రామంలోనీ ప్రధాన వీధిలలో రోడ్డు,వీధి విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి..




**ఆళ్లగడ్డ అక్టోబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ మండలం పెద్ద కందుకూరు మెట్ట గ్రామం నందు వీధులలో చాలా రోజుల నుండి వీధిరోడ్డు లేవు వర్షాకాలంలో అయితే చెరువులా మారి ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అదేవిధంగా వీధి విద్యుత్ స్తంభాలు మరియు లైట్లు లేవు. ఫారెస్ట్ లో ఉన్నామా లేకుంటే పల్లెలు ఉండమా అన్నట్టు అనిపిస్తుంది. ముందే వర్షాకాలం దాని కారణంగా రాత్రివేళలో చీకటిగా ఉండి పాదచారులు,మహిళలు, ముఖ్యంగా చిన్న పిల్లలకు భయమేస్తుంది. కావున తమ బాధలు స్వీకరించి ఈ వీధిలు అభివృద్ధి పరిచి వెంటనే చర్యలు తీసుకొని ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరిం చగలరని మేము ఎస్ డి పి ఐ (సోషియల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా) వారు తెలియ జేయడం జరిగింది.

## మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ జరగకుండా కఠిన చర్యలు చేపట్టాలి

**–రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచాలి**

**–జమ్మలమడుగు సబ్ డివిజన్ పోలీస్ అధికారుల సమీక్షలో జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ దిశానిర్దేశం.**



**అక్టోబర్ 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ , కడప జిల్లా ప్రతినిధి** జమ్మలమడుగు సబ్ డివిజన్ పరిధిలో మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ తదితర అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం జమ్మలమడుగు అర్బన్ పోలీస్ స్టేషన్ లో సబ్ డివిజన్ లోని సి.ఐ లు, ఎస్.ఐ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ తీవ్రమైన కేసుల గురించి ఆరా తీశారు. సబ్ డివిజన్ పరిధిలోని జాతీయ రహదారిపై పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచాలని, రాత్రి పూట నేరాలు జరగకుండా గస్తీ పెంచాలని సూచించారు.పోలీస్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. వీక్లీ స్టాఫ్ మీటింగ్ నిర్వహించాలన్నారు. సమస్యలేమైనా ఉన్నాయా..అని అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. డాకుమెంట్లను డిజిటల్ రూపంలో భద్రపచాలన్నారు. విలేజ్ విజిట్ లను పెంచాలని, విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తో వారానికోసారి సమావేశం నిర్వహించాలన్నారు. సమావేశంలో జమ్మలమడుగు డి.ఎస్.పి కె.వెంకటేశ్వర రావు, సబ్ డివిజన్ లోని సి.ఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# రుద్రవరం మండలంలో భారీ వర్షం.



**రుద్రవరం అక్టోబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్** పొంగి ప్రవహించిన వాగులు వంకలు. నిలిచిన రాకపోకలు. దెబ్బతిన్న వరి మొక్కజొన్న, జొన్న పంటలు తుపాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి ప్రవహించాయి. దీంతో గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వరి మొక్కజొన్న, జొన్న పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయి. మండలంలో దాదాపు 10 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కావడంతో వాగులు వంకలు పొంగి ప్రవహించాయి. పంట పొలాలలో నీరు నిలిచి పంటలు దెబ్బతిన్నాయి. పేరూరు, చిలకలూరు, ఎర్రగుడిదిన్నె గ్రామాల సమీపంలో వక్కిలేరు వాగు ఉధృతంగా పొంగి ప్రవహించడంతో పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే సిరివెళ్ల రుద్రవరం గ్రామాల మధ్య వాగులు పొంగి ప్రవహించడంతో నంద్యాల రుద్రవరం కు పూర్తిగా రాకపోకలు నిలిచాయి. భారీ వర్షాల కారణంగా ఆలమూరు గ్రామ సమీపంలో వాగు పొంగి ప్రవహిస్తూ ఉండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో ఎంపీడీవో భాగ్యలక్ష్మి ఆదేశాల మేరకు కార్యదర్శి పాములేటి ట్రాక్టర్ సహాయంతో ప్రయాణికులను వాగును దాటించారు. అలాగే ముత్తలూరు చిలకలూరు తదితర గ్రామాలలో మట్టి మిద్దెలు దెబ్బతినడంతో అందులో నివసిస్తున్న వారిని పునరావస కేంద్రాలకు తరలించినట్లు తాసిల్దార్ ధోని ఆల్ఫ్రెడ్ తెలిపారు. గ్రామాలలో త్రాగునీరు పారిశుద్ధ్యం లోపించకుండా ఎప్పటికప్పుడు పనులు చేపట్టాలని ఎంపీడీవో భాగ్యలక్ష్మి కార్యదర్శులను ఆదేశించారు. చిలకలూరు గ్రామంలో మట్టిమిద్దే లో నివసించే వారిని స్థానిక ప్రాథమిక పాఠశాలలో పునరావసం కల్పించారు. వీరికి భోజన వసతులను టిడిపి నాయకుడు ముళ్ళ రజాక్ కల్పించారు. చిలకలూరు పేరూరు గ్రామ సమీపాలలో గత 10 రోజుల క్రితం సాగుచేసిన జొన్న వర్షపు నీరు చేరి జొన్న పూర్తిగా దెబ్బతినింది. ఉదృతంగా ప్రవహిస్తున్న వాగుల దగ్గర ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేసి అక్కడ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎస్సై మహమ్మద్ రఫీ వాగు వంకల ఉధృతిని గమనిస్తూ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తూ తమ సిబ్బందితో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సహాయక చర్యలు చేపట్టారు.

# క్యాషినో అంటే క్యాస్ తీసుకొని రా.. ఉత్త చేతులతో పో..

**బిగోవాలో 352 మంది 10 కోట్లు డబ్బులు**
**మోసపోయిన వారికి న్యాయం చేయాలి**
**బిఎస్పీ ఉక్కు పాదం మోపాలి**
**బి మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డి**

**అక్టోబర్ 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** క్యాసినో అంటే క్యాష్ తీసుకొని లోపలికి రా.. నో అంటే ఉత్త చేతులతో బయటికి పో ..అనే అర్థమని ప్రొద్దుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ చాంబర్లో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రొద్దుటూరు నియోజవర్గం నుంచి టిడిపి నాయకులు 23 ,24 ,25 వ తేదీలలో ప్రొద్దుటూరు నుంచి గోవాకు క్యాసినో జూదం ఆడిపించేందుకు 352 మందిని తీసుకెళ్లారన్నారు. పక్క ప్రణాళికతో గోవా తీసుకెళ్లి మోసపూరిత ఆట ఆడిపించి10 కోట్లు దండుకొని వారికి ఖాళీ చేతులతో పంపించారన్నారు. మోసపోయిన వారు తమ వద్ద వచ్చి బాధపడ్డారని ఆధారాలతో కూడిన రికార్డింగ్ లు తమ వద్ద ఉన్నాయని వివరించారు. మోసపోయిన వారి గురించి ప్రజలకు, పోలీసులకు చెప్పాల్సిన బాధ్యత ఉందని అందుకే ఈ ప్రెస్ మీట్ ఏర్పాటు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రొద్దుటూరు నుంచి గుంపులు గుంపులుగా జనాలని గోవా కు తీసుకెళ్లి క్యాసినో ,గ్యాంబ్లింగ్ జరిపిస్తున్నారని ఇది ఎవరి ప్రోద్బలంతో , అండ దండలు చూసుకొని చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. బస్సుల్లో ప్రొద్దుటూరు నుంచి బెంగళూరు, ఫ్లైట్ లలో కడప నుంచి హైదరాబాద్, హైదరాబాద్ నుంచి గోవాకు తీసుకెళ్లిన చరిత్ర మొదటగా వీళ్లదే అన్నారు. నల్లబోతుల నాగరాజు, బస్సు మురళి మరి కొంతమంది గోవాకు తీసుకపోవడంలో ముఖ్యపాత్ర ఉందన్నారు. గోవాలో దిగాక 7 లాడ్జిలు వారికి బుక్ చేశారని ఒక్కో దాంట్లో పదిమంది అమ్మాయిలు పెట్టారన్నారు. కొంతమందికి క్యాసినో పైన మరి కొంతమందికి 7 కి.మీ దూరంగా రూమ్ ఏర్పాటు చేశారన్నారు. క్యాషినో స్టార్ట్ చేశాక



డెక్కులలో కార్డులు పెట్టి ప్రతి కార్డు కనపడే విధంగా సి సి టీవీ లో ఫుటేజ్ ని ఆ నిర్వాహకులు స్కాన్ చేస్తున్నారని వాటితో మోసం చేసి ఏ ఒక్కరు గెలవకుండా డబ్బులు దోచుకున్నారన్నారు. ఇప్పటికైనా ఎస్పి ఈ క్యాసినోపై ఉక్కుపాదం మోపకుంటే 15 రోజులు ఒకసారి విచ్చలవిడిగా ఈ గ్యాంగులు గోవా తీసుకెళ్తారన్నారు. ఈ గ్యాంగ్ 5వ సారి గోవా తీసుకువెళ్లిందని వివరించారు. మోసపోయిన వారికి న్యాయం చేయాలని వారి డబ్బు తిరిగి ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

# నియోజవర్గ పరిధిలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత

**జి.కొండూరు:(అక్టోబర్ 29 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ బుధవారం నియోజవర్గ పరిధిలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ తరణంలోనే...కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎస్టీ కాలనీ, వివిధ ప్రాంతాల్లో ఎమ్మెల్యే వసంత పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ....ప్రకృతి విపత్తు మొంథా తుఫానును సమిష్టి కృషితో సమర్థవంతంగా ఎదుర్కొన్నామని, దీని ప్రభావంతో నేడు బుధవారం కూడా భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలందరూ తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అలాగే డ్రైనేజి నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని మునిసిపాలిటీ సిబ్బందికి సూచించారు. శాంతినగర్ శివార్లలో బుడమేరు డైవర్షన్ ఛానెల్ ను పరిశీలించారు.ప్రభుత్వ యంత్రాంగం అంతా సమిష్టిగా పని చేసి ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం లేకుండా కృషి చేసిందన్నారు.అలాగే తాజాగా కురుస్తున్న భారీవర్షాలు, ఈదురుగాలుల నేపథ్యంలో అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బంది పూర్తి సమన్వయం, అంకిత భావంతో పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ దళాలు అప్రమత్తంగా ఉండాలన్నారు.గత వరదలను దృష్టిలో ఉంచుకుని వెలగలేరు హెడ్ రెగ్యులేటర్, బుడమేరు డైవర్షన్ ఛానల్ పై నిరంతరం నిఘా ఉంచామన్నారు. బుడమేరు నీటి ప్రవాహానికి అడ్డంకి లేకుండా చర్యలు చేపట్టామన్నారు. బీడీసీ ద్వారా వరదనీరు కృష్ణానదికి వెళ్తోందన్నారు. ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేవన్నారు.అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల ప్రకారం ప్రతి గ్రామం, మండలం, పట్టణంలో ప్రత్యేక ప్రతిస్పందన బృందాలను (రెస్పాన్స్ టీమ్స్) ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే వసంత తెలిపారు.వారంతా క్షేత్రస్థాయిలో పర్యటించి, తుపాను ముప్పు ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారన్నారు.అలాగే మైకులలో అనౌన్స్ మెంట్ ద్వారా ప్రజలకు తుపాను ప్రమాద తీవ్రతను తెలియజేసినట్లు పేర్కొన్నారు. వృద్ధులు, గర్భిణులు, అనారోగ్యంగా ఉన్న వారిని వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించినట్లు పేర్కొన్నారు.వైద్య, ఆరోగ్యశాఖ ద్వారా పునరావాస కేంద్రాల్లో 24 గంటలూ సిబ్బందిని ఉంచి, తగిన మందులు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. మైలవరం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో వీరికి నాణ్యమైన ఆహారం, తాగునీరు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే వసంత తెలిపారు.వాగులు, వంకలు పొంగినప్పుడు ప్రమాదాలు సంభవించకుండా ముందస్తుగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. చెరువులు, కాల్వగట్లు గండ్లు పడితే వెంటనే మరమ్మతులు చేపట్టనున్నట్లు తెలిపారు.అలాగే రహదారులు కోతకు గురైనా, చెట్లు విరిగిపడినా వెంటనే సరిదిద్దేందుకు అవసరమైన ట్రాక్టర్లు, జేసీబీలు, యంత్రాలను ముందే సమకూర్చుకుని సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.భారీ, అతి భారీ వర్షాలకు పంట నష్టం లేకుండా, పశుసంపద నష్టం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పైర్లు ముంపునకు గురికాకుండా కాల్వలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.అలాగే గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పంచాయతీరాజ్, రహదారులు–భవనాలు, విద్యుత్తు శాఖలు నిరంతరం పరిస్థితుల్ని గమనిస్తూ తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే వసంత తెలిపారు.ఈ తరణంలోనే మైలవరంలో ప్రధాన సెంటర్లో వరదనీరు నిల్వ లేకుండా చేపట్టిన డ్రైనేజీ పూడికతీత పనులు పరిశీలించారు. వరద నీరు ఎగువ నుండి వచ్చే అవకాశాలున్న చోట యుద్ధప్రాతిపదికన డ్రైనేజీ క్లియరెన్స్ కు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆదేశించారు. తుఫాన్ ప్రభావంతో రహదారులపై వర్షపు నీరు చేరడంతో తీసుకోవాల్సిన ప్రత్యామ్నాయ చర్యలపై అధికారులతో చర్చించారు. అలాగే మైలవరం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ ఆశ్రయం పొందుతున్న వారిని పలుకరించారు. అక్కడ వారికి కల్పించిన సౌకర్యాలు పరిశీలించారు. వర్షం తగ్గేవరకూ, తుఫాను ముప్పు పూర్తిగా తొలగిపోయే వరకూ పునరావాస కేంద్రాలలోనే ఉండాలని ఎమ్మెల్యే వసంత వారికి సూచించారు. అనంతరం మొంథా తుఫాను నేపథ్యంలో భారీగా వరదనీరు చేరి జి.కొండూరు మండలం వెంకటాపురం గ్రామంలోని ఎర్రచెరువుకు పడిన గండిని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ బుధవారం పరిశీలించారు. గతంలో పడిన గండికి తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టగా, మళ్ళీ తాజాగా ఎర్రచెర్వు నుంచి వరద నీరు లీకై గండి ఏర్పడి ప్రవహిస్తూ దిగువన ఉన్న వెల్లటూరు చెరువుకు చేరుతుందని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదుకు రైతులు తెలిపారు. దీన్ని పరిశీలించిన



అనంతరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ దీనికి పడిన గండిని శాశ్వత ప్రాతిపదికన పూడ్చివేసి మరమ్మతులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ ఉండాలని జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు.అలాగే తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీపీ, మైలవరం ఏ.ఎం.సి మాజీ చైర్మన్ వుయ్యూరు వెంకట నరసింహారావును ఎమ్మెల్యే వసంత పరామర్శించారు. ఆయన కంటికి సంబంధించిన శస్త్రచికిత్సను ఇటీవల చేయించుకుని, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. బుధవారం జి.కొండూరులో వారి నివాసానికి విచ్చేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆయన ఆరోగ్యం గురించి స్వయంగా తెలుసుకున్నారు.అలాగే మైలవరం ప్రముఖులు, లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ సెక్రటరీ గోగులమూడి సత్యనారాయణరెడ్డి ఈ నెల 26న ఆదివారం మృతి చెందడంతో..విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ మైలవరం పట్టణంలోని వారి నివాసానికి విచ్చేశారు. దివంగత గోగులమూడి సత్యనారాయణ రెడ్డి పార్థీవదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు, స్థానికులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల బాధితులకు చేయూత

**అక్టోబర్ 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** కడప జిల్లా,బద్వేల్ నియోజకవర్గంలోని శ్రీ అవధూత కాశి నాయన మండల పరిధిలోగల సావిశెట్టిపల్లె మాలవాడలో సుమారు 40 కుటుంబాలు 30 సంవత్సరాల క్రితం నిర్మించబడిన మట్టిమిద్దెలలో నివాసం ఉంటున్నారు. అయితే మ్నొంథా తుఫాన్ ప్రభావంతో నాలుగు రోజులపాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు ఇళ్లలోనికి నీరు చేరి ప్రజలు ఇబ్బంది పడుతుండడంతో ప్రభుత్వ అధికారులు ప్రత్యామ్నాయంగా పునరావాస కేంద్రాలకు తరలించారని మాల మహానాడు కాశి నాయన మండల అధ్యక్షులు మోటపోతుల యవాను ద్వారా



సమాచారాన్ని అందుకున్న మాల మహానాడు కడప జిల్లా అధ్యక్షులు జేష్టాది భాస్కర్, బద్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు జక్కుల కిరణ్ (జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య ,జాతీయ మహిళా అధ్యక్షురాలు మంచా నాగమల్లేశ్వరి గారి ఆదేశాల మేరకు) గ్రామంలోని వరద బాధిత కుటుంబాలను పరామర్శించి దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవహరిస్తున్నారని బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే కుటుంబానికి 10,000 ఆర్థిక సాయం చేసి పక్కా గృహాలు కల్పించి,ప్రతి కుటుంబానికి వ్యవసాయ భూమి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బేరి అహరోణ్ ,మండల అధ్యక్షులు మోటపోతుల యవాను, మోటపోతుల విజయరాజు, వరకుమార్, రవి ,జార్జి,రాజు సల్మానాజు,అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకుంటుంది


- తుఫాన్ కారణంగా జరిగిన పంట నష్టాన్ని త్వరగతిన అంచనా వేయాలి
- సంబంధింత వ్యవసాయ అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే కూన
- పూర్తిగా నష్టపోయిన రైతులకు తగిన నష్టపరిహారం కల్పిస్తాం
- వరి ధాన్యం తేమగా ఉన్న రంగు మారిన ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది
- తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే ,రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్



**బూర్జ, ప్రజా జ్యోతి న్యూస్ :** తుఫాన్ ప్రభావం కారణంగా పలు గ్రామాల్లో పంటలు దెబ్బతిన్న నేపథ్యంలో, ఆముదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే , రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ బూర్జ మండలంలో పలు గ్రామాల్లో తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. పంట పొలాలను పరిశీలించి, రైతన్నలు సమస్యలను, తుఫాన్ ద్వారా కలిగిన నష్టాన్ని తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పూర్తిగా రైతులకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. తుఫాన్ కారణంగా పంటలకు జరిగిన నష్టాన్ని త్వరితగతిన అంచనా వేయించి, పూర్తిగా నష్టపోయిన పంటల రైతులకు తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా సంబంధిత వ్యవసాయ అధికారులను వెంటనే నష్టపరిహారం నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. "రైతులు అధైర్యపడవద్దని, ప్రభుత్వం రైతన్నలకు అన్ని వేళలా మద్దతుగా ఉంటుందని రవికుమార్ తలిపారు. వరి ధాన్యం తేమగా ఉన్న ,రంగు మారిన ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్య పడవద్దని సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగిందని రైతులకు తెలియజేశారు.తుఫాన్ ప్రభావిత ప్రాంతాల పర్యటనలో మార్క్ ఫెడ్ స్టేట్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ , మండల ఎమ్మార్వో స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, కూటమి పార్టీ నాయకులు , పాల్గొన్నారు.

## స్వామియే శరణం అయ్యప్ప

- అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండల కేంద్రంలో వెలసియున్న శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాస మొదటి బుధవారం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఆరవిల్లి గిరిశర్మ వేకువజాము నుండి స్వామవారికి పంచామృత అభిషేకం , నెయ్యాభిషేకం , ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వివిధ పుష్పాలతో అయ్యప్ప స్వామిని అలంకరించారు.అయ్యప్ప స్వామి మాల ధరించిన స్వాములు , భక్తులు ఆలయ ప్రాంగణం చేరుకుని స్వామివారిని దర్శనం చేసుకున్నారు. స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణ తో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. శ్రీ ధర్మ శాస్త్ర ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థల దాతలు గురుస్వాములు లచ్చుబోతు శ్రీను , శంకర్,పలువురు గురుస్వాములు ,స్వాములు ,భక్తులు పాల్గొన్నారు.

## తుపాన్ ఉధృతికి కాలిపోయిన వాటర్ ప్లాంట్ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్.

**మంచినీటి సరఫరాకు జనరేటర్ ఏర్పాటు.**




**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. అక్టోబర్ 29.** ముంథా తుఫాన్ ప్రభావంతో వీచిన ఈదురు గాలులకు వర్షానికి పాలకొల్లు నియోజకవర్గం పరిధి లోని పెనుమదంలో సురక్షిత మంచినీటి సరఫరాకు సంబంధించిన వాటర్ ఫ్లాంట్ విద్యుత్ ట్రాన్స్ పార్మర్ కేబుల్స్ కాలిపోయాయి. గ్రామం లో సురక్షిత మంచి నీటి సరఫరాకు ఇబ్బంది రాకుండా మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ తానేటి బాబురావు చొరవ తీసుకుని అధికారులకు ఆదేశాలు ఇచ్చి జెనరేటర్ ఏర్పాటు చేయించారు. గ్రామ ప్రజలకు మంచి నీటికి ఇబ్బంది లేకుండా సరఫరా చేస్తున్నారు. జనరేటర్ ఏర్పాటును విద్యుత్ శాఖ అధికారులు, నీటి సంఘం అధ్యక్షులు దేవరపు దొరబాబు పంచాయితీ సిబ్బంది పర్యవేక్షించారు.

## నిండు గర్భిణి ప్రాణాలు కాపాడిన ఇంకోలు ఎస్సై సురేష్ తుఫాను సమయంలో సేవా స్ఫూర్తి



**బాపట్ల అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, తుఫాను సహాయక చర్యల్లో భాగంగా ఇంకోలు పోలీస్ సిబ్బంది మానవతా పరమైన సేవా దృక్పథంతో ప్రాణ రక్షణలో విశేష పాత్ర పోషించారు.ఇంకోలు మండలం కొణికి గ్రామ పంచాయతీ పరిధిలోని కట్టవారిపాలెం గ్రామానికి చెందిన 24 ఏళ్ల గర్భవతి టి. కీర్తికి తెల్లవారుజామున ప్రసవ నొప్పి మొదలైంది. మొంథా తుఫాను ప్రభావంతో వాగులు పొంగిపొర్లడంతో అంబులెన్స్ గ్రామానికి చేరుకోలేకపోయింది.ఈ పరిస్థితిలో ఇంకోలు ఎస్సై జి. సురేష్, మహిళా పోలీసు అధికారి ప్రియ, సిబ్బంది ఉమెన్ హెూంగార్డ్ బ్రహ్మేశ్వరి, హెూంగార్డ్ రామకృష్ణ వెంటనే గ్రామానికి చేరుకొని, అంగన్వాడీ కార్యకర్త సహాయంతో గర్భిణిని తమ పోలీస్ వాహనంలో తీసుకుని, ప్రమాదకరమైన వాగును దాటి, ఇంకోలు విజయలక్ష్మి ఆసుపత్రికి సురక్షితంగా తరలించారు.డాక్టర్ అంజలి పర్యవేక్షణలో ఆ మహిళ ఇద్దరు కవల పిల్లలకు జన్మనిచ్చింది. తల్లి మరియు శిశువులు ఇద్దరూ క్షేమంగా ఉన్నారు. అనంతరం వారిని మరింత వైద్యం కోసం 108 అంబులెన్స్‌లో ఒంగోలు ఆసుపత్రికి తరలించారు.ఈ సందర్భంలో జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ ఎస్సై సురేష్, మహిళా పోలీసు ప్రియ మరియు ఇతర సిబ్బందిని అభినందిస్తూ, తుఫాను వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలను కాపాడిన ఈ సేవా చర్య పోలీసు శాఖకు గర్వకారణమని పేర్కొన్నారు.

# జై భీమ్ ఎమ్మార్పీఎస్ మూడో సాంగ్ అనాధ పిల్లల చేతుల మీద గా విడుదల చేసిన చిక్కం జానయ్య, అల్ఫ్రెడ్ రాజు






**ఏమ్మిగనూరు అక్టోబర్ 29(ప్రజా జ్యోతి ):** స్థానిక పట్టణంలోని జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు శవాల బుజ్జి బాబు మాదిగ ఆధ్వర్యంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం మూడవ సాంగ్ అనాధ పిల్లల చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ మూడవ సాంగ్ విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లెల గ్రూప్ అధినేత మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదెంటుకుసుమం ఆనంద్ రచించి పాడిన సాంగ్ చాలా అద్భుతంగా ఉందని ఇలాంటి కుసుమలను మనం ఎల్లవేళలా తోడ్పడాలని ఆయన అన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య ముఖ్య అతిథులుగా రావడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం మూడో వ పాట అనాధ పిల్లల చేతుల మీద విడుదల చేయడం చాలా అర్హనీయమని రాబోయే మూలనబడిన సప్పోగు ఆనంద్ పాటలను ఢిల్లీ ఎర్రకోట గడ్డకు వినిపించడానికి మా వంతుగా కృషి చేస్తూ,జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం అంటే ఓ మహా సముద్రం,ఉప్పెనని మరియు జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం అంటే నిప్పుకు చెదలు పట్టవు సత్యం పై కుట్రలు నిలవవు. కాబట్టి రాబోయే రోజుల్లో సామాజికంగా ఆర్థికంగా ఆత్మగౌరవం హక్కులు రాజ్యాధికారం సాధించే దిశగా పయనిస్తూ జై భీమ్ ఎమ్మార్పీఎస్ చివరి లక్ష్యం ప్రతి చేతికి రాజ్యాంగాన్ని, తుపాకులు అందించడమే లక్ష్యంగా పోరాడుతమని అన్నారు.. ఈ కార్యక్రమంలో గాయకుడు రచన, గాయకుడు సప్పోగు ఆనంద్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దావీదు, బిసి సంఘ నాయకులు కమల్ గణేష్, పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులు భారతి, జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నుండి గ్రామ నాయకులు ప్రధానంగా జై భీమ్ ఎంఆర్పిఎస్ నందవరం మండలం, ఎమ్మిగనూరు మండలం, గోనెగండ్ల మండలం,ఎమ్మిగనూరు టౌన్, ఎమ్మిగనూరు నియోజకవర్గ నాయకులు దాదాపు 500 మంది వరకు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం..

.ప్రొద్దుటూరు త్రీ టౌన్ సి.ఐ వేణుగోపాల్

**అక్టోబర్ 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని ప్రొద్దుటూరు త్రీ టౌన్ సి.ఐ వేణుగోపాల్ పేర్కొన్నారు. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు బుధవారం ప్రొద్దుటూరు వై.ఎస్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో పోలీస్ అమరవీరుల వారోత్సవాల నేపథ్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా త్రీ టౌన్ సి.ఐ వేణుగోపాల్ మాట్లాడుతూ.. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు, శాఖ పనితీరు, వివిధ కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. 1959 , అక్టోబర్ 21 న లడఖ్ లో హాట్ స్ప్రింగ్స్ వద్ద పది మంది సి.ఆర్.పి.ఎఫ్ జవానులను అక్రమంగా భారత దేశ భూభాగంలోకి వచ్చిన చైనా దేశపు దళాలు బలిగొన్నాయని తెలిపారు. అమర వీరులైన వారి ప్రాణ త్యాగాన్ని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం గా జరుపుకుంటున్నామని వివరించారు. ప్రజలు సాధారణంగా ఆర్మీ, పారా మిలిటరీ లలో అంతిమ త్యాగం ఉంటుందని అనుకుంటారని, కానీ వాస్తవంగా పోలీసులే ఎక్కువ సంఖ్యలో అమరులవుతారని పేర్కొన్నారు. దేశ రక్షణలో పోలీసుల పాత్ర వివరించారు. ట్రాఫిక్, సమీప పోలీస్ స్టేషన్ లో పోలీసు వ్యవస్థ వరకే అనుకుంటారని, కానీ దేశ భద్రతకు సంబంధించి లీడ్ రోల్ పోషించేది కూడా పోలీసే అని గుర్తుంచుకోవాలన్నారు. కౌంటర్ ఇంటెలిజెన్స్ క్యాంపైన్ పూర్తిస్థాయిలో ఒక్కో సమస్యను అంతమొందించేలా కృషి చేసి లక్ష్య సాధన చేసి రాష్ట్ర కౌంటర్ ఇంటెలిజెన్స్ దేశంలోనే ప్రత్యేకతను చాటుకుందన్నారు. ప్రతి రోజు పోలీసులు తమ విధుల్లో పడే కష్టాన్ని గుర్తిస్తూ వారోత్సవాలలో భాగంగా



స్మరించుకుంటున్నామన్నారు. పండుగల సమయాల్లో అందరు ఇళ్లలో ఉంటె పోలీసులు రోడ్లపై బందోబస్తు విధుల్లో ఉంటారని, నిరంతరం ప్రజల పరిరక్షణకు అంకితమవు తారన్నారు. ప్రజలు కూడా లోతుగా ఆలోచించి పోలీస్ శాఖకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. జయరామిరెడ్డి, అధ్యాపకులు, త్రీ టౌన్ ఎస్.ఐ వెంకట్ రెడ్డి, ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆచంట పంచాయతీ కార్యదర్శి నాగబాబు కృషి మరువలేనిది

నేలకొరిగిన భారీ వృక్షాన్ని తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది.

**ఆచంట అక్టోబర్ 29 ప్రజాజ్యోతి న్యూస్ :** మొథా తుఫాను కారణంగా రాష్ట్రం మొత్తం అల్లకల్లోలంగా తయారై ప్రజల జీవన విధానం అస్తవ్యస్తంగా తయారైన నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగులంతా ఉద్యోగ బాధ్యతలు నిమగ్నమై ప్రజల జీవన ప్రమాణాన్ని మెరుగుపరిచే క్రమంలో భాగంగా పనిచేస్తున్న విషయం తెలిసిందే, అయితే పశ్చిమగోదావరి జిల్లా, ఆచంట మండలం, ఆచంట గ్రామపంచాయతీ పరిధిలో తుఫాను కారణంగా కరెంటు స్తంభాలు, భారీ వృక్షాలు నేలకొరిగి ప్రజలకు అడ్డంకిగా మారాయి ఇదిలా ఉండగా ఆచంట గ్రామపంచాయతీ సీనియర్ కార్యదర్శి నరసింహారావు (నాగబాబు ) భారీ వర్షాన్ని, ఈదురు గాలిని కూడా లెక్కచేయకుండా ఆచంట గ్రామంలో బుధవారం ఉదయం 6 గంటల నుంచి తన ఉద్యోగ బాధ్యతలో నిమగ్నమై నేల ఓరిగిన భారీ వృక్షాలను తొలగించడం, ఈదురుగాలిల వలన రోడ్లపై చేరుకున్న చెత్తాచెదారాన్ని తొలగించడం, గ్రామ ప్రజలు రోగాల బారిన పడకుండా శానిటేషన్ చేయించడం వంటి పనుల్లో నిమగ్నమై తన ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా విధి నిర్వహణలో పాల్గొనడం పట్ల గ్రామ ప్రజలు పంచాయతీ కార్యదర్శి నరసింహారావు (నాగబాబు) కృషి మరువలేనిదని తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ క్రమంలో నేల కోరిగిన ఒక భారి వృక్షాన్ని తొలగించే విషయంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నాగబాబు తమ సిబ్బందితో అతి కష్టంపై వృక్షాన్ని కొమ్మ కొమ్మలుగా వేరుచేసి తొలగించారు ఆ చెట్టు విరిగిపడ్డ రహదారి వెంబడి నిత్యం రద్దీగా వాహనదారులు రాకపోకలు సాగిస్తూ ఉంటారు అంతేకాక మండల రెవెన్యూ అధికారి కార్యాలయం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు జిల్లా పరిషత్




ప్రాథమిక ఉన్నత పాఠశాల లు ఉన్నాయి ప్రభుత్వ కార్యాలయ అధికారులకు సిబ్బందికి రాకపోకలు విధి నిర్వహణకు అంతరాయం కలగకుండా సకాలంలో గ్రామ పంచాయతీ అధికారి నాగబాబు ఉదయం 6గంటలకే నేలకొరిగిన భారీ వృక్షాన్ని తొలగించారు రోడ్డు క్లియర్ చేయటం పట్ల పలువురు కార్యదర్శిని తమ సిబ్బందిని అభినందించారు.

# ఇటీవల జమ్మలమడుగు జంట హత్యల కేసులో అంతకున్ని అరెస్టు చేసిన జమ్మలమడుగు పోలీసులు

**అక్టోబర్ 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** తండ్రిని, తండ్రితో పాటు సహజీవనం చేస్తున్న మహిళను దారుణంగా హత్య చేసిన కేసులో కొడుకును అరెస్ట్ చేసిన జమ్మలమడుగు పోలీసులు. మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్. కేసు ఛేదించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్.అరెస్ట్ చేసిన ముద్దాయి వివరాలు: కుడేటి వెంకటేష్ అలియాస్ చిన్న వెంకటేష్, వయసు 40 సంలు, తండ్రి అలియాస్నాగప్ప, వృత్తి ప్రైవేట్ జాబ్, నివాసం ఇంటి నంబరు 21/1277, పెద్దపసుపుల మోటు, జమ్మలమడుగు టౌన్, ప్రస్తుతం నాగలకట్ట, జమ్మలమడుగు టౌన్, కడప జిల్లా . పిర్యాది కుడేటి వెంకటేష్ తండ్రి నాగప్ప, నివాసం పెద్దపసుపుల మోటు, జమ్మలమడుగు టౌన్ అనునతను 26.10.2025 వ తేదిన మధ్యాహ్నం 1.00 గంటలకు జమ్మలమడుగు అర్బన్ పోలీస్ స్టేషన్ కు రాబడి తన తండ్రి కుడేటి నాగప్ప వయసు 63 సంలు, తన తండ్రితో గత 20 సంలు గా సహజీవనము చేస్తున్న తలారి పాముల పెద్దక్క వయసు 54 సంలు అను వారు జమ్మలమడుగు తాడిపత్రి రోడ్ లో మొరగుడి ప్రైమరీ హెల్త్ సెంటర్ వద్ద ఉన్న మా ఇటుకల బట్టి నందు 25.10.2025 వ తేదిన ఒకే మంచం లో పడుకొని ఉండగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఏదో బలమైన ఆయుధంతో తన తండ్రి మరియు పాముల పెద్దక్క ల తలల పై బలంగా కొట్టగా వారి తలల పై తీవ్ర రక్తగాయలు అయి అక్కడిక్కడే చనిపోయినారు. కావున విచారించి తన తండ్రి మరియు పాముల పెద్దక్క లను చంపిన వ్యక్తులను గుర్తించి చట్ట ప్రకారం చర్య తీసుకోమని పిర్యాదు చేయడం అయినది. సదరు పిర్యాదు మేరకు జమ్మలమడుగు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నరేష్ బాబు జమ్మలమడుగు పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 716/2025 సెక్షన్ కింద 103(1) బి ఎన్ ఎస్ గా కేసు నమోదు చేసి దర్యాప్తు



చేయడం అయినది. దర్యాప్తు లో భాగంగా మృతులు కుడేటి నాగప్ప మరియు పాముల పెద్దక్కలను హత్య చేసిన ముద్దాయి కుడేటి వెంకటేష్ చిన్న వెంకటేష్ గా గుర్తించి ఈ దినం అనగా 29.10.2025 వ తేదిన అరెస్ట్ చేయడం జరిగినది. అరెస్ట్ చేసిన తర్వాత అతని వద్ద నుండి నేరానికి వాడిన మోటార్ సైకిల్ మరియు నేరం చేయునపుడు ధరించిన బట్టలను స్వాదీనం చేసుకోవడం జరిగినది. ముద్దాయి విచారణ లో తాను ఆన్లైన్ లో వెబ్సైట్ ద్వారా గేమ్ ఆడటము వలన సుమారు 30 లక్షల రూపాయలు అప్పులు చేసినట్లు, అప్పుల వాళ్ళకు అప్పులు తీర్చడానికని మా తండ్రి నాగప్ప ను పలు మార్లు వారికున్న ఆస్థిని పంచమని అడుగగా దానికి ఒప్పుకోకుండా నీవు ఆన్లైన్ గేమ్స్ ఆడి అప్పులు చేస్తే మేము కట్టాల్నా అని అవమానకరం గా మాట్లాడినందు వలన అదేవిధంగా సహజీవనము చేస్తున్న పాముల పెద్దక్క కూడా ఈ ఆస్థి నాది, నీకు ఆస్థి పంచేది లేదు అంటూ ముద్దాయి, ముద్దాయి కుటుంభ సభ్యులను అవమానకరంగా మాట్లాడినందున, ముద్దాయి కుడేటి వెంకటేష్ చిన్న వెంకటేష్ తన తండ్రి ఆస్థి పొందడానికి తన తండ్రి నాగప్పను మరియు తన తండ్రి నాగప్పతో సహజీవనము చేస్తున్న పాముల పెద్దక్కను చంపాలని నిర్ణయించుకొని 26.10.2025 వ తేదిన రాత్రి వారు ఇద్దరు ఇటుకల బట్టి వద్ద మంచం లో పడుకొని ఉండగా అక్కడే ఉన్న ఒక పట్టుడు కట్టే తీసుకొని వారి తలల పై కొట్టడం ద్వారా చంపడం అయినది. అంతట పోలీస్ లు తనను పట్టుకోకుండా ఇటుకల బట్టి ప్రాంగణం లోని పాముల పెద్దక్క నివాసం ఉంటున్న ఇంటి తలుపులను, బీరువాను ఒక ఇనుపరాడ్ తో పగులగొట్టి అక్కడే ఉన్న కారంపొడి ని ఇంటిలో మరియు ఇంటి ముందు చల్లి తప్పుదోవ పట్టించాలని భావించాడు. ఈ కేసు నందు నేరం చేసిన ముద్దాయిని గుర్తించి అరెస్ట్ చేయడంలో ప్రతిభ చూపించిన ఇన్స్పెక్టర్ పి.నరేష్ బాబు గారిని, ఎస్సైలు బి.రామక్రిష్ణ మరియు పి.హైమవతి లను, కానిస్టేబుళ్లు నాగేంద్ర, కృష్ణారెడ్డి, మహేష్, గంగాధర్, సుధాకర్, సురేష్, ప్రవీణ్ గార్లను రాజశ్రీ కడప జిల్లా ఎస్పీ అలాగే జమ్మలమడుగు డి.ఎస్.పి అభినందించడమైనది.

## మొథా తుఫాన్ నేపథ్యంలో ఆహారం కోసం ఇబ్బంది పడుతున్నటువంటి గర్భిణులకు,




**అక్టోబర్ 29 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** బాలింతలకు, మరియు పేషెంట్లకు జిల్లాలోని ప్రధాన ప్రభుత్వ వైద్యశాలలో జూబ్లీ హాస్పిటల్ విభాగం లో గల (గర్భిణీ మరియు చిన్నపిల్లల ) వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ సిద్ధిక్ మరియు రియాజ్ సహకారంతో సుమారు 250 మంది కి అన్నదానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేషెంట్లకు గానీ, వారి సహాయకులకు గాని అత్యవసర సహాయం అవసరమైతే వైఎస్ఆర్సిపి మైనారిటీ విభాగం తరపున తాము సహాయ సహకారాలు అందించడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ మైనారిటీ నాయకులు షేక్ సంధాని భాష, మహమ్మద్ ఆలీ, షేక్ హాజీ, షేక్ సయ్యద్ అహ్మద్ పాల్గొన్నారు.

## తుగ్గలి మండలం గుండాల తాండ గ్రామం నందు వైసీపీ కోటి సంతకాల సేకరణ

వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్



**ప్రజా జ్యోతి తుగ్గలి** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం తుగ్గలి మండలం గుండాల తాండ గ్రామం నందు ప్రతిష్టాత్మకంగా సాగింది. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా వైసిపి నాయకులు సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు చిట్టా నాగేష్, ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజలు ముందుకు వచ్చి ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రైవేటీకరణ విధానాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాలను కార్యక్రమంలో భాగంగా నమోదు చేశారు,ఇది ప్రభుత్వ వైద్య సేవలను ప్రజల ఎంపికగా,హక్కుగా నిలుపుకోవాలన్న కార్యకర్తల సంకల్పాన్ని ప్రతిబింబిస్తోంది అన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పీపీపి విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్, జడ్పిటిసి పులికొండ నాయక్, గ్రామ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## కూలిన బ్రహ్మంగారి నివాస గృహం

**అక్టోబర్ 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** బ్రహ్మంగారిమఠం లో వరుసగా కురుస్తున్న వర్షాలకు జగద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి నివాస గృహం కూలింది. బ్రహ్మంగారి నివాస గృహం కూలిపోవడం పట్ల భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బ్రహ్మంగారి నివాస గృహాన్ని కాపాడాల్సిన అధికారులు అలసత్వం వహించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పీఠాధిపతి కోసం పోటీ పడుతున్న వారసులు ఆయన నివాస గృహాన్ని కాపాడుకో లేకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. బ్రహ్మంగారి దర్శనానికి వచ్చిన భక్తులు ప్రతి ఒక్కరూ స్వామివారి నివాస గృహాన్ని



సందర్శిస్తారు. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి బ్రహ్మంగారి మఠం అభివృద్ధి చేస్తున్నామన్న అధికారులు నివాస గృహం పట్ల అలసత్వం వహించడంతోనే కూలింది అంటున్న భక్తులు. అటువంటి చారిత్రక నేపథ్యం ఉన్నా నివాస గృహం కూలిపోవడం భక్తుల మనోభావాలను దెబ్బతీస్తుందని అంటున్న భక్తులు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

-మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్



**అక్టోబర్ 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** రక్తదానం ప్రాణదానంతో సమానమని మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ అన్నారు. పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బుధవారం మైదుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని మైదుకూరు డిఎస్పి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడంతో మనకు తెలియకుండానే ఎంతో మంది ప్రాణాలు కాపాడుతున్నామన్నారు. ఆపదలలో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో మైదుకూరు పట్టణ సీఐ రమణారెడ్డి, రూరల్ సిఐ శివ శంకర్, కాజీపేట సిఐ వంశీధర్, బద్వేల్ అర్బన్ సిఐ లింగప్ప, రూరల్ సీఐ కృష్ణయ్య, ఎస్సై సుబ్బారావు, ఏఎస్ఐ రాంభూపాల్ రెడ్డి ,సబ్ డివిజన్ పరిధిలోని ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీ కోటి సంతకాల సేకరణ ఉద్యమం కూటమి ప్రభుత్వ పాతరకు కారణం

పేదలకు ప్రభుత్వ వైద్యాన్ని అందని ద్రాక్షగా మార్చడమే చంద్రబాబు ధ్యేయం
-వై.యస్.ఆర్.సిపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి
కోటి సంతకాలతో కూటమి మెడలు వంచుతాం.



**అక్టోబర్ 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్, కడప జిల్లా ప్రతినిధి** వైఎస్సార్‌సీపీ కోటి సంతకాల సేకరణ ఉద్యమం కూటమి ప్రభుత్వ పాతరకు కారణం కాబోతోందని మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి చాపాడు మండలంలోని మొర్రాయపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన రచ్చబండ ,కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొని అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని వైద్య విద్యను కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు దూరం చేయబోతోంది ఆయన అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఏనాడూ కూడా సొంత బలంతో గెలవలేక పోయాడని, దత్తపుత్రుడు ఆర్భాటాన్ని ప్రజలు నమ్మబట్టే గత సార్వత్రిక ఎన్నికలలో కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. ఇప్పుడు ప్రజలు నిజం తెలుసుకొని జగన్‌మోహన్ రెడ్డి నిజాయితీని విశ్వసనీయతను నమ్ముతున్నామని అంటున్నారన్నారు. 2029లో వైఎస్సార్సీపీ కార్యకర్తల పాలన ప్రారంభం కాబోతోందని జగన్ 2.0 కి రథసారథులు కార్యకర్తలే అని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడివి చెత్త ఆలోచనలు అని, ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ప్రక్రియను వెంటనే విరమించుకోవాలని మాజీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. స్వార్థం కోసం ఇలాంటి కుట్రకు తెరతీయడం సబబు కాదన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటు పరంపై రాష్ట్ర ప్రజలు మండిపడుతున్నా కూటమి పాలకులల్లో ఏమాత్రం చలనం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సదాలోచనతో రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలకు పునాది రాళ్లు వేయగా అందులో 5 మెడికల్ కాలేజీలు ప్రారంభమయ్యాయన్నారు. పేదలకు ప్రభుత్వ వైద్యాన్ని అందని ద్రాక్షగా మార్చడమే చంద్రబాబు ధ్యేయంగా పెట్టుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వ మెడలు వంచేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పీపీపీ విధానం రద్దుకు కోటి సంతకాల సేకరణ కార్యాచరణ చేపట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న సంక్షేమ పనులు అంతంత మాత్రమేనని, ప్రచారంలో మాత్రం ఆహా..ఓహో.. అని డప్పు కొట్టుకుంటోందని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడం చంద్రబాబుకు ఎన్నటికీ చేతకాదన్నారు. మూడేళ్లు గడిస్తే రెడ్ బుక్ రాజ్యాంగం తుడిచిపెట్టుకు పోతోందన్నారు. కూటమిని కూకటి వేళ్లతో పీకేందుకు రాష్ట్ర ప్రజానీకం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చాపాడు ఎంపీపీ లక్షుమయ్య యాదవ్,ఉప ఎంపీపీలు బాల నరసింహ రెడ్డి,శుభకర్ణమ్మ సర్పంచ్ వై.యస్.రెడ్డి,మాజీ సర్పంచ్ రామాంజనేయులు రెడ్డి, చాపాడు మండల కన్వీనర్ చాపాటి రాజశేఖర్ రెడ్డి,వై.యస్.ఆర్.సిపి నాయకులు గుర్రంపాటి లక్ష్మిరెడ్డి, చంద్ర మహేశ్వర రెడ్డి,సుబ్బరామిరెడ్డి, వెంకటరామిరెడ్డి, రామచంద్రారెడ్డి, లోమడ జయరామిరెడ్డి, సి.వి.సుబ్బారెడ్డి, వెంకటరెడ్డి,మాజీ ఎంపీటీసీ మహేష్ యాదవ్,బద్రిపల్లె ఓబులరెడ్డి,వై.యస్.ఆర్.సిపి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గూడూరు మహమ్మద్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# అదృష్టవశాత్తు తప్పిన పెను ప్రమాదాలు.






.. భారీ వర్షాలకు కుప్పకూలిన రేకుల ఇల్లు..బోరున విలపిస్తున్న బాధ్యులు..
...ఘటన స్థలాలను పరిశీలించిన మండల స్థాయి అధికారులు..

**సీతారామపురం అక్టోబర్ 29(ప్రజా జ్యోతి న్యూస్)** రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా సీతారామపురంలోని కురవ వీధిలో బండి రోశమ్మ ఇంటి ప్రహరీ గోడ కూలింది మరియు ఇల్లు లోపల గోడ కూడా పాక్షికంగా దెబ్బతిని పడే స్థితిలో ఉన్నదని ఆమె అవేదన వ్యక్తం చేశారు.ఇంచుమించు లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని వాపోతున్నారు మరియు తురకపాలెంలోని షేక్ గౌసియా ఇంటి గోడతో సహా ఒకవైపు రూము మొత్తం రేకులు ఇల్లు కూలిపోయింది.దీంతో వారు తీవ్ర అవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు రెండున్నర లక్షల రూపాయల నష్టం కలిగిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అదృష్టవశాత్తు ఈ రెండు ప్రమాదాలు జరిగే సమయంలో ఎవరూ అక్కడ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. కేవలం ఆస్తి నష్టం మాత్రమే వాటిల్లింది ఎటువంటి ప్రాణం నష్టం లేకపోవటంతో అదికారులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రభుత్వం తరఫున నష్టపరిహారం అందించాలని వారు కోరుతున్నారు.ఈ రెండు ప్రమాదాలను స్థానిక తాసిల్దార్ షేక్ ఫజిహా మరియు ఇన్చార్జ్ ఎంపిడిఓ చంద్రశేఖర్ మరియు హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ చెన్నారాయుడు కలిసి పరిశీలించారు. ధైర్యంగా ఉండమని ప్రభుత్వం నుండి సహాయం అందే విధంగా చర్యలు చేపడతామని బాధ్యులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి యువ నాయకులు పసుపులేటి వికాస్ బాబు (విక్కి) మరియు బండి రవీంద్ర పాల్గొని బాధ్యులకు ధైర్యం చెప్పి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకువెళ్లి అండగా ఉంటామని భరోసా కలిగించారు. ఈ కార్యక్రమంలో విఆర్వోలు మనోహర్, ఖాజామోహిద్దీన్ పాల్గొన్నారు.

# తుఫాన్ సహాయక చర్యలో... సిబ్బందిని పరుగులు పెట్టించిన.

మండల తహశీల్దార్ షేక్.ఫజిహా మరియు ఎస్సై శివకృష్ణారెడ్డి.
..సహకరించిన అన్ని శాఖల సిబ్బంది.

**సీతారామపురం అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి న్యూస్)** మండలంలో గత వారం క్రితం నుండి కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు ముందస్తుగానే సన్నదమై ప్రజలను అప్రమత్తం చేశారు. మండల స్థాయి అధికారులు మొదలుకొని గ్రామస్థాయి అధికారుల వరకు ఒకరిని ఒకరు సమన్వయం చేసుకుంటూ ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు వహించారు. వర్షపు నీటి వల్ల కొన్ని గ్రామాల్లోని పంట పొలాలు నీట మునిగి పంట నష్టం మాత్రమే వాటిల్లింది. ముందుగానే వ్యవసాయ శాఖ అధికారులు మరియు క్షేత్రస్థాయి సహాయకులు గ్రామాలలో పర్యటించి రైతులకు పలు సూచనలు ,సలహాలు చేయటం వలన తీవ్రంగా పంట నష్టం కలగకుండా రైతులను ఆదుకున్నారని పలువురు రైతులు ప్రశంసించారు. అదేవిధంగా పశువు శాఖ సిబ్బంది ఎక్కడ మూగ దూడలు, మేకలు, మూగజీవులు ప్రాణాలు నష్టం జరగకుండా రైతులతో సంభాషిస్తూ నష్టం వాటిల్లకుండా చేశారని పశుపోషకులు పొగిడారు. ముఖ్యంగా మండల స్థాయి అధికారులు అన్ని సచివాలయాల శాఖల సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ప్రమాదాలు ,తుఫాన్ బారి నుండి ప్రాణ నష్టాలు కలగకుండ ముందస్తుగానే చర్యలు చేపట్టారు.రెవిన్యూ మరియు పోలీస్ శాఖ అధికారులు మండలంలో ఉన్న చెరువులను, కుంటలను, వాగులను ,లోతట్టు ప్రాంతాలలో ప్రజలను ముందుగానే హెచ్చరిస్తూ వారికి జాగ్రత్తలు, సూచనలు తెలియజేస్తూ నష్టం వాటిల్లకుండా చూశారు.మరో ముఖ్యంగా తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లో విధులు నిర్వహించిన అధికారులు, రెవిన్యూ సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాలలోని పరిస్థితిలను రెవెన్యూ సిబ్బందితో మరియు సచివాలయం సిబ్బందితో ఫోన్ ద్వారా తెలుసుకుంటూ ఉన్నతాధికారులకు సమాచారం చేరవేస్తూ ఉన్నారు. మొత్తానికి తుపాన్ ప్రభావంతో పెద్ద మొత్తంలో నష్టం కలగకుండా చర్యలు చేపట్టారని పలువురు ప్రజలు, నాయకులు



అధికారులను ప్రశంసిస్తున్నారు.ఈ సహాయక చర్యలలో పాల్గొన్న అన్ని శాఖల సిబ్బందికి ప్రజలు పత్రిక ముఖంగా ధన్యవాదాలు తెలిపారు.

## వరద ప్రభావిత గ్రామాలు పర్యటించిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ.....

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ అటు అధికార యంత్రాంగాన్ని ఇటు పార్టీ క్యాడర్ ను సమయాత్తం చేయడం వల్లే తుఫాను నష్టాన్ని తగ్గించగలిగాం.....
- బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది...
- లోతట్టు గ్రామాలలో మెరుగైన డ్రైనేజ్ సదుపాయాలు కల్పిస్తాం...
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.



**నెల్లూరు అక్టోబర్ 29(ప్రజా జ్యోతి న్యూస్)** కష్టకాలంలో ప్రజలకు అండగా వుండాలన్న లక్ష్యంతో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు నియోజకవర్గ పరిధిలోని వరద ప్రభావిత గ్రామాలను సందర్శించి బాధితులను పరామర్శించారు. విడవలూరు మండలం గాదెల దిన్న గ్రామానికి వెళ్లిన ఆమె గ్రామస్థుల యోగ క్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాలలో మెరుగైన డ్రైనేజ్ వసతులు ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు హామీ యిచ్చారు. మొంధా తుఫాను సందర్భంగా భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా అధికారులతో కలిసి గ్రామాలలో సహాయక చర్యలు పర్యేక్షించిన నాయకులను ఆమె ప్రశంసించారు. ఇదే స్పూర్తితో ప్రజలతో మమేకం అయి పని చేయాలని ఆమె నాయకులకు మరియు కార్యకర్తలకు సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ అటు అధికార యంత్రాంగాన్ని ఇటు పార్టీ క్యాడర్ ను సమయాత్తం చేయడం వల్లే మొంధా తుఫాను భీభత్సాన్ని నివారించ గలిగామన్నారు. వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు గ్రామస్థులకు హామీ యిచ్చారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ వెంకటేశ్వర్లు రెడ్డి, తహసీల్దారు చంద్రశేఖర్, ఎంపీడీఓ నగేష్ కుమారి, జెడ్పిటిసి లక్ష్మయ్య, సర్పంచ్ శేషయ్య, విడవలూరు టిడిపి మండల అధ్యక్షులు ఏటూరు శ్రీహరి రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, స్థానిక నాయకులు దిలీప్, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా బుధవారం మహర్షి దయానంద గురుకులం విద్యార్థులు,

పోలీసులు సంయుక్తంగా కొవ్వొత్తి ర్యాలీ నిర్వహించారు.




**గుత్తి అక్టోబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్** ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీ గుత్తి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగింది.పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమర వీరులను స్మరించు కుంటూ విద్యార్థులు, పోలీసులు కలసి మౌనం పాటించారు.ఈ సందర్భంగా ప్రజలు వీధుల వెంట నిలబడి పోలీసు సేవల పట్ల సంఘీభావం వ్యక్తం చేశారు.పోలీసు అమర వీరులు తమ కుటుంబాలను, ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల భద్రత కోసం పని చేస్తారనే భావన ప్రజల్లో కనిపించడం గమనార్హం అని పాల్గొన్న అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తి సబ్ ఇన్స్పెక్టర్ సురేష్, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ రామాంజినేయులు,హెడ్ కానిస్టేబుల్ హనుమంతు, కానిస్టేబుల్ శ్రీనివాసుల రెడ్డి, ద్వారకానాథ్, హోం గార్డులు,శ్రీరామ్,మురళి, పీరా, అలాగే మహర్షి దయానంద గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీఘటిక సిద్దేశ్వరం ఆలయానికి రాకపోకలు నిలిపివేత.

...దేవమ్మచెరువు, పడమటిరొంపిదొడ్ల,బాలాయపల్లి గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు...



**సీతారామపురం అక్టోబర్ 29(ప్రజా జ్యోతి న్యూస్)** తుఫాన్ ప్రభావంతో సీతారాంపురం మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడం వలన లోతట్టు ప్రాంతాల్లోని చెరువులు, కుంటలు, వాగులు, వంకలు నీటితో నిండి ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. మండలంలోని రంగనాయుడుపల్లి మర్రివూట్ల చెరువు ,పాంద్రంగిలోని స్వామి చెరువు మరియు ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీసిద్దేశ్వర ఆలయం మరియు దేవమ్మచెరువు, పడమటిరొంపిదొడ్ల గ్రామానికి వెళ్లే మార్గంలో ఉన్నటువంటి వాగులు ఉప్పొంగి ఉధృత్వంగా ప్రవహిస్తునడం వలన సిద్దేశ్వరం ఆలయానికి రాకపోకలు నిలిచిపోయాయి.ఎక్కడ ప్రజలు వాగుల వద్దకు చెరువుల వద్దకు వెళ్లకుండా ప స్థానిక ఎస్సై శివ కృష్ణారెడ్డి భద్రత చర్యలు చేపట్టారు. మరియు ఆయా ప్రాంతాల్లోని వాగుల వద్ద రెవిన్యూ సిబ్బందితో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుభాని ముళ్ల కంచెను ఏర్పాటు చేశారు. ఈ సహాయక చర్యలలో స్థానిక వీఆర్వోలు బాలు, వెంకట్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వసతి గృహాల విద్యార్థిని. విద్యార్థులు ఏ కారణం తోనైనా మృతి చెందితే శాఖాపరమైన విచారణ ఉండదు.

చర్యలు ఉండవు.పోలీస్ కేసులు ఉండవు ఒకటే ఉంటుంది అదే సెటిల్మెంట్.
సెటిల్మెంట్లకు సూత్రధారులు. పాత్రధారులునాయకులే.



**అనంతగిరి మండలం అక్టోబర్29. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** నేటి బాలలురేపటి పౌరులుగ ఎదగవలసిన చిన్నారులు మృత్యువాత పడుతూ శాశ్వతంగా సమాజాన్ని విడిచి పరలోకానికి వెళ్లిపోతున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. భీంపోలు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఐదోవతరగతి చదువుతున్న సమిరెడ్డి అంజిల అనే బాలిక ఆరోగ్యం బాగోలేక మూడు రోజుల క్రితం మృతి చెందింది. బాలిక ఆరోగ్యం బాగోలేదని కనీస సమాచారం బాలిక తల్లిదండ్రులకు వసతి గృహ మెట్రిన్ గాని పాఠశాల హెచ్.ఎం గానీ. అందించలేదు బాలిక అనారోగ్యంతో వసతి గృహంలో ఉన్నప్పటికీ ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరించి కనీస వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైద్యం అందుకే చిన్నారి అంజలి మృతి చెందిందని ఆరోపణలు ఉన్నాయి. అనంతగిరి మండలంలో ఉన్నటువంటి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న బాలికలు తరచూ వివిధ రకాల వ్యాధుల బారిన పడి మృతి చెందిన సందర్భాలు ఉన్నాయి. చిన్నారులమృతులకు కారణాలు అనేకం ఉన్నాయి మొదటిది ఆరోగ్యకరమైన భోజన సదుపాయం లేకపోవడం. రెండవది బాలికల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం. మూడవది బాలికలు అనారోగ్యానికి గురవుతే వైద్యం అందించకపోవడం ఇటువంటి కారణాలతో చిన్నారులు మృతి చెందుతున్నారు. అయినప్పటికీ ఇంతవరకు తగిన చర్యలు అధికారులు చేపట్టడం లేదు. ఇంతవరకు బాలికల పరిస్థితి ఈ విధంగాఉంటే పొరపాటున విద్యార్థిని. విద్యార్థుల లో ఏ ఒక్కరూ మృతి చెందిన సంబంధిత విద్యాశాఖ అధికారులు ఎందుకు వసతి గృహాల చిన్నారులు మృతి చెందుతున్నారని విచారణ కూడా చేయరు. విద్యాశాఖ పరిస్థితి ఈ విధంగా ఉంటే మరోపక్క వివిధ పార్టీల నాయకులు విలేకరులు కలిసి సంఘటన సమాచారం తెలుసుకుని మృతుల సవాలపై బెరసారాలు మాట్లాడతారనేఆరోపణలు బలంగా ఉన్నాయి. ఉదాహరణకు భీమ్ పోలు పాఠశాలలో జరిగిన సంఘటన వింటేఆశ్చర్యానికి గురికాక తప్పదు మృతి చెందిన చిన్నారి అంజలి కుటుంబానికి నాలుగు లక్షల రూపాయలు ఇవ్వడానికి సవాలపై బేరాలాడే నాయకులు సెటిల్మెంట్ చేసినట్లు సమాచారం. ఈ విధంగా సెటిల్మెంట్లు చేసుకునిపోతే చర్యలు ఎవరి మీద ఉంటాయి. ఎవరు బాధ్యత వహిస్తారు చిన్నారులకు భరోసా.భద్రత ఎవరు కల్పిస్తారు.అందుకే మండల ప్రజ ఏమంటున్నారో తెలుసుకుందాంవసతి గృహాల్లో ఏమి జరిగినా శాఖాపరమైన చర్యలు ఉండవు. విచారణ ఉండదు. పోలీస్ కేసులు ఉండవు. అందుకే ఈ సెటిల్మెంట్ల మంత్రం. గమనించారా ప్రజలారా.తల్లిదండ్రుల్లారా మీ పిల్లల్ని మీరే కాపాడుకోండి లేకపోతే మీ పిల్లలు మీకు దక్కరు పిల్లలు సవాలుగా మారిన తర్వాత అధికారులు. ఉపాధ్యాయులు. నాయకులు. కలిసి మీకు బహుమతిగా సవాలను అందిస్తారుతస్మాస్ జాగ్రత్త. మూడు రోజుల క్రితం మృతిచెందిన చిన్నారి అంజలి ఫోటో మీరు చూడొచ్చు.

## తాజ్‌మహల్ వివాదం.. పరేష్ రావల్ సినిమాపై ఢిల్లీ హైకోర్టులో పిటిషన్!

బాలీవుడ్ నటుడు పరేష్ రావల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న వివాదాస్పద చిత్రం 'ది తాజ్ స్టోరీ' ఈ సినిమా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమా విడుదలని అడ్డుకోవాలంటూ ఢిల్లీ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ చిత్రం చారిత్రక వాస్తవాలను వక్రీకరించడమే కాకుండా, మత సామరస్యాన్ని దెబ్బతీస్తుందని పిటిషనర్ ఆరోపించారు.అడ్వకేట్ షకీల్ అబ్బాస్ ఈ పిటిషన్‌ను దాఖలు చేయగా.. ఇందులో ఆయన సెన్సార్ బోర్డు కేంద్ర ప్రభుత్వం, చిత్ర నిర్మాత, దర్శకుడు, నటుడు పరేష్ రావల్‌ను ప్రతివాదులుగా చేర్చారు. ఈ చిత్రం తాజ్ మహల్ చారిత్రక వాస్తవాలను వక్రీకరించడమే కాకుండా, మత సామరస్యాన్ని దెబ్బతీస్తుందని తెలిపాడు. అలాగే ఒక ప్రత్యేక రాజకీయ సిద్ధాంతాన్ని ఈ చిత్రం ప్రోత్సహిస్తోందని పిటిషనర్ ఆరోపించారు. ఈ సినిమా విడుదలైతే మత విద్వేషాలకు దారితీసే అవకాశం ఉందని ఇది దేశ లౌకిక స్ఫూర్తిని దెబ్బతీస్తుందని అబ్బాస్ ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఈ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు స్పందిస్తూ.. ఈ పిటిషన్‌ను తక్షణమే విచారించడానికి నిరాకరించింది. ఈ అంశాన్ని సాధారణ విచారణలో భాగంగా పరిశీలిస్తామని కోర్టు స్పష్టం చేసింది.





## చిరంజీవి సినిమాలో నేను లేను.. 'మెగా 158' రూమర్స్‌పై మాళవిక మోహనన్ క్లారిటీ

మెగాస్టార్ చిరంజీవి బాబీ కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. వాల్తేర్ వీరయ్య లాంటి సూపర్ హిట్ తర్వాత ఈ జోడి మళ్లీ కలిసి పనిచేయబోతుంది. మెగా 158 అంటూ రాబోతున్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే సెట్స్ మీదకి వెళ్లనుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా మాళవిక మోహనన్ నటించబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై నటి స్పందిస్తూ.. అవన్నీ రూమర్స్ అంటూ తెలిపింది. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. నేను 'మెగా 158' చిత్రంలో నటిస్తున్నానని ఆన్‌లైన్‌లో అనేక వార్తలు వస్తున్నాయి. అయితే నా కెరీర్‌లో ఏదో ఒక రోజు ఐకానిక్ చిరంజీవి సార్‌తో స్క్రీన్ పంచుకోవాలని నేను ఎంతగానో కోరుకుంటున్నాను. కానీ ప్రస్తుతం నేను ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం లేదు. ఆ వార్తలు అవాస్తవం అంటూ మళావిక రాసుకొచ్చింది. దీంతో చిరంజీవి సరసన మాళవిక నటించబోతున్నారనే ఊహాగానాలకు తెరపడింది. త్వరలోనే ఈ చిత్రంలో నటించబోయే కథానాయిక గురించి చిత్ర బృందం అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

## 'ద గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో' సినిమా ట్రైలర్ రిలీజ్



ఒకప్పుడు పెళ్లంటే పెళ్లి మాత్రమే. ఇప్పుడు పెళ్లి అంటే అంతకంటే ముందు చాలా ఉంటాయి. అందులో ప్రీ వెడ్డింగ్ షూట్ ఒకటి. ఇప్పుడు ఈ కాన్సెప్ట్‌పై తెలుగులో ఓ కామెడీ సినిమా తీశారు. అదే 'ద గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో'. మసూద మూవీ ఫేమ్ తిరువీర్ హీరోగా నటిస్తున్నాడు. టీనా శ్రావ్య హీరోయిన్. రాహుల్ శ్రీనివాస్ దర్శకుడు. నవంబర్ 7న మూవీ థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా తాజాగా ట్రైలర్ లాంచ్ చేశారు. ఇది బాగానే నవ్విస్తోంది. ట్రైలర్ బట్టి చూస్తే.. పల్లెటూరిలో ఉండే హీరో ఓ ఫొటోగ్రాఫర్. ఓసారి ఓ జంటకు ప్రీ వెడ్డింగ్ షూట్ చేస్తాడు. అనుకుని పరిస్థితుల్లో షూట్ చేసిన ఫుటేజీ ఉన్న మెమొరీ కార్డ్ పోతుంది. తర్వాత ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి? ఈ గండం నుంచి హీరో ఎలా బయటపడ్డాడనేదే స్టోరీలా అనిపిస్తుంది. ట్రైలర్ అయితే నవ్విస్తోంది. కామెడీ కూడా సహజంగా కుదిరింది. మరి మూవీ ఎలాంటి రిజల్ట్ అందుకుంటుందో చూడాలి? నవంబర్ 7న రష్మిక 'ద గర్ల్ ఫ్రెండ్', సుధీర్ బాబు 'జటాధర' చిత్రాలు రిలీజ్ అవుతున్నాయి. వీటితోపాటు ఈ సినిమా కూడా రానుంది. మరి మూడింటిలో ఏది ప్రేక్షకుల్ని అలరిస్తుందో చూడాలి. ఇదే తేదీన తమిళ డబ్బింగ్ బొమ్మ 'ఆర్యన్' కూడా తెలుగులో విడుదల కానుంది.



## స్పిరిట్‌లో ప్రభాస్.. యానిమల్ సీన్ రిపీట్ కానుందా?

రెబల్ స్టార్ ప్రభాస్ డైరెక్టర్ సందీప్‌రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'స్పిరిట్'. ఈ ప్రాజెక్ట్ అప్‌డేట్స్ కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ గురించి టాలీవుడ్‌లో పలు రకాల రూమర్స్ వినిపిస్తూనే ఉన్నాయి. ఈ మూవీలో ప్రభాస్ తండ్రిగా మెగా హీరో నటించబోతున్నట్లు గతంలో వార్తలొచ్చాయి. స్పిరిట్ చిత్రంలో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్నారని తెగ టాక్ వినిపించింది. అయితే దీనిపై ఇంకా క్లారిటీ రాలేదు. అయితే ఇటీవలే అక్టోబర్ 23న ప్రభాస్ బర్త్‌డేను పురస్కరించుకుని ఆడియో గ్లింప్స్ రిలీజ్ చేశారు. 'సౌండ్ స్టోరీ ఆఫ్ ది ఫిలిం స్పిరిట్' అంటూ 1.31 నిమిషాల ఆడియో గ్లింప్స్ వదిలారు. తెలుగుతో పాటు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ గ్లింప్స్ రిలీజ్ చేశారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన మరో క్రేజీ న్యూస్ వైరలవుతోంది. ఈ చిత్రం కోసం సందీప్ రెడ్డి వంగా బిగ్ ప్లాన్ రెడీ చేసినట్లు తెలుస్తోంది. యానిమల్‌తో బోల్డ్ డైరెక్టర్‌గా ముద్ర వేసుకున్న సందీప్ రెడ్డి.. ప్రభాస్ స్పిరిట్‌లోనూ అదే పంథాను ఫాలో అవుతున్నట్లు అర్థమవుతోంది. అందుకే స్పిరిట్‌లోనూ బోల్డ్ సన్నివేశాలు ఉండనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ మూవీలో ప్రభాస్ ఓ సీన్‌లో నగ్నంగా కనిపించనున్నారని వార్తలొస్తున్నాయి.

### గ్లింప్స్ డైలాగ్ వల్లే రూమర్స్..

ఇటీవల విడుదలైన గ్లింప్స్‌లో ప్రకాశ్ రాజ్ చెప్పిన డైలాగ్.. ఈ వార్తకు బలం చేకూరుతోంది. ఖైదీని బట్టలూడదీసి టెస్టులకు పంపండి అనే చెప్పిన డైలాగ్‌తోనే టాక్ వినిపిస్తోంది. దీంతో ప్రభాస్ సినిమాలో నగ్నంగా కనిపించే ఛాన్స్ ఉందని సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది. ఎందుకంటే సందీప్ రెడ్డి వంగా యానిమల్‌లో రణ్‌బీర్ కపూర్ ఓ సీన్‌లో న్యూడ్‌గా కనిపించారు. అదే పంథాను స్పిరిట్ విషయంలో ఫాలో అవుతున్నట్లు తెలుస్తోంది. ఇదే నిజమైతే స్టార్ హీరోలతో బోల్డ్ సీన్స్ చేయించడం ఒక్క సందీప్ రెడ్డికే సాధ్యమని చెప్పొచ్చు. కాగా.. ఈ చిత్రంలో యానిమల్ బ్యూటీ త్రిప్తి డిమ్రీ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ మూవీతో బాలీవుడ్ భామ టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వనుంది.



## హీరోయిన్‌గా మహేష్ బాబు మేనకోడలు.. సంతోషం వ్యక్తం చేసిన మంజుల

ఘట్టమనేని కుటుంబం నుంచి మరో వారసురాలు రాబోతోంది. ఆమె మరెవరో కాదు కృష్ణ మనవరాలు, మంజుల కుమార్తె జాన్వీ స్వరూప్. త్వరలోనే సినీ రంగంలో అడుగుపెట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. నటన, డాన్స్‌లో ప్రత్యేక శిక్షణ పొందిన జాన్వీ ఇప్పటికే కొన్ని కథలను విన్నట్టు సమాచారం. వాటిలో ఒక ప్రాజెక్ట్ కోసం అధికారిక ఒప్పందం కూడా పూర్తయిందని తెలుస్తుంది. త్వరలోనే ఆమె డెబ్యూ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడనుంది. ఇక జాన్వీ తల్లి మంజుల ఘట్టమనేనికి హీరోయిన్ కావాలనే కోరిక ఉండేది. ఒకప్పుడు ఆమెను కథానాయికగా ప్రకటించినప్పటికీ, కృష్ణ అభిమానులు "ఆమెని మేము హీరోయిన్‌గా చూడలేం" అంటూ వ్యతిరేకించడంతో ఆ ఆలోచన విరమించుకున్నారు. తరువాత మంజుల నిర్మాతగా, కొన్నిసార్లు నటిగా, అలాగే దర్శకురాలిగా కూడా ఇండస్ట్రీలో తన ముద్ర వేసుకున్నారు. ప్రస్తుతం ఆమె సినిమాల నుంచి కొంత దూరంగా ఉన్నారు. ఇప్పుడు అదే ఇంటి నుంచి మరో తరం తెరపైకి రావడానికి సిద్ధమవుతుండటంతో సినీ వర్గాల్లో ఆసక్తి పెరిగింది. మరోవైపు కృష్ణ చిన్న కుమారుడు రమేష్ బాబు తనయుడు కూడా అజయ్ భూపతి దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నాడు. దీంతో ఘట్టమనేని కుటుంబం నుంచి కొత్త తరం ఇండస్ట్రీకి వస్తుండడంపై ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అభిమానులు ఇప్పుడు మహేష్ బాబు పిల్లలు గౌతమ్, సితార ఎప్పుడు సినిమాల్లోకి వస్తారోనని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మహేష్ బాబు ఈ విషయంలో ఏ నిర్ణయం తీసుకుంటారో చూడాలి. అయితే మంజుల తన కుమార్తె హీరోయిన్‌గా ఎంట్రీ ఇస్తుండటంతో ఆనందంతో ఉప్పొంగిపోతున్నారు. ఒకప్పుడు"నీవు హీరోయిన్‌గా ఎందుకు?"అని ప్రశ్నించినవారే ఇప్పుడు"నీ కుమార్తె సినిమాల్లో రావాలి"అని ప్రోత్సహిస్తున్నారని ఆమె చెబుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తన కుమార్తె చిరునవ్వే తన ప్రార్థనలకు సమాధానం అని మంజుల ఘట్టమనేని సంతోషంగా తెలియజేసింది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com